ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, ఫిబ్రవరి **28, 2002**

**11**శా. స. **VII** స. వాల్యూం -- **II** నంబరు -- **2**

శకసంవత్సరము - **1923,** ఫాల్గుణం - **9**

*THURSDAY, THE 28th FEBRUARY, 2002*

11 L.A. VII S. VOL-- II No. - 2
9 - PHALGUN , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : ఎనిమిదవరోజు )**

**గురువారము, ఫిబ్రవరి 28, 2002**

**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

### విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)

2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు (అనుబంధం – 2)

3. సభా కార్యక్రమము

4. ప్రభుత్వ ప్రతిపాదన

ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ గురించి

5. సంతాప ప్రతిపాదనలు

1. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భీమునిపాటి వెంకట సుబ్బారెడ్డిగారి మృతిపట్ల

2. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ దివి శంకరయ్యగారి మృతిపట్ల

6. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయము

అనంతపురం జిల్లాలోని రెడ్డిపల్లి సబ్-సెంటర్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చుట గురించి

7. 2002-2003వ సం .పు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ (నాలుగవ రోజు)

-----

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మేడమ్ స్పీకర్: క్వొశ్చన్ నెం . 77(3838)

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్): అధ్యక్షా, ఇది ముఖ్యమైన ప్రశ్న ఎక్కువ సేపు టైము ఇవ్వండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, ఈ 30 రోజులు ఆ విధంగానే ఫాలో కండి, ఈ రోజు ఆయన అడిగేది , మాఇంటికి వస్తే ఏమి తెస్తావు మీ ఇంటికి వస్తే ఏమి ఇస్తావు అనే పద్ధతి కరక్టు కాదు.

శ్రీ డి . నాగేందర్: అధ్యక్షా, నేను అనేది ఇంపార్టెన్సు ఆఫ్ ది క్వొశ్చన్, మూడ్ ఆఫ్ ది హౌస్ చూడాలి కదా? ఈ రోజు వచ్చిన క్వొశ్చన్‌యొక్క ఇంపార్టెన్సు మీరు చూడండి.

మేడమ్ స్పీకర్: మిగిలిన క్వొశ్చన్సు ఏమి చేద్దాము.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, నాగేందర్‌గారు మూడ్ ఆఫ్ ది హౌస్ అంటున్నారు, ఇంకా హౌస్‌లో క్వొశ్చన్ మొదలు కాలేదు. బయట మూడ్ అంతా పికప్ చేసుకొని ఇక్కడకు వచ్చినట్లు కనిపిస్తోంది.

మేడమ్ స్పీకర్: మినిస్టర్ ఫర్ పవర్

## ప్రయివేటు రంగ సంస్థలతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు

ప్రశ్న నెం . 77(3838)

సర్వశ్రీ కె.చంద్రశేఖరరావు(సిద్దిపేట), ఆర్.పాపారావు(సిరిసిల్ల) – గౌరవనీయులైన ఇంధనం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. వివిధ ప్రయివేట్‌రంగ సంస్థల నుండి పి.పి.ఎ. క్రింద అందుతున్న విద్యుత్ పరిమాణం, ఖర్చు అయిన మొత్తం ఎంత?
ఆ. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుండి సరఫరా అవుతున్న విద్యుత్ పరిమాణం ఎంత,ఖర్చు అయిన మొత్తం ఎంత?
ఇ. ఈ రెండు రంగాల నుండి అందుతున్న విద్యుత్ సరఫరా రేటులో చాలా తేడా వున్నమాట కూడా వాస్తవమేనా?
ఈ. అయితే, ఆ వివరాలు, అందుకు గల కారణాలు ఏమిటి?

**ఇంధనశాఖ మంత్రి ( శ్రీ కె. సుబ్బారాయుడు)**

అ. 20022003 సంవత్సరానికి ఎ.పి.ఇ.ఆర్.సి. సమక్షంలో దాఖలు చేసిన ఎ.ఆర్.ఆర్.ప్రకారం వివిధ ప్రయివేటు రంగ విద్యుత్ ఉత్పత్తిదారుల నుండి రూ.1563.8 కోట్ల వ్యయంతో 7337 మిలియన్ యూన్‌ట్ల విద్యుత్‌ను కొనుగోలు చేయాలని ప్ర తిపాధించడమయింది.
ఆ. ఈ స్టరన్ రీజియన్ , సింహాద్రి, పవర్ ప్రాజెక్టుతోపాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుండి రూ.1425కోట్ల వ్యయంతో 7337 మిలియన్ యూనిట్స్ విద్యుత్‌ను కొనుగోలు చేయాలని ప్రతిపాదించడ మయింది.
ఇ. ప్రయివేటు రంగ సంస్థల నుండి కొనుగోలు చేసే విద్యుత్ సగటు రేటు యూనిట్ ఒక్కొంటికి రూ.2.13లు కాగా, కేంద్ర రంగ యూనిట్ల నుండి కొనుగోలు చేసే విద్యుత్ సగటు రేటు యూనిట్ ఒక్కొంటికి రూ.1.04లుగా వుంటుంది.

ఈ. ప్రయివేటు విద్యుత్ సంస్థ నుండి విద్యుత్ ధరను ఒప్పందం ప్రకారమే ఫిక్సుడ్ చార్జీ మరియు వేరియబుల్ కాస్టు ఆధారము మీద నిర్ణయిస్తారు. పిక్సుడ్ చార్జీలకు ప్రాజెక్టు పెట్టుబడి వ్యయం మీద వేరియబుల్ కాస్టును వాడే ఇంధనం ధర మీద నిర్ణయిస్తారు. కేంద్ర ప్రభుత్వ ఉత్పత్తి కేంద్రాల విషయంలో, ప్రస్తుతమున్న ధర విధానం సమీకృత ధరపై ఆధారపడి ఉన్నది. అయితే సింహాద్రి, ఈ స్టరన్ రీజియన్ పవర్ వంటి రాష్ట్ర నిర్దిష్ట ప్రాజెక్టులకు ఇది వర్తించదు. ఈ విధ్యుత్‌ను ఎ.పి. ట్రాన్స్‌కో, సరఫరాదార్ల మధ్య కుదిరిన ప్రత్యక ఒప్పందం క్రింద కొనుగోలు చేయడమయింది. కేంద్ర ప్రభుత్వ ఉత్పాదక కేంద్రాల నుండి విధ్యుత్ సరఫరాల మధ్య చాలా వరకు 1990 కి ముందు నెలకొల్పిన ఉత్పాదక కేంద్రాల నుండి ఎక్కువగా విద్యుత్ సరఫరా అవుతుంది. అప్పట్లో ప్రాజెక్టుల పెట్టుబ డి వ్యయం ప్రస్తుత పెట్టుబడి వ్యయంతో పోలిస్తే చాలా తక్కువ వుంటుంది. ప్రాజెక్టు వ్యయాన్ని కూడా తగ్గుదల రుణ సర్వీసింగు చార్జీల రూపంలో గణనీయంగా తిరిగి రాబట్టడమయింది . అందువల్ల ప్రయివేటు రంగ సంస్థల విద్యుత్ కొనుగోలు సమీకృత ధర విధానంతో పోల్చినట్లయితే విద్యుత్ కొనుగోలు వ్యయం సాపేక్షంగా తక్కువగానే వుంటుంది అంతే కాక, ఐపిపి ప్రాజెక్టులు ఇటీవల కాలానికి చెందినవై వుండి 1996 నుంచి ప్రారంభమయ్యాయి . కొత్తగా ప్రారంభించిన ప్రాజెక్టుల నుండి విద్యుత్ ధర వ్యయం పాతవైపోయి, విలువతగ్గిన ప్రాజెక్టుల కంటే ఎక్కువగానే ఉంటుంది. కాగా, ప్రాజెక్టు అవార్డు విధానం, డిమాండు విద్యుత్ పరికరాల కోసం అంతర్జాతీయ మార్కెటు ధరలు, ప్రాజెక్టుకు చేసే ఆర్థిక సహాయ విధానం, ఇంధన స్వభావం మొదలైనటువంటి పెక్కు అంశాలపై ఆధారపడి వివిధ ప్రాజెక్టుల నుండి కొనేలా విద్యుత్ వ్యయంలో తేడా వుంటుంది. వివిధ వనరుల నుండి ఎపిట్రాన్స్‌కో చేసే విద్యుత్ కొనుగోలు ఎ.పిఇ.ఆర్.సి. ఉత్తర్వులు ఆమోదం ప్రకారం ఉండాలి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మాకు ఇచ్చినటువంటి ఆన్సర్ వేరే, వారు చదివేది వేరే, ఈ రకమైనటువంటి లెంధీ ఆన్సర్సు ఉన్నప్పుడు టేబుల్ మీద పెట్టామని చెబితే మేము దానిని చూసుకొని డైరక్టుగా క్వొశ్చన్ అడుగుతాము. టైము వేస్టు కాకుండా వుంటుంది.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి(పులివెందుల): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఇండివిడ్యువల్ పవర్ ప్రొడ్యూసర్సు వారికి ఇచ్చిన టారిఫ్ అధిక మొత్తంలో డబ్బు చెల్లిస్తుంది. ఆ విధంగా చెల్లించడంవల్ల రాష్ట్రంలో సామాన్య ప్రజలపైన భారం వేస్తుంది. ప్రభుత్వం ప్రజల మీద భారం పడకుండా ఉండడానికి ఏ విధమైన ఆలోచన చేసింది. ఈ విషయం మీద కాన్‌సెంట్రేషన్ చేయాలి. మంత్రిగారు ఇచ్చిన ఆన్సర్ డి చూస్తే " The cost of power purchase for IPPs is as per power purchase agreement under two part tariff fixation, with a fixed charge which is derived from the capital cost of the project ".

సమస్య ఏమంటే ఈ క్యాపిటల్ కాస్టు ఆఫ్ ది ప్రాజెక్టు పెట్టుబడి, వ్యయం అనేచోట ఉన్నది. ఎన్ని రకాలుగా చూసినా ఇండిపెండెంటు పవర్ ప్రొడ్యూసర్సు ప్రాజెక్టు కాస్టు విపరీతంగా ఇన్‌ఫ్లేటెడ్ చేసి ఒక్కక మెగావాట్ ఉత్పత్తి ఖరీదు కేవలం 2.75 కోట్లరూపాయలు ఎ.పి.బి.పిసి.ఎల్ అనే ప్రభుత్వ రంగ సంస్థ ఉత్పత్తి ఖరీదు అని ప్రారంభం చేస్తే అదే సమయంలో అదే ప్రాంతంలో , అదే ఫ్యూయల్‌తో ప్రయివేటు సంస్థలు 4కోట్లు, 41/2 కోట్లు 5 కోట్లు రూపాయలుగా పెట్టుబడి వ్యయం విపరీతంగా పెంచారు. పెట్టుబడికి సంబంధించిన 16 శాతం రిటర్న్ ప్రభుత్వం గ్యారెంటి చేసింది కాబట్టి ఫిక్సుడ్ కాస్టు విపరీతంగా పెరిగిపోయాయి. ఆ ఫిక్సుడు కాస్టు విపరీతంగా పెరిగిపోవడంవల్ల వాళ్లకి ఇచ్చిన 16 శాతం రిటర్నువల్ల అల్టిమేట్‌గా కన్‌జ్యూమర్ మీద పడుతుంది. ప్రతి సంవత్సరం కరెంటు రేట్లు పెరిగిపోతున్నాయి. కరెంటు రేట్లు పెరగడానికి , వీరికి ఇచ్చిన రేట్లు ఎక్కువ కాబట్టి ఆ రేట్లు తగ్గించమని కంప్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చెప్పినా కూడా ఒక్క సంవత్సరానికి 200 కోట్ల రూపాయలు అధికంగా కేవలం జివికె, స్పెక్ట్రమ్ ఈ రెండు సంస్థలకు ఎక్కువ ఇస్తున్నారు. దీనిని తగ్గించడానికి ఎపిజిపిసిఎల్ చేసుకోండి అధిక మొత్తంలో ఇవ్వడం తప్పు అని కంప్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చెప్పినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. స్పెక్ట్రమ్ అనే కంపెనీ బ్రిటీష్ ఐలాండ్స్ 60 కోట్ల రూపాయలు కిక్‌బ్యాక్స్ తెచ్చుకున్నారని ఈ అసెంబ్లీలోనే మేము దానికి

సంబంధించిన రుజువులతో సహాఇస్తే మేము పట్టించుకోము అన్నారు. వీటికి సంబంధించి బిపిఎల్ రెనెగోషియేట్ చేయవలసిన అవసరం వున్నది. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కూడా సిఎజిచెప్పినా కాని లేకపోతే టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన ఇన్‌వెస్టిగేషన్ రిపోర్టు ప్రకారం ఒక్క పైసా జేబు నుంచి డబ్బు పెట్టకుండా పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టవచ్చు. ఆ ఇన్‌వెస్టిగేట్ రిపోర్టు ప్రకారం అయినా కూడా పి.పి.ఎల్. రెనెగోషియేట్ చేస్తారా? వీళ్లకు ఇస్తున్న వందల కోట్ల రూపాయలు అధికమైన సొమ్మును ఇంతకు ముందు ఇచ్చిన దానిని వెనక్కురాబడతారా? కనీసం భవిష్యత్తులో మళ్లీ, మళ్లీ ఇటువంటివి ఇవ్వకుండా చూస్తారా?

ఉ.8.40

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, మనం అన్ని విషయాల్లో కరెక్ట్‌గానే ఉండటం జరుగుతోంది. జి.వి.కె., స్పెక్ట్రమ్‌ల గురించి గౌరవసభ్యులు చెప్పటం జరిగింది. ఈ ప్రాజెక్ట్‌లు 1993లో రాష్ట్రంలో మరియు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా వచ్చిన ప్రాజెక్ట్స్ అనే విషయం గౌరవసభ్యులకు గుర్తుచేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమైన ఆరోపణ ఏమంటే స్పెక్ట్రమ్ కంపెనీకి అదనంగా రూ.200 కోట్లు ప్రభుత్వం ముట్టచెబుతుందని చెప్పారు. 2001-02 సంవత్సరానికి చూస్తే టోటల్‌గా స్పెక్ట్రమ్ సప్లై చేసింది 1541 మిలియన్ యూనిట్లు, టోటల్ కాస్ట్ రూ.325 కోట్లు, అందులో వేరియబుల్ కాస్ట్సపోగా ఫిక్సడ్ కాస్ట్ రూ.200 కోట్లు అనే విషయాన్ని గౌరవసభ్యులకు మీద్వారా తెలియచేస్తున్నాను. గౌరవసభ్యులకు ఎటువంటి అనుమానం అవసరంలేదు. ఒక్క నయాపైసా కూడా వారికి అదనంగా ముట్టచెప్పలేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మంత్రిగారు మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా వచ్చిన ప్రాజెక్ట్ అని, కాంగ్రెస్ లైసెన్స్ మంజూరుచేసిన ప్రాజెక్ట్ అని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆనాడు పర్ మెగావాట్ రూ.5 కోట్లు ఫిక్సడ్ కాస్ట్‌గా డిసైడ్ చేశారా లేకపోతే వీరు వచ్చిన తరువాత వీరు డిసైడ్ చేశారా? ఏదేమైనా ఫిక్సడ్ కాస్ట్‌కు సంబంధించి ఇంత ఎక్కువగా మీరు ఇవ్వటం, మరియు ప్రాజెక్ట్‌కు సంబంధించి మీరు చేసుకున్న అగ్రిమెంట్ తప్పుడు అగ్రిమెంట్ అని అన్ని రకాలుగా కాగ్ చెప్పినప్పటికీ దీనిని తిరగతోడటానికి మీరెందుకు ప్రయత్నం చేయరు? ఎటువంటి పరిస్థితుల్లో మహారాష్ట్ర ప్రభుత్వం ఎన్‌రాన్ ఎగ్రిమెంట్‌ను తిరగతోడింది? వారు ఆవిధంగా తిరగతోడటానికి కారణం ఏమిటి? ఇప్పుడు ప్రతి యూనిట్‌కు 80 పైసలు ఎక్కువగా ఇస్తున్నారు. ఈవిధంగా కంటిన్యూ చేయటానికి కారణం ఏమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): మంత్రిగారు ఇచ్చిన సమాధానం పరిశీలిస్తే దీంట్లో ఏరకమైన స్పష్టత లేదు. పి.పి.ఎ.లవల్ల, మనం చేస్తున్నదానివల్ల వస్తున్న వివరాలు అడిగితే దాటవేత వైఖరి అవలంభిస్తున్నారు. గ్యాస్ ఆధారిత ప్రాజెక్ట్‌ల ద్వారా యూనిట్ కాస్ట్ రూ.2.34 పైసలే అవ్వటానికి వీలుందా, లేదా? వీలున్నట్లయితే గ్యాస్ ఆధారంగా ఇమ్మీడియెట్‌గా ప్రొడక్షన్ చేసే కొండపల్లి యూనిట్‌కు కాస్ట్ ఇవ్వకుండా ఆపివేయటానకిగల కారణం ఏమిటి? దీనిద్వారా నాఫ్తాకు రూ.5.94 పర్ యూనిట్ కాస్ట్ అవుతుంది. మన మీద పడే భారం ఇది. గ్యాస్ ఆధారిత పనులు బి.ఎస్.ఇ.ఎస్.కు కేటాయించారు. దీనిని గౌరవ ముఖ్యమంత్రిగారే ప్రారంభించారు. దానికి రెగ్యులేటరీ కమిషన్ అనుమతి వచ్చిందా, లేదా?

**SRI ASADUDDIN OWAISI (Charminar):** Madam Speaker, I would like to know from the Hon'ble Minister as to what is the power that is being produced by all the IPPs., which we have in Andhra Pradesh. How many million units they are producing? In the reply, it was stated that the Government proposed to purchase 7337 MUs. of energy. Out of the above, how much energy is produced by them? What is the price to be paid if it exceeds 7337 MUs., of energy? And what is the tariff to be paid on the remaining electricity that the Government is not purchasing?

Secondly, what is there in the Annual Revenue Requirement? Let the Minister give a copy of it to us so that within two minutes we can tell all the questions.

Thirdly, there is a difference of Rs.138 crores between the power that is proposed to be purchased by the Government from Government of India public sector undertakings including Eastern region, Simhadri Power Project and IPPs. Why there is a huge difference? Let the Hon'ble Minister be specific in his reply.

**SMT.R. SHOBHA(Madanapalli):** Madam Speaker, I would like to know from the Hon'ble Minister for Energy as to how many IPPs., are there so far in our State.

Secondly, how many private sector IPPs., are awaiting power purchase agreements with the Government? And how many have been cleared so far?

Lastly, I would like to know the number of hydel power projects, thermal power projects and gas based power projects that are existing under IPPs.

డా. కె. హరిబాబు (విశాఖపట్నం): అధ్యక్షా, ఇంధనశాఖా మంత్రిగారు ఇచ్చిన సమాధానంద్వారా పర్ కిలోవాట్‌కు ఎంత కాస్ట్ అవుతుందనేది చాలా సులువుగా తెలుసుకోవచ్చు. ఇండిపెండెంట్ పవర్ ప్రాజెక్ట్స్ క్రింద 7,333 యూనిట్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌నుండి కూడా 7,333 యూనిట్స్ మాత్రమే కొంటామని చెప్పారు. దీనికి ఏమైనా సారూప్యత ఉన్నదా? ఇండిపెండెంట్ పవర్ ప్రాజెక్ట్స్‌నుండి ఏదికొంటే అదే పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌నుండి కూడా కొనాలనే నిబంధన పెట్టుకున్నారా? క్యాపిటల్ కాస్ట్‌కు ఫ్యూయల్ కాస్ట్ మీద కొనే రేటు ఆధారపడి ఉన్నదని చెప్పారు. క్యాపిటల్ కాస్ట్ నిర్ణయం చేసేప్పుడు ఫారిన్ ఎక్స్ఛేంజ్ కాంపొనెంట్‌లో నిర్మాణ దశ పూర్తయ్యేనాటికి ఎక్స్ఛేంజ్ కన్‌వర్షన్ రేటు మారినప్పుడు దానికి అనుగుణంగా ఈ రేటును పెంచటం జరుగుతుందనేది వాస్తవమా, కాదా? ఆవిధంగా పెంచుకుంటూ పోతే మీరు చెప్పే రూ.2.93 పైసలు రానురాను ఫారిన్ ఎక్స్ఛేంజ్ కన్‌వర్షన్ మారినప్పుడల్లా రేటు మారుతుందా, లేదా? ప్రభుత్వం ఏమేరకు రేటుమీద ఉన్నది?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి (కమలాపురం): మేడమ్ స్పీకర్ ఈనాటివరకు ఫిక్స్‌డ్ కాస్ట్ 1998-99 సంవత్సరంలో జి.వి.కె.కు రూ.214 కోట్లు, స్పెక్ట్రమ్‌కు రూ.201 కోట్లు; 1999-2000 సంవత్సరంలో జి.వి.కె.కు రూ.169 కోట్లు, స్పెక్ట్రమ్‌కు రూ.129 కోట్లు; 2000-01 సంవత్సరంలో జి.వి.కె.కు రూ.202 కోట్లు, స్పెక్ట్రమ్‌కు రూ.191 కోట్లు; 2001-02 సంవత్సరంలో జి.వి.కె.కు రూ.195 కోట్లు, స్పెక్ట్రమ్‌కు రూ.183 కోట్లు; 2002-03 ఎ.టి.ఆర్.ల ప్రకారం జి.వి.కె.కు రూ.195 కోట్లు, స్పెక్ట్రమ్‌కు రూ.183 కోట్లు; మొత్తం కలిపి జి.వి.కె.కు రూ.975 కోట్లు, స్పెక్ట్రమ్‌కు రూ.887 కోట్లు ఫిక్స్‌డ్ కాస్ట్ పే చేసిన మాట వాస్తవమేనా? ఇవికాక పి.ఎల్.ఎఫ్. ఇన్‌సెంటివ్స్ అదనంగా ఇస్తారు. గౌతమికి రూ.94 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్‌గా ఒప్పుకున్నారు. ఆ ప్రకారం జి.వి.కె., స్పెక్ట్రమ్, ల్యాంకో, బి.ఎస్.ఇ.ఎస్.ల మీద రూ.316 కోట్లు సేవ్ అవుతున్న మాట వాస్తవమేనా? అదనంగా పి.ఎల్.ఎఫ్. ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నారు. జి.వి.కె.కు రూ.90 కోట్లు, స్పెక్ట్రమ్‌కు రూ.50 కోట్లు, అదేవిధంగా ల్యాంకోకు కూడా వస్తుంది. అది కూడా సేవ్ అవుతుందా? ఎ.పి.జి.పి.సి.ఎల్. వారు 80% పి.ఎల్.ఎఫ్.తో 80 పైసలకే సప్లై చేస్తామని బోర్డుకు ఒక ఉత్తరం వ్రాశారు. ఆ ఫిక్స్‌డ్ కాస్ట్ 74 పైసలు, ఫ్యూయల్ కాస్ట్ 80, టోటల్ యూనిట్ కాస్ట్ రూ.1.50 పైసలు అవుతుంది. జి.వి.కె. వారు రూ.2.21 పైసలు చొప్పున 1.575 మిలియన్ యూనిట్లు సప్లై చేస్తున్నారు, డిఫరెన్స్ 71 పైసలు, సంవత్సరానికి రూ.111 కోట్లు సేవ్ అవుతాయి. స్పెక్ట్రమ్ విషయానికొస్తే రూ.2.14 చొప్పున 1504 మిలియన్ యూనిట్లు ఇస్తున్నారు, డిఫరెన్స్ 64 పైసలు, రూ.96 కోట్లు సేవ్ చేయవచ్చు. ల్యాంకో విషయానికొస్తే రూ.2.28 చొప్పున 2,643 యూనిట్లు ఇస్తున్నారు, డిఫరెన్స్ 78 పైసలు, రూ.205 కోట్లు సేవ్ అవుతాయి. బి.ఎస్.ఇ.ఎస్. వారు రూ.1.81 పైసలు మీరు నెగొషియేట్ చేసిన రేటు ప్రకారం 1616 మిలియన్ యూనిట్లు ఇస్తున్నారు, డిఫరెన్స్ 31 పైసలు, రూ.50 కోట్లు సేవ్ అవుతాయి. ఎ.పి. ట్రాన్స్‌కోవారు ఎ.పి.జి.పి.సి.ఎల్. వారు చెప్పిన ప్రకారం చేస్తే రూ.442 కోట్లు ఆదా అవుతాయి. ఇందులో మరలా రూ.50 కోట్లు, ల్యాంకోది మరియు మిగిలినవారి

పి.ఎల్.ఎఫ్.ల సామర్థ్యం ఇవ్వవలసిన అవసరం లేదు. అది కూడా 80% పెంచితే రూ.50 కోట్ల నుండి రూ.60 కోట్లు వస్తుంది. దాదాపు రూ.500 కోట్లు సామర్థ్యం పి.ఎల్.ఎఫ్.లో కూడా ఆదా చేసుకోవచ్చు. ఈ నాలుగు విషయాలకు సమాధానం చెప్పాలి.
ఉ.8.50

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల): అధ్యక్షా, మన రాష్ట్రంలో హైడల్ ఎలక్ట్రిసిటీ, థర్మల్ ఎలక్ట్రిసిటీ మరియు గ్యాస్ ఆధారిత ఎలక్ట్రిసిటీని ఎక్కువగా ఉపయోగిస్తున్నాము. దాని వల్ల మనకు ఎలక్ట్రిసిటీ మనకు లభించడానికి ఎక్కువ వ్యయమవుతుంది. కాని మన పక్కనున్న తమిళనాడులో విండ్ మిల్స్ ద్వారా, కోజనరేషన్ ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నందువల్ల వాళ్లకు విద్యుత్తు చౌకగా లభిస్తున్నది. అందుచేత మంత్రివర్యులు ఆ విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు): మేడమ్ స్పీకర్, మా జిల్లాలోని అల్లూరు, కోవూరు నియోజకవర్గాలలోని దాదాపు 50, 60 గ్రామాలకు సమృద్ధిగా పవర్‌ను అందించే నెల్లూరు థర్మల్ పవర్ స్టేషన్‌ను దానితోబాటు రామగుండం థర్మల్ పవర్‌స్టేషన్‌ను మూసివేయనున్నట్లు వార్తాపత్రికలలో ప్రముఖంగా వార్తలు వస్తున్నాయి. ఈ నెల్లూరు థర్మల్ పవర్ స్టేషన్‌ను 1989 వ సంవత్సరంలోనే దాదాపు పది, పదిహేను కోట్లు ఖర్చు పెట్టి 23 మెగావాట్ల సామర్థ్యం నుండి 26 మెగావాట్ల సామర్థ్యం వరకు పెంచడం జరిగింది. ఇంకొక ఐదు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టివుంటే దాదాపు 30 మెగా వాట్ల సామర్థ్యం వరకు పెరిగివుండేది. కానిఈ నెల్లూరు థర్మల్ పవర్ స్టేషన్ గురించి ట్రాన్స్‌కో వారు 2002 సంవత్సరానికి వార్షిక వ్యయ నివేదికలో నిల్‌గా చూపిస్తూ ఇ.ఆర్.సి.కి సమర్పించిన మాట వాస్తవమేనా?

శ్రీ కె. సుబ్బరాయుడు: అధ్యక్షా, నెల్లూరు థర్మల్ పవర్ స్టేషన్ ను మూసివేసే ప్రసక్తి లేదు. దాని నుండి 2002 సంవత్సరంలో కూడా పవర్ తీసుకోవడం జరుగుతుంది. దానిలో ఎటువంటి అనుమానం అవసరం లేదు. గౌ.సభ్యులు చెప్పినట్లు ఇ.ఆర్.సి.కి సమర్పించిన నివేదిక అప్పుడే ఫైనల్ కాదు. ఇంకా దాని మీద పబ్లిక్ హియరింగ్స్ డిస్కషన్స్ జరగాలి. ఏప్రిల్ 30వ తేదీ నాటికి కాని అది పూర్తి కాదు. అప్పుడు దానిపైనవారు మాట్లాడవచ్చు. అంతేకాని దానిపై ప్రభుత్వపరంగా ఇప్పుడు ఎటువంటి నిర్ణయం జరగలేదు. దానిపై ఎటువంటి అనుమానం అవసరం లేదు. అదేవిధంగా మైసూరారెడ్డి గారుజి.వి.కె., స్పెక్ట్రమ్ తదితర నాలుగు కంపెనీల నుండి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. అవి 1993లో వచ్చినటువంటి ప్రాజెక్టులు అప్పుడు మైసూరా రెడ్డి గారు కూడా మంత్రిగా ఉన్నారు. అప్పటి నిబంధనలకు లోబడి అప్పుడున్న ప్రభుత్వం కుదుర్చుకున్నవి ఆ పి.పి.ఎ.లు అని వారు తెలుసుకోవాలి. అప్పుడు జి.వి.కె. ప్రాజక్టుతో కుదుర్చుకున్న ఫిక్స్‌డ్ కాస్ట్ రూపాయి 44 పైసలుంటే దానిని మేము నెగోషియేషన్స్ ద్వారా 15 పైసలు తగ్గించి రూపాయి 29 పైసలుగా నిర్ణయించడం వలన సంవత్సరానికి 25 కోట్ల చొప్పున 15 సంవత్సరాల్లో రు.440 కోట్లు ఆదా చేయగలిగాము. అదేవిధంగా స్పెక్ట్రమ్ కంపెనీ నుండి కాస్ట్‌ను రూపాయి 30 పైసల నుండి ఐదు పైసలు తగ్గించడం వలన సంవత్సరానికి రు. 8 కోట్ల చొప్పున దాదాపు రు.146 కోట్లు ఆదా చేయగలిగాము. అదేవిదంగా ఏమైనా వ్యత్యాసాలుంటే వాటిని ఖచ్చితంగా తగ్గించడానికి చర్యలు తీసుకుంటాము. అదేవిధంగా పెద్దలు రాజశేఖర రెడ్డి గారు క్యాపిటల్ కాస్ట్ నిర్ణయించే అధికారం గురించి అడిగారు. ఈ ప్రాజక్టుల ఎమ్.ఓ.యు.లు 1993లో జరిగాయి. కాబట్టి అది నిర్ణయించే అధికారం సి.ఎ.కు ఉంది. ప్రాజెక్ట్ డెవలపర్స్ వారి టోటల్ కాస్ట్‌ను బట్టి ఏదైనా నివేదించుకోవలసివస్తే దానిని సి.ఎ.కు నివేదించుకుంటే తగిన నిర్ణయం తీసుకునేది సి.ఎ.నే కాని ప్రభుత్వం కాదు. కాబట్టి ఇందులో ఫైనల్ అథారిటీ సి.ఎ.నే.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, what all we are asking is very simple. ఇంతకు ముందు చేసుకున్న అగ్రిమెంట్లనే మేము కొనసాగించవలసి వస్తుందని చెప్పడం అనేది మంచి ఆలోచన కాదు. గతంలో కుదుర్చుకున్నఒప్పందాల వల్ల

ఎలక్ట్రిసిటీ బోర్డు నష్టాల ఊబిలో కూరుకుపోయే ప్రమాదముంది తద్వారా ప్రజలకు భారం పడే పరిస్థితి ఉందంటే వాటిని తిరిగదోడి సరిచేసుకునే అవకాశముంది కదా? పక్కనున్న మహారాష్ట్ర ప్రభుత్వం ఎన్రాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని మళ్లీ తిరగదోడలేదా? దానికి సెంట్రల్ గవర్నమెంటు కౌంటర్ గ్యారంటీ ఇచ్చినప్పటికీ ఆ ప్రభుత్వం ఆవిధంగా చేసింది. అదేవిధంగా మీరు కూడా ఈ జి.వి.కె., స్పెక్ట్రమ్ ల్యామ్‌కో తదితర కంపెనీల అగ్రిమెంట్లను తిరగదోడడానికి ఎందుకు చర్యలు తీసుకోకూడదు? దాని గురించి మంత్రి గారు మాట్లాడడం లేదు. ఇప్పటికే విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచేశారు. మళ్లీ ఏప్రిల్‌లో పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈనాడు పేపర్ కూడా ఫిక్సింగ్.... ఫిక్సింగ్... అంటూ పుంఖానుపుంఖాలుగా ప్రతిరోజూ వార్తలు గుప్పిస్తూనే ఉంది. ఎక్కువ చెల్లించి కొనుగోలు చేస్తున్నారని, మీకు వాళ్లకు సంబంధాలున్నాయని ఈ నాడు పేపర్లో వార్తలొస్తున్నాయి. మీ సోకాల్డ్ అఫిషియల్ గెజిట్‌లోనే ఇటువంటి వార్తలు వస్తున్నాయి. పర్సెంటేజీలు ఇచ్చినట్లు రాస్తున్నారు. మరి ఇవన్నీ చూస్తూ కూడా మీకు అర్థం కాలేదా? వాటికి మీరు ఏమి సమాధానం చెబుతారు?

శ్రీ కె. సుబ్బరాయుడుః అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారికి నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. 1993లో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది. వారు అధికారంలో ఉండగానే ఈ ఎమ్.ఓ.యు.లు ఎంటర్ కావడం జరిగింది. అనాటి అగ్రిమెంట్లను మేము పరిశీలించిన తరువాత నెగోషియేషన్లు చేసి ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా రమా రమి రు.600 కోట్ల మేరకు ఆదా చేయగలిగామని లెక్కలతో సహా చెప్పాను. అప్పుడు కుదుర్చుకున్న ఒప్పందాల సమయంలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ లేనందున అవి దాని పరిధిలోకి రావు. కాని ఇప్పుడు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ఉన్నందున ఎటువంటి పి.పి.ఎ.లైనా దాని పరిధి క్రిందికి వస్తాయి కాబట్టి ప్రజలకు భారం పడుతుందన్న సందర్భాలలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ నియంత్రిస్తుంది. ఈనాడు భారతదేశంలో లోయస్ట్ ప్రైస్‌కు అంటే రూపాయి 80 పైసలకే మనం ఫిక్స్‌డ్ కాస్ట్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇదిభారతదేశంలోనే లోయస్ట్ ప్రైస్ అని మనవిచేస్తున్నాను. ఇక గౌ.సభ్యులు ఒవైసి గారు ప్రయివేట్ ప్రాజెక్టుల ద్వారా 7337 మిలియన్ యూనిట్లు, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా 7337 మిలియన్ యూనిట్లు ప్రొక్యూర్ చేస్తామని ఎలా చెప్పగలరన్నారు. 2002-2003 నాటికి ఎక్కడ నుండి ఎంత పవర్ లభ్యమవుతుందన్నది ఎ.పి.ఆర్.ఇ.సి. నివేదికలో ప్రకటించడం జరిగింది కాబట్టి దాని ఆధారంగా చెప్పడం జరిగింది. అదేవిధంగా కేంద్రప్రభుత్వ ప్రాజెక్టులకు మన ప్రాజక్టులకు ధరలలో ఉన్న వ్యత్యాసం పెద్దగా లేదు. సింహాద్రి ప్రాజక్ట్ నుండి మూడు వేల మెగావాట్ల విద్యుత్ వస్తే అందులో వెయ్యి మెగావాట్లకు ఫిక్స్‌డ్ కాస్ట్ ఇవ్వనవసరం లేనందున రమారమి 80 కోట్ల రూపాయలు మనకు ఆదా అవుతుందని గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. అదేవిధంగా మైసూరారెడ్డి గారు టోటల్‌గా జి.వి.కె., స్పెక్ట్రమ్‌లకు ఎంత చెల్లించారని అడిగారు. 2002-2003లో రు.387 కోట్లు...... 2001-2002 సంవత్సరంలో......325 కోట్లు......

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి(కమలాపురం)ః ఇయర్‌వైజ్ చెప్పండి....

శ్రీ కె. సుబ్బారాయుడుః నన్ను పూర్తిగా చెప్పనివ్వండి.......కాగ్ నివేదిక గురించి చెప్పారు. అందులో తెలిపిన లోపాల గురించి శాసనసభలోనే పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటి క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సరిదిద్దుకోమని చెప్పినట్లయితే ఆ ప్రకారం వాటిని సరిదిద్దుకోవడం జరుగుతుంది.

ఉ 9.00

ఎటువంటి భయాలు గాని, అనుమానాలు గాని ఈ ప్రాజెక్టుల విషయంలో ఎవ్వరికీ కూడా వుండవలసిన అవసరం లేదని నేను ఈ సందర్భంగా కచ్చితంగా తెలియపరుస్తున్నాను. మనకు నాలుగు ప్రైవేటు ప్రాజెక్టులున్నాయనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు, రాష్ట్ర ప్రాజెక్టులకు దేని మూలంగా వ్యత్యాసం వుంటుందో కూడా గౌరవ

సభ్యులకు తెలియజేశాను. ఎందుకంటే ఫిక్స్‌డ్ కాస్ట్ వాళ్లకు చెల్లించనవసరం లేకుండానే మనకు సింహాద్రి పవర్ ప్రాజెక్టునుంచి వెయ్యి మెగావాట్లు వస్తున్నందున సెంట్రల్ గవర్నమెంటు ప్రాజెక్టుల వల్ల అడ్వాంటేజ్ వుంటుందనే విషయాన్ని తెలియపరుస్తున్నాను. ఇంట్రెస్ట్ విషయంలో గాని, ఇతర విషయాల్లోగాని సెంట్రల్ ప్రాజెక్టుల వల్ల వుండే ప్రయోజనాలను నేను రిటెన్‌గా ఇచ్చిన సమాధానంలో చెప్పడం జరిగింది. ఈరోజు భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మనం లోయస్ట్ ప్రైస్ కాస్ట్ ద్వారా పవర్‌ను జనరేట్ చేస్తున్నాం . ఈనాడు సింహాద్రి పవర్ ప్రాజెక్టు నుంచి లోయస్ట్ ప్రైస్‌కు విద్యుత్ రావడానికి చర్యలు తీసుకుంటున్నాం . గౌరవ సభ్యులకు ఎటువంటి అనుమానాలు అక్కర్లేదు, ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. పిపిఏ లకు సంబంధించి వాటిని కేవలం అసెంబ్లీ సభ్యులు, పార్లమెంటరీ సభ్యులు, మంత్రులే గాకుండా ఎవరైనా చూసుకునే విధంగా, వాటిపై ఎవరైనా మాట్లాడే విధంగా , వాటిపై ఎపిఇఆర్‌సి వద్దకు వెళ్లి మాట్లాడడానికి అవకాశం వుంది. అదేవిధంగా వాటిని లైబ్రరీలలో కూడా పెట్టడం జరిగింది. వాటిని అందరికీ అందుబాటులో వుంచాం . ఈ పిపిఏల విషయంలో ఈనాడు ఎటువంటి దాపరికం లేకుండా పూర్తి పారదర్శకతతో వ్యవహరిస్తోంది ఈ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక్కటేనని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్ః మైసూరా రెడ్డిగారూ, క్వశ్చన్ అవర్ గురించి మీకు తెలియంది కాదు. ఈ ఒక్క ప్రశ్నకే సమయమంతా కేటాయిస్తే మిగతా ప్రశ్నల సంగతేమిటి? ప్రతిరోజు కూడా ఇదే విధంగా జరుగుతోంది. దయచేసి ఛైర్‌తో సహకరించమని కోరుతున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడిః అధ్యక్షా, ఒక చిన్న సబ్‌మిషన్ . ఇది సామాన్య ప్రజలతోబాటు అందరికీ సంబంధించిన విషయం కాబట్టి ఈ ప్రశ్నకు ఒక పది నిమిషాలు ఎక్కువగా కేటాయిస్తే తప్పేమి లేదమ్మా . కరెక్టుగా నేను చెప్పిన ఫిగర్స్ అన్నీ కూడా ఈ సంవత్సరం ట్రాన్స్‌కో వాళ్లు ఈ సంవత్సరం ఎటిఆర్‌లో ప్రెజెంట్ చేశారు. నేనేదో ఆనాడు కేబినెట్‌లో వున్నాను, మంత్రిగా వున్నానని వారు చెబుతుంటే పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతున్నట్లుంటుంది. మంత్రిగారు చదువుకుని వచ్చి కంఠాపాఠం చేసి గడగడా చెప్పినట్లుంది ఇంతకుముందు చెప్పింది చూస్తే . నేను అడిగిన ప్రశ్నలు వేరు, వారు చెప్పింది వేరు. ఫిక్స్‌డ్ కాస్ట్ మీద ఇంతవరకు మీరు జివికె కు రూ.975కోట్లు అదనంగా ఇచ్చారు, కావాలంటే 2002-2003 సంవత్సరాన్ని తీసేసుకొని చెప్పండి, ఎటిఆర్ ప్రజపోజల్స్ బేస్ చేసుకుని చెప్పండి, ఇది కాకుండా మిగతా వన్నీ కూడా ఎటిఆర్‌లో వచ్చాయి. రూ.975కోట్లు జివికె కు, రూ. 957కోట్లు స్పెక్ట్రమ్‌కు ఇచ్చారు. ఇప్పటికే వాళ్ల ప్రాజక్టు కాస్ట్ పూర్తిగా ఇచ్చేసారు ప్రభుత్వం వాళ్లు . ఆవిధంగా ఇచ్చిన తర్వాత ఎందుకు రెవ్యూ చేయరని అడుగుతున్నాను. అంతేగాని ఎవరో ఏదో చేశారని, దానికి ప్రాయశ్చిత్తం చేసుకోమంటే ఇక్కడే కూర్చుని చేసుకుంటాం, లేదంటే అసెంబ్లీలో వుండే గాంధీ గారి ముందు కూర్చుని ప్రాయశ్చిత్తం చేసుకుంటాం మహానుభావా. మాటిమాటికి చెప్పవలసిన అవసరం లేదు. పొరపాట్లు జరిగివుంటే సరిచేసుకోవచ్చు కదా. రాజ్యాంగాన్నే సవరించడం జరుగుతోంది, అటువంటపుడు ఈ పిపిఏల ను ఎందుకు రెవ్యూ చేయరు? ఆవిధంగా చేయకుండా గతంలో జరిగిన వాటినే పట్టుకుని ఊగులాడవలసిన అవసరం లేదు. ఎక్కడ మాకు ఆదాయం వుంటే అక్కడ మార్చం, ఆదాయం లేని చోట మారుస్తామని మీరు చెప్పవచ్చు . ఎపిజిపిసిఎల్ వాళ్లు 10.12.1999 నాడు ఒక లెటర్ వ్రాశారు. ఆనాడు ఎపిజిపిసిఎల్ డైరెక్టర్‌గా టి.ఎల్. శంకర్ గారున్నారు, ఇప్పుడున్న ఎనర్జీ సెక్రటరీ సంపత్‌గారు కూడా వున్నారు. ఆ లెటర్ కాపీను కూడా మీకు పంపిస్తాను. ఎపిజిపిసిల్ వాళ్లు ఇచ్చిన ఆఫర్ చూసుకుంటే, మీకు కూడా కరెక్టుగానే ఇచ్చి వుండాలి, 80శాతం పిఎల్ఎఫ్ ప్రకారం జివికె, స్పెక్ట్రమ్, బిఎస్ఇస్‌లకు సంబంధించి ఫిక్స్‌డ్ కాస్ట్ ఎనభై పైసలు పడుతుందని కాస్ట్ ఆఫ్ ది ప్రాజెక్టులో చూపించారు. ఒక్కొక్క ప్లాంటులో రూ. 200కోట్లు ఇపిసి కాంట్రాక్టర్ దగ్గర నుంచి తీసుకున్నారనే విషయాన్ని ఆనాడు నేను అసెంబ్లీలోనే చెప్పాను. ఇవన్నీ కూడా వున్నాయి కాబట్టి వాటిని డెడక్ట్ చేసుకుని మీరు ఎనభై పైసలతో తీసుకుంటే రూ.

462కోట్లు సేవ్ చేయవచ్చు, ఈదినం ఛార్జీలు పెంచవలసిన అవసరమూ లేదు. లేదా గౌతమి ప్రకారం తీసుకున్నా రూ. 400 కోట్లు అవుతుంది. మీరు పిపిఏలను ఎందుకు రెవ్యూ చేయడం లేదు? చేస్తారా, లేదా? ఒక మాట చెప్పండి. గతంలో జరిగిన వాటి గురించి ఇప్పుడు చెప్పవలసిన అవసరం లేదు. జివికె, స్పెక్ట్రమ్, లాంకో, బిఎస్ఇఎస్ ప్రాజెక్టులకు అదనంగా చెల్లింపులు చేశారు. అదే విధంగా వైజాగ్‌లో వుండే ఎల్‌విఎస్ ప్రాజెక్టు కాస్ట్ రూ. 100 కోట్లు, అయితే ఇప్పటికే దీనికి రూ. 50కోట్లు రెండు సంవత్సరాలలో పే చేశారు. విద్యుచ్ఛక్తి ఒక్క యూనిట్ కూడా తీసుకోలేదు. షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్టులు గాని, ఉత్పత్తిలో వున్న ప్రాజెక్టులు గాని, ఏవైనా సరే వాటికి సంబంధించి పిపిఏల ను రెవ్యూ చేస్తారా? లేదా? వాటిని ఎందుకు రెవ్యూ చేయాలో కారణాలు చెప్పాను.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పలేదు. విజ్జేశ్వరం, కొండపల్లి ప్రాజెక్టులు గ్యాస్‌తో పవర్‌ను తయారుచేయడానికి సిద్ధంగా వున్నా, వాటికి గ్యాస్ ఇవ్వకుండా , సిద్ధంగా లేని బిఎస్ఇఎస్‌కు ఎందుకు ఇచ్చారంటే దానికి జవాబు చెప్పలేదు. పబ్లిక్ అండర్‌టేకింగ్ సెక్టారైన ఎన్‌టిపిసి నుంచి యూనిట్ రూ. 1.60 పైసలకు ఖరీదు చేయమంటే 2001-2002 ఆర్థిక సంవత్సరంలో ఆవిధంగా చేయలేదు. ఈవిధంగా చేయకపోవడం వల్ల ప్రజల మీద వందల కోట్ల రూపాయల భారం పడుతోంది, మీరు వేయబోతున్నారు. మంత్రిగారు సూటిగా చెప్పకుండా ఏదేదో చెబుతున్నారు. కాంగ్రెస్ వాళ్ళ గురించి ఏదో అంటున్నారు, కాంగ్రెస్ వాళ్ళ రూ. 60వేల ఆస్తులు సంపాదించారు, ఊరూరా కరెంటు ఇచ్చారు. ప్రజల మీద విద్యుత్ భారం పడుతోంది, ప్రజలు ఆందోళన చెందుతున్నారని మేమంటే, ప్రజలు ఆనందంగా వున్నారనంటే ఇక ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. అధ్యక్షా, సూటిగా సమాధానం చెప్పమనండి మంత్రిగారిని.

శ్రీ కె . సుబ్బారాయుడుః అధ్యక్షా, మైసూరారెడ్డిగారు మళ్ళీ మాట్లాడుతూ, జివికె, స్పెక్ట్రమ్ ప్రాజెక్టులకు అదనంగా రూ. 200 కోట్లు చెల్లించడం జరిగిందని చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో ఏవిధంగా చెల్లిస్తున్నామన్నది నేను గౌరవ సభ్యులకు చాలా క్లియర్‌గా చెప్పాను. ఏదైతే ఆనాడు మీ ప్రభుత్వంలో, మీరు మంత్రిగా వుండి చేసిన ఒప్పందాల ప్రకారం----
(ఈ దశలో డా . ఎం . వి . మైసూరారెడ్డి నిరసన వ్యక్తం చేస్తూ ఆవేశంతో వెళ్లి పోడియం ముందు బైఠాయింపు చేయగా మిగతా కాంగ్రెస్ సభ్యులంతా తమ తమ సీట్లలోంచి లేచి నిలబడి మంత్రి సూటిగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.)

ఆనాడు మీరు ఎందుకు మాట్లాడలేదు, ఎందుకు నోరు మెదప లేదు. ఆనాడు మీరు చేసిన ఒప్పందాలకు లోబడే వీలైనంతవరకు తగ్గించాం . ఆనాడు మీరు మంత్రిగా బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించి ఈనాడు మా ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నం చేయడం సమంజసం కాదని తెలియజేస్తున్నాను. ఇటువంటి పద్ధతులతో, బెదిరింపులతో ప్రజలను తప్పుదారి పట్టించాలని ప్రయత్నం చేయడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను.

ఉ.9.10

శ్రీ డి. నాగేందర్ః మేడమ్, హౌస్ ఆర్డర్‌లో లేకుండా మంత్రి గారు చెబితే ఎట్లా?

( కాంగ్రెస్ పార్టీ, సి.పి.ఎం పార్టీల సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, అదే విధంగా నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ ఎన్.టి.పి.సి దగ్గర నుంచి పవర్ కొంటే ఆదా అవుతుంది అట్లా కాకుండా వేరే ప్రైవేట్ వారి నుంచి కొంటున్నారు అన్నారు. ఎన్.టి.పి.సి నుంచి కూడా పవర్

కొంటున్న విషయం ఈ నాడు మనవి చేస్తున్నాను. ప్రైవేట్ ప్రాజెక్ట్స్ నుంచి కొన్నా, కొనకపోయినా చెల్లించాలి. ఎన్.టి.పి.సి నుంచి కొనకపోతే ఒక్క పైసా కూడా చెల్లించవలసిన అవసరం ఉండదనే విషయాన్ని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

ఆ విధంగా రాష్ట్రానికి ఆదా కావడానికి ట్యారిఫ్‌లో కంట్రోల్ చేసుకునే విధంగా చర్య తీసుకుంటాము తప్ప వేరే దురుద్దేశం కానీ వేరే విధానం కానీ ప్రభుత్వానికి లేదని తెలియచేస్తున్నాను.

(పోడియం వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ గౌ. సభ్యులు మంత్రిగారి సమాధానంతో సంతృప్తి చెందక, గౌ. సభాపతితో వాదనకు పూనుకున్నారు.)

మేడమ్ స్పీకర్: ప్లీజ్, మీరు మీ స్థానాలకు వెళ్లండి.

శ్రీ కె. సుబ్బారాయుడు :అధ్యక్షా, నేను ఖచ్చితంగా తెలియచేస్తున్నాను. పి.పి.ఎస్‌లను గురించిన వివరాలు ప్రపంచంలో ఎవరయినా వెరిఫై చేసుకునే విధంగా మేము అవకాశం ఇచ్చిన విషయాన్ని మనవి చేస్తున్నాను.

( ఇంటరప్షన్స్)

శ్రీ నోముల నర్సింహయ్య: అడిగిన దానికి సమాధానం చెప్పమనండి. అదేం లేకుండా ఏదో ఉపన్యాసం ఇస్తే ఎట్లా?

( పోడియం వద్దనున్న గౌ. సభ్యులు వారి స్థానాలకు వెళ్లడం జరిగింది.)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు సమస్య ఏమంటే ''1993వ సంవత్సరంలో ఒరిజినల్ అగ్రిమెంట్ ఆ రోజున మీరు చేసుకున్నందు వల్ల ఏక్స్ట్రా కాస్ట్ ఇస్తున్నాము'' అని చెబుతున్నారు. దాని తరువాత చాలా రకాలైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రుటాండా ఐల్యాండ్స్‌లో స్పెక్ట్రమ్ కంపెనీకి రు. 120 కోట్లు కిక్‌బ్యాక్స్ ఇచ్చిన విషయం ఈ సభలో మేమే ప్రస్తావించాము. జరగని ల్యాండ్ లెవెలింగ్ పనికి రు. 60 కోట్లు సివిల్ కాంట్రాక్టరుకు ఇచ్చిన విషయం, తప్పుడు లెక్కలు ఇచ్చారని, ఇన్‌కం ట్యాక్స్ అధికారులు రెయిడింగ్ జరిగినప్పుడు చెప్పారు. స్పెక్ట్రమ్ సంస్థ తప్పుడు సమాచారం ఇచ్చి, ప్రభుత్వంతో ఒక అగ్రిమెంట్ కుదుర్చుకుంటే దానిని తిరగదోడడం తప్పా? ఈ విధంగా చాలా అడిషినల్ కాస్ట్ ఇస్తున్నారు. హైకోర్టు జస్టిస్‌తో సమాన హోదా ఉన్న 'కాగ్' రిపోర్టు ఇచ్చింది. వరుసగా, సంవత్సరం, సంవత్సరం రిపోర్టు ఇచ్చింది. ప్రతి సంవత్సరం కనీసం రు.200 కోట్లు ఈ రెండు కంపెనీలకు అధికంగా చెల్లిస్తున్నారు అని చెప్పిన తరువాత కూడా రు. 1000 కోట్లు అదనంగా చెల్లించినా, దానికి సంబంధించిన అగ్రిమెంట్‌ను తిరగదోడకుండా ఉండడానికి కారణం ఏమిటి? మహారాష్ట్రలో ఎన్రాన్ అగ్రిమెంట్స్‌ను ఆ రాష్ట్రం తిరగదోడింది కదా? గడచిన రెండు సంవత్సరాలుగా ఎన్రాన్‌కు సొమ్ము చెల్లించి ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం బోర్డు తిప్పేసుకోవలసి వచ్చేది. ఆ రాష్ట్రం తిరగదోడలేదా? తప్పుడు సమాచారంతో అగ్రిమెంట్ చేసుకుంటే '' మీరు చేసిన అగ్రిమెంట్ కనుక అదే ఫాలో అవుతున్నాము '' అనడం తప్పు. సభను తప్పుదారి పట్టించరాదు. ఇంతకు ముందే మా గౌరవ సభ్యుడు చెప్పారు. ప్రాయశ్చిత్తం చేసుకుంటాము అని కూడా అన్నారు. అయినా అదే మాట మాట మాటకూ చెప్పడం తప్పు. ప్రభుత్వం అనేది కంటిన్యుయెస్ ప్రాజెక్ట్. ఒక తప్పు జరిగితే దానిని తిరగదోడవచ్చు. సరిచేసుకోవచ్చు. ఆ తప్పు జరిగింది కనుక అదే విధంగా ప్రతి సంవత్సరం రు.

200 కోట్లు అధికంగా చెల్లిస్తాము అంటే ఇదెక్కడి న్యాయం చెప్పండి? ముఖ్యమంత్రిగారు అంటారు, కరెంటు ఛార్జిలను పెంచక తప్పదు అని. ఆయన ఫొటోతో సహా పెద్ద ఇంటర్వ్యూ వచ్చింది ఈనాడు దినపత్రికలో. ప్రతి సంవత్సరం రు. 400 కోట్లు రు. 500 కోట్లు జి.వి.కెకు కానీ స్పెక్ట్రమ్‌కు కానీ, కొండపల్లికి కానీ విశాఖపట్నంలో ఉన్న ప్రాజెక్ట్‌కు కానీ బి.ఎ.ఇ.ఎస్‌కు ఈ విధంగా అయిదారు కంపెనీలకు అధిక మొత్తాలలో ప్రతి సంవత్సరం ఇస్తున్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రజల మీద రు. 300 కోట్లో, రు. 400 కోట్లో భారం పెడుతున్నారు. ఛార్జిలను పెంచుతున్నారు. ఇది ఏ రకంగా న్యాయం? ఇది పద్ధతి కాదు. మీరు ఖచ్చితంగా ఎ.పి.జి.పి.సి.ఎల్‌కు సంబంధించిన ట్యారిఫ్‌ను స్టాండర్డయిజ్ చేసి, ఆ గవర్నమెంట్ సంస్థకు ఎంత ట్యారిఫ్ ఖర్చవుతోందో, వారి ప్రొడక్షన్ కాస్ట్ ఎంత ఉందో దానిని స్టాండర్డ్‌గా తీసుకుని ఆ మేరకే జి.వి.కెకు కానీ స్పెక్ట్రమ్‌కు కానీ కొండపల్లికి కానీ బి.ఎ.ఇ.ఎస్‌కు కానీ మిగతా అన్ని ప్రైవేట్ పవర్ ప్రాజెక్ట్స్‌కు కానీ ఇవ్వాలని మేము అంటున్నాము. అంతకు మించి ఒక్క పైసా కూడా అదనంగా ఇవ్వము అని చెప్పమనండి. ఇంతకు ముందు ఇచ్చి ఉంటే వెనక్కి రాబడతాము అనే విషయం ఖచ్చితంగా చెప్పమనండి. ఈ మూడు, నాలుగు సంవత్సరాలలో రు. 1000 కోట్లు అదనంగా ఇచ్చారు. ప్రతి సంవత్సరం నాలుగైదు వందల కోట్ల రూపాయల ఛార్జిల రూపంలోపెంచుతున్నారు. వినియోగదారుల మీద భారం వేస్తున్నారు. ఇది తప్పు అని అంటున్నాము. మాకు కేటగారికల్ ఎస్యూరెన్స్ కావాలి. ఎ.పి.జి.సి.ఎల్‌కు మించి ఫిక్స్‌డ్ కాస్ట్‌ను ఒక్క పైసా కూడా అధికంగా చెల్లించము అని చెప్పమనండి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజున ఇక్కడ కేటగారికల్ ఎస్యూరెన్స్ ఇవ్వాలి. లేకపోతే ఊరుకునే సమస్యే లేదు.

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజశేఖర రెడ్డిగారికి మనవి చేస్తున్నాను. ఎ.పి.జి.పి.సి.ఎల్ క్యాప్టివ్ ప్రాజెక్ట్. జి.వి.కె, స్పెక్ట్రమ్ వంటివి ప్రైవేట్ ప్రాజెక్ట్స్, ఎం.ఓ.యు ప్రాజెక్ట్‌లు. ప్రాజెక్ట్స్ నిర్మాణంలోనే తేడా ఉందనేది గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. జి.వి.కె కానీ స్పెక్ట్రమ్ కానీ .....

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఏమీ తేడా లేదు, ఏం తేడానండీ?

శ్రీ కె. సుబ్బారాయుడుః పూర్తిగా చెప్పనివ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మంత్రిగారు మొదలు పెట్టడమే తప్పు సమాచారంతో మొదలు పెట్టారు.

శ్రీ కె. సుబ్బారాయుడుః జి.వి.కె కానీ స్పెక్ట్రమ్ కానీ చాలా క్లియర్‌గా తెలియచేస్తున్నాను. జి.వి.కెకు ఫిక్స్‌డ్ కాస్ట్, వేరియబుల్ కాస్ట్ మాగ్జిమం ఎప్పుడు చూసినా బిలో రు. 350 కోట్లలో ఉంది. స్పెక్ట్రమ్‌కు బిలో రు. 325 కోట్లలో ఉంది. వేరియబుల్ కాస్ట్ – కోల్ కానీ నాఫ్తా కానీ దేనికయినా పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది. ఏ సంవత్సరంలో కూడా వారికి వచ్చే ఫిక్స్‌డ్ కాస్ట్ రు. 200 కోట్లు లోపే కానీ మించలేదని ఖచ్చితంగా మనవి చేస్తున్నాను. అంటే అదనంగా రు. 200 కోట్లు ఇస్తున్నారు అనేది సత్యదూరం అయిన విషయంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా నర్సింహయ్యగారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి పవర్ తీసుకోకుండా ప్రైవేటు ప్రాజెక్ట్స్ నుంచి పవర్ తీసుకునేందుకు ఉత్సాహ పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకునే పవర్ తీసుకుంటూనే ఉన్నాము. మొన్నటి వరకూ పవర్ షార్టేజి వల్ల అన్‌ఎలొకేషన్ పవర్ కూడా వచ్చేది. ఈక్వల్ మేనేజబుల్‌గా ఉండడం వల్ల అన్‌ఎలొకేషన్ పవర్ ఇచ్చే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

వినండి. కేంద్ర ప్రభుత్వం నుంచి మనం తీసుకునే పవర్ కూల్ కాస్ట్‌లో వస్తోంది. ఫిక్స్‌డ్, వేరియబుల్ కాస్ట్ ఉండవు. టోటల్‌గా ఒక యూనిట్‌కు రు. 1.71 పైసలు ఇవ్వాలి. ఫిక్స్‌డ్ కాస్ట్‌కు, వేరియబుల్ కాస్ట్‌కు ప్రైవేట్ పవర్ ప్రాజెక్ట్స్‌కు సంబంధించి తేడా

ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం నుండి పవర్ తీసుకోకపోతే ఒక్క పైసా కూడా చెల్లించనక్కర లేదు. కానీ ప్రైవేట్ పి.పిల నుండి తీసుకున్నా, తీసుకోకపోయినా ఫిక్స్‌డ్ కాస్ట్ చెల్లించాలి. కనుక పి.పి.ఎస్‌ల నుంచి మానేసి, కేంద్రం ద్వారా తీసుకుంటే రు. 1.71 పైసలు పడుతుంది. ఏవరేజ్‌గా తీసుకుంటే రు. 1.00 లేదా రు. 1.10 పైసలకు తీసుకున్నా రు. 3 పడుతుంది అనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.
ఉ.9.20

ఆ విధంగా మనం డబ్బుల్ని సేవ్ చేయడం కోసం ఎగ్జామిన్ చేద్దాం . అయితే మీరు చెప్పిన విషయాల్ని అమలుపరిస్తే కనుక రు.186 కోట్ల అదనంగా రాష్ట్రానికి భారం పడుతుంది అనే విషయం ఈ సభ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. జి.వి.కె., స్పెక్ట్రమ్ తప్ప మిగిలిన ప్రాజెక్టులన్నింటిని ఎపిఇఆర్‌సి వాటి యొక్క పరిస్థితులను అవగాహన చేసుకుని చేస్తుంది. జి.వి.కె., స్పెక్ట్రమ్ ప్రాజెక్టుల విషయంలో పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ ఏ విధంగా నిర్ణయం తీసుకుంటే, దానిని అమలుపరచడానికి సిద్ధంగా ఉన్నామని కూడ మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- 50 నిమిషాలు డిస్కస్ చేశారండీ ఒక్క ప్రశ్నను. వేరే ప్రశ్నల సంగతేమిటో చెప్పండి. ఇ ంకా మనకు పది నిమిషాలే ఉంది. మిగిలిన ప్రశ్నలు అవసరం లేదా? మిగతా ప్రశ్నలు అడిగిన సభ్యుల సంగతేమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య :- మిగతా సభ్యులకు ఈ ప్రశ్నతో సంబంధం లేదా?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ : మీరు అడగవలసింది మీరు అడిగారు, వారు చెప్పవలసింది వారు చెప్పారు. What more you want? మిగతా ప్రశ్నలు అవసరం లేదా? Already more than 50 minutes we have discussed about this question. 55 నిమిషాలవుతున్నది ఒక్క ప్రశ్నకే. వన్ అవర్‌లో మనం క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకోవాలి. ఎజెండాను చూడండి ఎంత పెద్దగా ఉందో. బడ్జెట్ మీద డిసకషన్ పూర్తి చేసుకోవలసి ఉంది. డిమాండ్స్ ఉన్నాయి. అందులో మీ అభిప్రాయాలు చెప్పండి. Please co-operate with the Chair. ప్రతి రోజూ ఒక్క ప్రశ్నకే క్వశ్చన్ అవర్ అంతా అయిపోతే ఎట్లా? మీరే ఆలోచించండి. .It is not proper. I have given you ample time. Please cooperate with the Chair.

(డా.ఎం .వి. మైసూరారెడ్డి నుండి అంతరాయం)

మైసూరారెడ్డిగారూ మీకు తెలియంది కాదు. ఎలక్ట్రిసిటీ డిమాండ్ ఉంది. కావాలంటే అప్పుడు మాట్లాడండి. I will not allow anybody.

డా.ఎం. వి. మైసూరారెడ్డి :- మేడమ్ స్పీకర్, నేను క్లియర్‌గా అడిగాను. నేను అడిగన సమస్యల్లా ఏమిటంటే, జి.వి.కె., స్పెక్ట్రమ్ ఈ రెండింటికి ఫిక్స్‌డ్ కాస్ట్ వచ్చి, జి.వి.కె. ప్రాజెక్టు 975 కోట్ల రూ.లు, స్పెక్ట్రమ్ ప్రాజెక్టు 980 కోట్ల రూ.లు పే చేసి ఉన్నారు 2002-03 పేమెంట్‌తో సహా కలుపుకుంటే. చేసిన తరువాత పిపిఏలను ఎందుకు రెవ్యూ చేయలేదు? పిపిఏలను రెవ్యూ చేసే హక్కు ప్రభుత్వానికి ఉంది ఖచ్చితంగా. ట్రాన్స్‌కో ఎప్పుడైనా రెవ్యూ చేయవచ్చు . పిపిఏల్లో టర్మినేషన్ క్లాజ్ ఉంది.

దాని ప్రకారం చేయవచ్చు. మీరు చేయండి. ప్రజల మీద అదనంగా భారం పడుతుంది అని అడుగుతున్నాను. ఎప్పుడో అగ్రిమెంట్ చేశారు, ఎప్పుడో అగ్రిమెంట్ చేశారు అంటారు. చేసుకున్నారు. పొరపాటే. అప్పుడు ఈ సమస్యలన్నీ తెలియవు. ఫిక్స్‌డ్ కాస్ట్ కోసం అప్పుడు ఇన్‌వాల్వ్ అయిన ఇ.పి.సి. కంట్రాక్టులో బయటపడిన విషయాలు తరువాత వెలుగులోకి వచ్చాయి. అగ్రిమెంట్‌లతో సహా మేమే చూపిస్తున్నాం . అయ్యా, మా ప్రభుత్వం ఉన్నప్పుడు అగ్రిమెంట్ చేసుకొన్నా కాని ఈ ఎక్విప్‌మెంట్ పర్చేజ్‌లో దాదాపు రు. 200 కోట్లు తిన్నారు అని అగ్రిమెంట్‌లతో సహా చూపించాం . ఇ.పి.సి. కంట్రాక్టరు, ఇక్కడ ఉన్న ఎం .డి.ల మధ్య అగ్రిమెంట్ చేసుకున్నాక స్పెక్ట్రమ్ అగ్రిమెంట్ కాగితాలు కూడ చూపించాం . అట్లాగే జి.వి.కె., ల్యాంకో, బి.ఏ.ఇ.ఎస్.లున్నాయి. బి.ఎ.ఇ.ఎస్ అయితే రూ.1.21 కే పే చేస్తున్నారు. ఇది, జివికె, స్పెక్ట్రమ్‌ల కంటే లేటుగా వచ్చింది. ఇంకా దీనికి గ్యాస్ అలొకేషన్ కూడ ఇవ్వలేదు. స్టార్ట్ కాని ప్రాజెక్టులకు గ్యాస్ అలొకేషన్ ఇచ్చారు కాని, దీనికి గ్యాస్ ఇవ్వకపోయినా, రూ. 1.21 లకే ఇస్తున్నారు. ఎపిజిపిసిఎల్ ప్రకారం 80 పైసలు కాడికి లెక్క వేసుకొంటే, ఫిక్స్‌డ్ కాస్ట్ వచ్చి 74 పైసలు ప్లస్ ఫ్యూయల్ కాస్ట్ వేసుకొని రూ. 1.54లుగా కాలిక్యులేట్ చేసి సప్లయ్ చేస్తే చేయమనండి లేకపోతే క్యాన్సిల్ చేయండి . కాబట్టి పి.పి.ఏ.లు రెవ్యూ చేస్తారా లేదా సమాధానం చెప్పండి. ఏమైన తప్పులు జరిగి ఉంటే తప్పకుండా రెవ్యూ చేస్తామని అంటే రెవ్యూ చేయండి లేకపోతే తరువాత ఉండే సమస్యలు తరువాత ఉంటాయి.

శ్రీ కె.సుబ్బారాయుడు :- అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విధంగా ఆనాటి ప్రభుత్వం చేసిన దానిని యాజ్ ఇట్ ఈజ్‌గా అంగీకరించలేదని నేను క్లియర్‌గా చెప్పాను. ......

డా.వై. ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- ఎన్రాన్ సంగతేమిటి? ఎన్రాన్ ......ఎన్రాన్......

శ్రీ కె. సుబ్బారాయుడు :- ఈ ప్రభుత్వం వచ్చాక, ఆనాటి పి.పి.ఏ.లన్నింటిని సవరణ చేయడం వల్ల జి.వి.కె.. ప్రాజెక్టుకు అయితే సంవత్సరానికి 25 కోట్ల రూ.లు, స్పెక్ట్రమ్ ప్రాజెక్టు అయితే రు.8 కోట్లు కాడికి మనం చూసుకున్నట్లయితే , వాటి యెక్క లైఫ్ 15 సంవత్సరాలుగా చూసుకున్నప్పుడు దాదాపు 600 కోట్ల రూ ల వరకు ఆదా చేసుకున్న విషయం మీ ద్వారా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. రెవ్యూ చేసుకోవడానికి అవకాశం ఉందేమో చూడమంటున్నారు. అది ఎం .ఓ.యు.లో వచ్చిన ప్రాజెక్టు. కాబట్టి , ఏ విధమైన అవకాశం ఉన్నా తప్పకుండా పరిశీలన చేయడం జరుగుతుంది. ఇందులో ఒక్క పైస అయినా సేవ్ చేసుకోవడానికి అవకాశం ఉంటే ఈ ప్రభుత్వం విచిడిపెట్టే ప్రశక్తే లేదని కూడ మీ ద్వారా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా మీరు చెపుతున్న ఫిక్స్‌డ్ కాస్ట్ విషయానికి వస్తే, ఈనాడు భారతదేశంలోని అన్ని ప్రాజెక్టుల కన్నా లోయస్ట్ ప్రైజ్ మనదే. 96 పైసలకు మనం ఫిక్స్ చేశాం . తమిళనాడులో ఎల్ఎన్‌జి రూ. 1.70 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్, డి.ఎల్.ఎస్. ఫిక్స్‌డ్ కాస్ట్ వచ్చి రూ. 1.63 అయితే, కర్ణాటకలో అయితే ఫిక్స్‌డ్ కాస్ట్ రూ. 1.88, కర్ణాటకలో యూరో క్యాపిటల్ ఫిక్స్‌డ్ కాస్ట్ వచ్చి రూ. 1.89 పైసలు అంటే మన 96 పైసల ఫిక్స్‌డ్ కాస్ట్‌కు ఇంచుమించు డబుల్ ఉన్నాయి. అక్కడ వారి ప్రభుత్వాలే ఉన్నాయి. ఖచ్చితంగా ఒక్క పైస కూడ ఎవరికీ అన్యాక్రాంతం కాకుండా, ప్రతి పైస కూడ పేద, బడుగు, బలహీన , అట్టడుగు వర్గాల ప్రజలకే ఉపయోగించే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు పోతుందని మీ ద్వారా గౌ.సభ్యులకుతెలియచేస్తూ, కూర్చొంటున్నాను.

(డా.ఎం .వి. మైసూరారెడ్డి నుండి అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- మైసూరారెడ్డిగారూ, వన్ అవర్ అయిపోయిదండీ ఒక్క క్వశ్చన్‌కే. మీరు అడగవలసింది మీరు అడిగారు, వారు చెప్పవలసింది వారు చెప్పారు. ప్రతి రోజూ ఒక్క ప్రశ్నతోనే ఇంత టైమ్ వేస్ట్ చేస్తే ఎలాగండీ?

డా. ఎం. వి. మైసూరారెడ్డి :-మేడమ్ స్పీకర్, ఈ ప్రశ్నకు ఒక గంట సమయం కేటాయించారు. మేము అడగవలసిన ప్రశ్నలను మేము అడుగుతూనే ఉన్నాం . ఆయన చెప్పే సమాధానం ఆయన చెపుతూనే ఉన్నారు. నేను సూటిగా అడుగుతున్నాను. పిపిఏలను రెవ్యూ చేస్తారా లేదా అని. రెవ్యూ చేస్తామంటే చేస్తామని చెప్పండి లేదంటే లేదు అని చెప్పమనండి. ఊరికే డొంకతిరుగుడు సమాధానాలు ఎందుకు? జి.వి.కె., స్పెక్ట్రమ్, బి.ఏ.ఇ.ఎస్., ల్యాంకో ప్రాజెక్టుల పి.పి.ఏ.లను రెవ్యూ చేయకపోవడానికి కారణమేమిటి?

శ్రీ కె. విద్యాధరరావు :- మేడమ్, ఆవేశంతో కాకుండా, మంత్రిగారు చెప్పిన సమాధానాన్ని కాస్త ఓపికగా విని ఉంటే, మైసూరారెడ్డిగారు మళ్లీ లేచేవారు కాదు. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, ఆఖర్లో ఒక ప్రశ్న అడిగారు -- మా ప్రభుత్వ హయాంలో పొరపాటునో, గ్రహపాటునో జరిగాయి, తరువాత కొన్ని లోపాలు జరిగినట్లుగా బయటకు వచ్చాయి, వాటిని తిరిగి మీరు రెవ్యూ చేస్తారా లేదా అని. దానికి స్పష్టంగా మంత్రిగారు చెప్పారు-- మేము ఇప్పటికే రెవ్యూ చేశాం, దాని వల్లే రు.680 కోట్లు ఆదా చేశాం, ఇప్పటికైనా సరే ఒక్క పైస కూడ ప్రజలకు నష్టం జరగకుండా ఉండే విధంగా మేము పరిశీలన చేస్తామని చెప్పారు. యూ సీ ది రికార్డ్సు. సమాధానం విన్నాక కూడ, సబ్జెక్టు లేక కేవలం బురద చల్లే కార్యక్రమం తప్ప, కన్‌స్ట్రక్టివ్‌గా మాట్లాడే అవకాశం లేక ఏదో హౌజ్‌ను స్టాల్ చేయడం సమంజసం కాదు. అది కేవలం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది. అంతేకాకుండా, ప్రక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రాన్ని వారే పరిపాలిస్తున్నారు. అక్కడి ఫిక్స్‌డ్ కాస్ట్ చూసుకొంటే, ఆంధ్ర రాష్ట్రం కన్నా ఇంచు మించు రెట్టింపు ఉంది. దానికి సమాధానం లేదు. దానితో తృప్తి లేదు. కర్ణాటకకు ఒక పాలసీ, ఆంధ్రకు ఒక పాలసీ మాట్లాడటం , ఈవేళ వాళ్లది జాతీయ పార్టీ అని చెప్పుకొంటున్నవారు, అది జాతీయ పార్టీయా అని అడుగుతున్నాను.
ఉ.9-30

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఇందులో అవేశ పడితే విద్యాధరరావుగారి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా వుంటుంది. ఎక్కువ ఆవేశపడవద్దండీ విద్యాధరరావుగారు.

(అంతరాయం)

వారు చేసిన చర్యల వలన ఇప్పటికే వీరికి ఇవ్వవలసిన ఫిక్స్డ్ కాస్ట్‌లో రూ. 650 కోట్లు తక్కువ చేసి ఇచ్చామంటున్నారు. ఇంతకంటే సత్యదూరమైన విషయం మరొకటి లేదు. నూటికి నూరు పాళ్లు ఇది తప్పుడు సమాచారం. ప్రక్కన ఎ.పి.జి.పి.సి.ఎల్.కు సంబంధించిన ఫిక్స్డ్ కాస్ట్ కేవలం 76 పైసలు వుంటే, వీళ్లకు సంబంధించిన ఫిక్డ్ కాస్ట్ 145 పైసలు వున్న దానిని 130 పైసలు చేశామని వీళ్లు అంటున్నారు. తప్పుడు సమాచారంతో మోస పూరితమైన అగ్రిమెంటులు చేసుకున్నప్పుడు ఆ 145 పైసలను 130 పైసలకు ఎందుకు చేశారు? మొత్తం తప్పుడు సమాచారం పూర్తిగా బైటకు వచ్చింది కాబట్టి ఎపిజిపిసిఎల్‌తో సమానంగా 76 పైసలు ఎందుకు చేయలేదని అంటే దానికి జవాబు లేదు. ఇప్పటికి కూడా ఈ 4, 5 ఫర్మ్సు ప్రొడ్యూసర్లకు పే చేస్తున్నారు. ఎక్స్‌ట్రా కాస్ట్ ఒక్కొక్క దానికి సంవత్సరానికి రూ. 110 కోట్లు. కేవలం ఒక దానికి రూ. 110 కోట్లు, ఇంకొక దానికి రూ. 105 కోట్లు అంటే దాదాపు రూ. 215 కోట్లు ఆరెండింటికి పే చేశారు. ఇప్పటికి కూడా 145 పైసల నుంచి 130 పైసలకు తీసుకువచ్చినా కూడా ఈ రెండు కంపెనీలకు ఒక దానికి రూ. 200 కోట్లు యూనిట్ ఇంటు 70 పైసలు పెంచి ఎ.పి.జి.పి.సి.ఎల్.తో సమానంగా చేసుకుంటూ కూడా రూ. 150 కోట్లు ఒక కంపెనీకి అదనంగా పే చేస్తున్నారు. ఈ విధంగా లెక్క వేసుకుంటూ మిగిలిన రెండు కంపెనీలకు లాంకో కానీ బి.ఎ.ఇ.ఎస్.కు కానీ కలిపితే కనీసం రూ. 400 కోట్లు అధికంగా పే చేస్తున్నారు. ఈ రూ. 400 కోట్లు సేవ్ చేస్తే వీళ్లు ఈ రాష్ట్రంలో కరెంట్ రేట్లు పెంచవలసిన అవసరం వుండనే వుండదు. ఏప్రిల్ 1వ తారీఖు నుంచి కరెంట్ రేట్లు పెంచకుండా వుంటారా అది చెప్పండి. ఏప్రిల్ 1వ తారీఖు నుంచి కరెంట్ రేట్లు పెంచము అని క్యాటగారికల్‌గా ఎస్యూరెన్స్ ఇవ్వండి. వారి ఇష్టం వచ్చిన వారికి దోచిపెడుతున్నారు. కరెంటు ఛార్జీలు పెరగక తప్పదని ఇవాళ

కూడా ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఒక వైపు కరెంటు ఛార్జీలు మోత మ్రోగిస్తున్నారు. ఇక్కడేమో వారికి కావలసిన వాళ్లకు ప్రతి సంవత్సరం దానికి సమానంగా దోచి పెడుతున్నారు. రూ. 100 కోట్లు దోపిడీ జరుగుతున్నది. ఈ బ్లండర్‌ను ఆపుతారా? ఈ దోపిడీని ఆపుతారా, లేదా? ఇలాంటి పరిస్థితులలో విద్యాధరరావుగారు ప్రక్కన వున్న కర్నాటక గురించి మాట్లాడుతారు. కర్నాటక సంగతి ఎందుకు? ఒక రాష్ట్రాన్ని గురించి మాట్లాడేటప్పుడు ప్రక్కన ఇంకో రాష్ట్రం ఎన్‌రాన్ విషయంలో చేసిన విధానం గురించి ఎందుకు మాట్లాడరు? ఎన్‌రాన్‌కు సంబంధించి అగ్రిమెంట్ పూర్తిగా స్క్రాప్ చేశారు గదా. మరి మీ రెందుకు స్క్రాప్ చేయరంటే దానికి జవాబు లేదు. ఎ.పి.జి.పి.సి.ఎల్.కు సంబంధించిన ఫిక్స్డ్ కాస్ట్‌కు సమానంగా ఈ ప్రైవేట్ ప్రాజెక్టు ఉత్పత్తిదారులకు కూడా ఏర్పాటు చేయండని అంటే దానికి సమాధానం చెప్పరు. ఏదో ఒక విధంగా ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రజల నడ్డి విరిగేటట్లు ఛార్జీలు వేసి దోపిడీ చేస్తున్నారు. ఆ ప్రాజెక్టులలో వీరికి ఎంత భాగం వున్నది? మీకంటే వారికి కాదు ప్రభుత్వానికి అని అడుగుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులకు సవినయంగా మనవిచేస్తున్నాను. జి.వి.కె., స్పెక్ట్రం విషయంలో మేము ఏ విధమైన మోసపూరిత విధానాన్ని ఈ సభలో తెలియపర్చడం లేదు. ఆన్ రికార్డు మేము చెబుతున్న విషయం. అప్పటి ప్రభుత్వం ఫిక్స్డ్ కాస్ట్ రూ. 1-44 పైసలకు బి.పిఎల్. అగ్రిమెంట్ అయితే ఎం.ఓ.యు.లు మేము అధికారంలోకి వచ్చిన తరువాత జి.వి.కె.కు 15 పైసలు తగ్గించడం మూలంగా రూ. 1-29 పైసలకు అది వచ్చింది. ఆ విధంగా రూ. 1-29 పైసలు చేయడం మూలంగా సంవత్సరానికి జి.వి.కె.కు రూ. 25 కోట్లు ఆదా వచ్చింది. అదే విధంగా 15 సంవత్సరాలకు లెక్క వేస్తే ఒక్క జి.వి.కె. ప్రాజెక్టులో రూ. 450 కోట్లు ఆదా చేశాము. ఆ నాటి ప్రభుత్వం కన్నా మా ప్రభుత్వం చేసింది. ఫలానా ప్రభుత్వం ఫలానా పార్టీ అని అనడం లేదు. మా ప్రభుత్వం జి.వి.కె. ప్రాజెక్టులో రూ. 450 కోట్లు ఆదా చేయగలిగామని గర్వంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా స్పెక్ట్రం ప్రాజెక్టు విషయంలో ఆ నాడున్న ప్రభుత్వం 35 పైసలకు నిర్ణయం చేస్తే మేము దానిని 31 పైసలకు తగ్గించడం మూలరగా సంవత్సరానికి రూ. 8 కోట్లు ఆదా చేయగలిగాము. ఆ విధగా రూ. 144 కోట్లు ఆ ప్రాజెక్టులో ప్రభుత్వం ఆదా చేయగలిగిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- ఎ.పి.జి.పి.సి.ఎల్. ఫిక్స్డ్ కాస్ట్ ఎంత?

శ్రీ కె. సుబ్బారాయుడు:- ఈనాడు ఏ ప్రాజెక్టు విషయంలోనైనా దానియొక్క టైమింగ్స్‌ను బట్టి, దాని సీనియారిటీని బట్టి ఫిక్స్డ్ కాస్ట్ వుంటుంది. జి.వి.కె. మరియు స్పెక్ట్రం కూడా రానున్న కాలంలో దాని డెట్ అవనీ క్లియరైపోయి అవన్నీ తగ్గిన తరువాత జి.వి.కె.కు కూడా 79 పైసలకు ఫిక్స్డ్ కాస్ట్ వెళ్లే అవకాశం వున్నది. ఆ వింగా డెట్ అన్నీ క్లియరైన తరువాత ఫిక్స్డ్ కాస్ట్ తగ్గుతూ వస్తుంది. ఆ విధంగా వాటికి కొంత అడ్వాన్‌టేజ్ వచ్చింది. ఈ సభలో అనేకమైన వేరియబుల్స్ తెలియపరిచారు. ఎక్కడా కుడా ఒక్క పైసా వీళ్లకు అనంగా ఇవ్వలేదు. భారత దేశంలో ఎక్కడైనా వేరే పార్టీలు అదే విధంగా కాంగ్రెస్ పార్టీలు కూడా అనేక రాష్ట్రాలలో అధికారంలో వున్నది . ఏ రాష్ట్రంలో ఎక్కడైనా సరే 96 పైసలకు ఫిక్స్డ్ కాస్ట్ చేయగలుగుతునారా అని వారిని ఖచ్చితంగా అడుగుతున్నాను. దానికి సిమధానం చెప్పగలరా, లేదా? ఈనాడు భారత దేశంలోనే లోయస్ట్ ప్రెయిస్ వచ్చే విధంగా కేవలం ఫిక్స్డ్ కాస్ట్ కలుపుకుంటే వేరియబుల్ కాస్ట్ 80 పైసలకు పవర్ వచ్చే విధంగా మనం చేస్తూ వుంటే ఇందాక నేను ఒక స్టేట్ గురించి చదివాను. చదవాలంటే ఇంకా కాంగ్రెస్ రాష్ట్రాలు చాలా వున్నాయి. నేను ఖచ్చితంగా చెబుతున్నాను. భారత దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా లోయస్ట్ ప్రెయిస్‌కు జనరేషన్ ఇచ్చే విధంగా చంద్రబాబునాయుడు నాయకత్వంల్తో ఆంధ్ర రాష్ట్రంలో మేము చేసి పెట్టామని గౌరవ సభ్యులకు మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నాగేందర్:- క్లారిఫికేషన్ కావాలి.

డా. పి. శంకరరావు(షాద్‌నగర్):-  అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- ఇప్పటికే గంట ముప్పది అయిదు నిమిషాలు ఒక క్వశ్చన్‌కు సంబంధించి చర్చ చేశాము.  ఇంక మిగిలిన ప్రశ్నలను ఏమి చేద్దాము.  ఇంకా తొమ్మిది ప్రశ్నలు వున్నాయి.  క్వశ్చన్ అవర్ అయిపోయింది.  ఇంక నేను ఏమి ఎలా చేయను.

SRI Y.RAMAKRISHNUDU: I am on a Point of Order.

MADAM SPEAKER: Yes, What is your Point of Order?

SRI Y.RAMAKRISHNUDU: My Point of Order relates to Rule 38 of the Rules.

Unless the Speaker otherwise directs, the first hour of every sitting shall be available for the asking and answering of questions. గౌరవ ప్రతిపక్ష నాయకులు కానీ గౌరవ సభ్యులు కానీ ఏ ఇష్యూ మీద చర్చించినా మాకు  అభ్యంతరం లేదు.  మంత్రిగారు కూడా సమాధానం చెబుతున్నారు.  అయితే ఫస్ట్ అవర్ క్వశ్చన్ అవర్ కాబట్టి క్వశ్చన్ అవర్‌లో దాదాపు 10 క్వశ్చన్స్ 12 క్వశ్చన్స్ పోస్ట్‌అయి వున్నాయి.  అందుచేత క్వశ్చన్ అవర్‌లో ఇవి కంప్లీట్ చేసుకోవాలి.  ఇప్పటికే ఇంచుమించు ఒక గంట పది నిమిషాలు అయింది.  ఇంకా వారికి అవకాశం వస్తుంది.  పవర్ డిమాండ్ మీద అవకాశం వస్తుంది. అదే విధంగా బడ్జెట్ చర్చ సందర్భంగా మాట్లాడవచ్చు.  అప్రోప్రియేషన్ బిల్లు సందర్భంగా మాట్లాడవచ్చు.  లేకపోతే వేరే నోటీసు ఇవ్వవచ్చు.  చాలా అవకాశాలు వున్నాయి.  కానీ క్వశ్చన్ అవర్ అందరికి సంబంధించినది.  ఒక క్వశ్చన్‌ను గంట సేపు నడిపి మిగతా క్వశ్చన్లను పోస్ట్‌పోన్ చేయడం అనేది సరైన సాంప్రదాయం కాదు.  ఇంకా మార్చి 30వ తేదీ వరకు సమావేశాలు వుంటాయి.  చాలా సందర్భాలు వస్తాయి కాబట్టి అప్పుడు మాట్లాడితే బాగుంటుంది.  తరువాత ఏజెండాకు వెడితే బాగుంటుంది.

ఉ.9.40

శ్రీ డి. నాగేందర్:- మేడమ్.  క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వండి.

MADAM SPEAKER: No, I will not allow.

SRI D.NAGENDER: I have no other go. I will come to the podium.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: I will not allow.  నర్సింహయ్య గారు , నేను అరగంట ముందు నుంచి చెబుతున్నాను. గంట పది నిముషాల నుంచి చర్చిస్తున్నాము.  10 గంటలవుతోంది.  క్వశ్చనవర్ కూడా అయిపోయింది. ఇంకా ఏమిటి?

(SRI D.NAGENDER RAISING SLOGANS CAME TO THE PODIUM)

మేడమ్ స్పీకర్:- క్వశ్చనవర్ ఈజ్ ఓవర్.

శ్రీ నోముల నర్సింహయ్య:- మాకు అవకాశం ఇవ్వండి.

MADAM SPEAKER:- I will not allow anybody. I have already given ample time for you to discuss. Now I will not allow anybody. మీరు మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. చర్చించడానికి అవకాశం ఇచ్చాను.

(కాంగ్రెస్ శాసన సభ్యులు తమ తమ సీట్లను వదిలి స్లోగన్స్ ఇస్తూ స్పీకర్ పోడియం వద్ద బైఠాయించారు)

శ్రీ నోముల నర్సింహయ్య:- దోపిడి రాజ్యం, దోపిడి రాజ్యం, ఇదేమి రాజ్యం? దొంగల రాజ్యం.

(అంతరాయం)

8 కోట్ల మంది ప్రజలను దోపిడీ చేస్తున్నారు. ఈ రకంగా దోపిడీ చేస్తుంటే పేద ప్రజలకు ఏమి న్యాయం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్:- ఇది సరయిన పద్ధతి కాదు.

( శ్రీ సున్నం రాజయ్య గారు తమ సీటు వదిలి స్పీకర్ పోడియం వద్దకు వచ్చి కూర్చున్నారు)

SRI YOUNIS SULTAN (Khammam) : Save Rs.500 Crores. Save consumers.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి కరెంటు ఛార్జీలు పెరగకూడదు అన్న నినాదాలు)

శ్రీ మండవ వెంకటేశ్వర రావు :- అగ్రిమెంట్ చేసింది వాళ్లు. తగ్గించింది మేము. మళ్లీ వాళ్లే ఇక్కడకు వచ్చి కూర్చుని ధర్నాలు చేస్తున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య:- పట్టపగలు దోపిడీ నశించాలి.

(పోడియం వద్ద నుంచి కాంగ్రెస్ శాసన సభ్యుల స్లోగన్స్ – మంత్రి గారు హై వోల్టేజ్, రాష్ట్రం మొత్తం లో వోల్టేజ్ అన్న నినాదాలు)

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం):- మేడమ్ మా శాసన సభ్యులు మాట్లాడడానికి అవకాశం లేకుండా పోతున్నది. అనేక ఇస్యూస్ చర్చిండానికి మనం అజెండాలో పెట్టుకున్నాము. అవన్నీ చర్చించాలి. మాకు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- ప్లీజ్ కో ఆపరేట్ విత్ ది చైర్. నౌ గో టు యువర్ సీట్స్.

(కాంగ్రెస్ శాసన సభ్యుల నుంచి మంత్రికే హై వోల్టేజ్, గ్రామాలలో లో వోల్టేజ్ అన్న నినాదాలు – ఫిక్సింగ్ ఫిక్సింగ్ అంటూ న్యూస్ పేపర్ కటింగ్స్ సభకు చూపించసాగారు)

(తెలుగు దేశం శాసన సభ్యులు క్వశ్చన్స్ లిస్ట్ చూపిస్తూ మాకు అవకాశం లేదా, మిగతా ప్రశ్నల పైన చర్చించడానికి అంటూ మాట్లాడసాగారు)
ఉ.9. 50

( కాంగ్రెస్ సభ్యుల నుండి'' సేవ్ 500 క్రోర్స్ ''అంటూ నినాదాలు )

మేడమ్ స్పీకర్: ప్లీజ్, మీ సీట్లలో కూర్చోండి. హౌస్ ఆర్డర్‌లోకి రానీయండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు క్వశ్చన్ అవర్‌కు సంబంధించినఅజెండా పేపర్స్ ఎత్తిచూపుతూ '' వుయ్ వాంట్ క్వశ్చన్ అవర్'' అంటూ నినాదాలు చేయసాగారు. )

( '' విద్యుత్‌పై ప్రభుత్వ దోపిడీ నశించాలి '' అంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి నినాదాలు )

( '' కాంగ్రెస్ దౌర్జన్యం నశించాలి'' '' వుయ్ వాంట్ క్వశ్చన్ అవర్ '' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు . తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ సీట్ల ముందు నిలబడి నినాదాలు యివ్వసాగారు.)

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం ముందు, వెల్ లో కూర్చొని మరియు కొందరు నిలబడి నినాదాలు యివ్వసాగారు. )

( ''పట్టపగలు విద్యుత్ పై ప్రభుత్వ దోపిడీ నశించాలి'' '' వుయ్ వాంట్ పిపియస్ రెవ్యూ '' '' సేవ్ 500 క్రోర్స్ '' అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ఎడతెరిపి లేకుండా నినాదాలు)

MADAM SPEAKER: Please co-operate with the Chair. Please resume your seats. Please co-operate with the Chair.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ సీట్లలో కూర్చున్నారు )

('' గవర్నమెంట్ ఫిక్సింగ్ బైటికి రావాలి'' '' లో వోల్టేజ్ ఆపండి, రైతులను కాపాడండి '' అంటూ కాంగ్రెస్ మరియు సిపిఐ(యం) పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

SRI P. GOVERDHAN REDDY: Let the Government assure this House that enhanced charges will not be levied on the people.

MADAM SPEAKER: The Question Hour is over. Q.No.78(3808-V) Withdran by Member Q.No.82(4191) postponed the remaining questions are deemed to have been answered. Now, Tea break for ten minutes.

( The House then adjourned at 9.57 A.M)

( సభ తిరిగి ఉ.10.24 గం.లకు సమావేశమైనది.  గౌ.సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

శ్రీ నోముల నర్సింహయ్య : – కరెంటు ఛార్జీలు తగ్గించాలమ్మా.  బి.పి.ఎల్. వివరాలన్నా ఇవ్వమని చెప్పండి.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) :– సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగుతోందమ్మా.

( శ్రీ సున్నం రాజయ్య స్పీకరు పోడియం వద్దకు వెళ్లి కూర్చున్నారు.)

MADAM SPEAKER:  Mr.Rajaiah, please go and resume your seat.   నేను అవకాశం ఇవ్వాలంటే హౌసు ఆర్డరులో ఉండాలి కదా?  రాజయ్యగారూ, please resume your seat.

శ్రీ నోముల నర్సింహయ్య : – ప్రభుత్వం ఇంత మొండిగా ఉంటే ఎట్లా?

మేడమ్ స్పీకర్ : – నర్సింహయ్య గారూ హౌసు ఆర్డరులో ఉండాలి.  Ask your member to resume his seat. హౌసు ఆర్డరులో లేకపోతే ఎట్లా?

( శ్రీ సున్నం రాజయ్య తిరిగి తమ స్థానానికి వెళ్లి కూర్చున్నారు.)

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I draw your attention on a point of order. Rules 277, 280, 238 and every rule in the Rules Book is literally my point of order. This House is being hijacked, madam. This is my submission to the Chair. అధ్యక్షా, 11వ అసెంబ్లీలో ఏ సెషన్లోనూ కూడా ఈ సబ్జెక్టు మీద డిస్కషను కాకుండా జరగలేదు. 10వ హౌసులో కూడా డిస్కషన్ అయింది. మా అన్ని హక్కులూ, ప్రతి శాసనసభ్యుడి హక్కులూ హరించడానికి ఉద్దేశ్యపూర్వకంగా ఒక కుట్ర పన్ని ఇక్కడకు వచ్చి, స్పీకరు గారి తలపైన ఎక్కికూర్చుంటున్నారు. అధ్యక్షా, this is totally uncivilised discussion it being unparliamentary, uncivilised, ★★ ** and anything under the sun. అధ్యక్షా, ఇలాగ వుంటే how can the civilised discussion take place?

SRI ASADUDDIN OWAISI: Please withdraw that word. How can you say that?

SRI P. ASHOK GAJAPATHI RAJU: The whole purpose is to mislead the people. Is this correct? Is this civilised hehaviour? అధ్యక్షా, దయచేసి తమరు రూలింగ్ ఇవ్వండి. ఈ ఫిలీబస్టరింగ్‌ను అనుమతించకండి. ఉద్దేశపూర్వకంగా కుట్ర చేస్తున్నారు. You teach them that there is something called democratic practices.

SRI ASADUDDIN OWAISI: Being a senior Minister, how can he say that it is uncouth and unparliamentary? Please expunge it.

MADAM SPEAKER: I will verify the record. అన్‌పార్లమెంటరీగా ఏదైనా వుంటే ఎక్స్‌పంజ్ చేస్తాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : – అధ్యక్షా, ఎన్ని రకాలుగా చూసినా ఈవేళ మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్ల వరకూ కరెంటు ఛార్జీలను రాష్ట్ర ప్రజలపైన మళ్లీ భారం వేసే ప్రయత్నం చేస్తోంది. ఈవేళ రాష్ట్ర ముఖ్యమంత్రి కరెంటు ఛార్జీలను పెంచక తప్పదని 'ఈనాడు' పత్రికలో చెప్పిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను.

ఉ 10 . 30

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, నేను ఇంతకుపూర్వం టీబ్రేక్ ముందే రెయిజ్ చేశాను . ఇది క్వశ్చన్ అవర్ . కశ్చన్ అవర్‌లో పర్టిక్యులర్ ఇస్యూ మీదనే డిస్కస్ చెయాలి . క్వశ్చన్ అడగాలి, క్లారిఫికేషన్ అడగాలి . దీనిని వారు ఇంచుమించు డిబేట్‌లోకి తెచ్చారు . కశ్చన్ ఒకటయితే ఇంకొకదానికి ఇది వెళుతున్నది . ఇంటెన్షనల్‌గా హౌస్‌ను స్టాల్ చేయాలనే ఉద్దేశ్యంతో , ప్రజలను తప్పుదోవ పట్టించాలనే ఉద్దేశ్యంతో ప్రతిపక్ష నాయకులు మాట్లాడడం కరక్టు కాదు . ఇంకా వేరే అవకాశాలు వస్తాయి . ఈ రోజు మాత్రమే కాదు . అనేక సందర్భాలలో గట్టిగా మాట్లాడడం జరిగింది . అన్ని సందర్భాలలో కూడా ప్రభుత్వం చాలా సూటిగా, క్యాటగరికల్‌గా కరక్టుగా ఆన్సర్ చేయడం జరిగింది . అది అలాగే పబ్లిక్‌కు పోవడం జరిగింది . ఇప్పుడు సభను ఈవిధంగా మిస్‌లీడ్ చేయాలనే తాపత్రయం, ఆలోచన తప్ప రియాలిటీని అర్థం చేసుకోవడంలేదు . ఉన్న సమయం వృధా చేసి, బడ్జెట్ మీద ఇంతవరకు డిస్కషన్ జరగలేదు . ఒకే లీడర్ మాట్లాడడం జరిగింది . మిగతా అన్నిపార్టీలు మాట్లాడాలి . ఈరోజు, రేపు మాత్రమే టైం ఉంది . బడ్జెట్ మీద మాట్లాడాలి . ఇంకొక దానిమీద మాట్లాడుతున్నారు . ఈ విషయం కావాలంటే , ఈ ఇస్యూ కావాలంటే మాత్రం ఇది మీస్‌లీడ్ చేయడమే అవుతుంది, కాబట్టి దీనికి ముగింపు పెట్టాలని గౌరవ స్పీకర్‌గారికి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను .

** Expunged as ordered by the Chair

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నాకయితే బడ్జెట్ మీద మాట్లాడవద్దనీ, ఇంకొకటి అని గానీ మాకు ఏ మాత్రము లేదు . ఎట్టి పరిస్థితిలోనూ సభ సజావుగా జరగాలి . ప్రజలకు సంబంధించిన అన్నిరకాల సమస్యలు సభలో చర్చించబడాలి . ప్రజాప్రాముఖ్యం గల సమస్యలకు అదేవిధమైన ప్రాముఖ్యత ఈ సభలో ఇవ్వబడాలని మా ఉద్దేశ్యం . ఈ రోజు ఈ రాష్ట్రప్రజలను భయంకరంగా పీడిస్తున్న భయం రాష్ట్రంలో పెరగబోతున్న విద్యుత్ చార్జీలు అవునా కాదా ? ఈరోజు రాష్ట్రముఖ్యమంత్రి మరి 4, 5 వందల కోట్ల కరంటుచార్జీలు పెంచుతాము అంటే మేము అంటున్నాము అధ్యక్షా, ఎ పి జి పి సి ఎల్‌తో కంపేర్ చేసుకుంటే మరి ఈ 4, 5 ప్రైవేటు పవర్ ప్రొడ్యూసర్లకు ఇస్తున్న రేట్లు కనీసం 5 వందల కోట్లు ఎక్కువగా ఉన్నాయి . వీటికి సంబంధించి రేట్లు రీ నెగోషియేట్ చేయండి . పక్కనే వున్న ఎనరాన్ కు సంబంధించిన రేట్లు రీ నెగోషియేట్ చేసేవరకు వూరుకోలేదు . అవసరం అయితే డిస్కనెక్ట్ చేశారు గానీ రీనెగోషియేట్ చేయాలని ఖచ్చితంగా అన్నారు . ఎ పి జి పి సి ఎల్ క్వాజీ గవర్నమెంట్ సంస్థ . క్వాజీ గవర్నమెంట్ సంస్థ ఏ విధమైన ఫిక్సుడ్ కాస్ట్ ఎ పి జి పి సి ఎల్ టోటల్ ప్రొడక్షన్ ఏదయితే ఉంటుందో అంతకంటే ఎక్కువగాని ప్రొడక్షన్ కాస్ట్ రాష్ట్రప్రభుత్వం కొంటున్న ఐ పి సి, జి వి కె, స్పెక్ట్రమ్, ఎల్ వి ఎస్, ల్యాంకో, బి ఎస్ వి ఎస్ లకు గాని వీటికి సంబంధించి రీ నెగోషియేట్ చేయకపోతే చాలా రకాల ఇబ్బందులు వస్తాయి . 5 వందల కోట్లు రాష్ట్రప్రజల మీద అదనంగా భారం వేయడానికి సిద్ధపడుతున్నారు . నడ్డి విరచడానికి సిద్ధపడుతున్నారు . ఈ కంపెనీలకు సంబంధించి ట్యారిఫ్ రీ నెగోషియేట్ చేస్తే 5 వందల కోట్లు మిగులుతుంది . కనీసం ఈ సంవత్సరం రీ నెగోషియేషన్ రేటు పెంచకుండా ఉండేదానికి ఇబ్బంది లేకుండా సరిపోతుంది కాబట్టి రాష్ట్రప్రజల అవసరాల దృష్ట్యా, శ్రేయస్సు దృష్ట్యా రీ నెగోషియేట్ చేయండి . ఎగ్రిమెంట్ తిరగదోడండి . తిరగదోడడానికి కావలసిన మెటీరియల్ కూడా ఉంది . వీరు మోసాలు చేశారనే విషయం నిర్ద్వందంగా బయటపడింది . బ్రిటిష్ ఐల్యాండ్స్‌లో రుటాండా అనే కంపెనీ ద్వారా రు 120 కోట్లు కిక్‌బ్యాక్ వచ్చిందని అన్నిరకాలుగా రుజువు వచ్చింది . రాష్ట్ర అసెంబ్లీలో సాక్ష్యాధారాలు చూపించడం జరిగింది . ల్యాండ్ లెవెలింగ్ పనులు చేయకుండా రు 60 కోట్లు స్పెక్ట్రం అనే కంపెనీ తీసుకుందని ఇన్‌కం ట్యాక్స్ రెయిడ్స్‌లో తేటతెల్లం అయింది . గడచిన 5 సంవత్సరాలలో వారికి సంబంధించిన ఫిక్సడ్ కాస్ట్ రు 900 కోట్లు అదనంగా చెల్లించాలి .

మేడమ్ స్పీకర్ : రాజశేఖర రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి . నేను చెప్పింది అయినా వినండి . మనం ఒక గంట 10 నిముషాలు ఒక క్వశ్చన్ పైన మాత్రమే డిస్కస్ చేయడం జరిగింది . క్వశ్చన్ అవర్ 8 . 30 నుండి 9 . 30 వరకు గంట వుంటుంది . మరి ఒక గంట పది నిముషాలు ఒక ప్రశ్నపై డిస్కస్ చేసి మిగిలిన 9 ప్రశ్నలు పోయాయి . ఈ విధంగా ప్రతిరోజూ జరుగుతూ వుంటే మిగిలిన క్వశ్చన్ అవర్ ఎందుకు ? మీరు మరోవిధంగా అడగవచ్చు . రూల్ 74 ఉంది 304 ఉంది షార్ట్ డిస్కషన్ ఉంది లేకపోతే డిమాండ్లు ఉన్నాయి, ఎలక్ట్రిసిటి డిమాండులో మాట్లాడవచ్చు . జనరల్ డిస్కషన్‌లో మాట్లాడవచ్చు . అవన్నీ కాకుండా ఒక గంట వృధా చేస్తే ఎట్లా ? ఇప్పుడు మళ్లీ మనం తిరగదోడాము . ఇప్పుడయినా క్లారిఫికేషన్ అడగండి . లెంగ్తీ స్పీచ్ ఇట్లా ఇస్తూ వుంటే ఎప్పటికి అవుతుంది ? మనకు ఎందుకండీ ? Nobody wants to cooperate. First one hour, క్వశ్చన్ అవర్‌కు అనుకున్నాము, మిగిలిన 9 క్వశ్చన్స్ పోయాయి . రెగ్యులర్ ఎజెండా ఉంది . ఎట్లాగండీ ఇలా అయితే ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ ఇష్యూలో ఇది మొదటిసారి కాదు, పోయిన అసెంబ్లీలో ఈ ఇష్యూపై మాట్లాడాము . ఈ అసెంబ్లీ కాకుండా ప్రీవియస్ అసెంబ్లీలో కూడా వచ్చింది . ఇది కాక అసెంబ్లీ ఎన్నికలప్పుడు అపోజిషన్‌పార్టీ వూరూరా తిరిగి చెప్పారు . మేము కూడా ఇవన్నీ చెబుతూ వచ్చాము . ఇదే హౌస్‌లో చాలా క్యాటగరికల్‌గా ఏమి జరిగిందో వాస్తవాలు చెప్పాము . అయినా క్వశ్చనవర్‌లో ఇవన్నీ తీసుకుని చెబుతున్నారు . ఎట్లా అంటే అట్లా కంపేర్ చేసుకుంటున్నారు . వారికి కన్వీనియంట్ ఎట్లా ఉంటే అట్లా కంపేర్ చేసుకునే పరిస్థితికి వచ్చారు . ఈరోజు ఏదయితే రెండు ప్రాజెక్టులు ఏదయితే జివికె స్పెక్ట్రంలకు కాంగ్రెస్ హయాంలో పిపిఏ ఇచ్చామో ఆ విధంగా చేసిన తరువాత

నెగోషియేట్ చేసి ఆ రేటు కూడా చాలా తగ్గించుకున్నాము . 144 పైసలు ఉంటే 129 పైసలకు జేగురుపాడు జివికె ను, 136 పైసలు కాకినాడ కు ఉంటే 131 పైసలకు తగించి, రు 446 కోట్లు జేగురుపాడు, రు 144 కోట్లు కాకినాడ స్పెక్ట్రంకు తగ్గే పరిస్థితి వస్తున్నది . 5 సంవత్సరాలుగా ఆపరేషన్‌లో ఉంది . మళ్లీ ఎన్‌హ్యాన్స్‌మెంట్‌కు ఒప్పుకుంటారా అని ప్రెస్ అడిగితే ఒకటే స్పష్టంగా చెప్పాను . ఎట్టి పరిస్థితిలోనూ ఒక్క పైసా కూడా ఇవ్వమని స్పష్టంగా డెసిషన్ తీసున్నట్లుగా చాలాసార్లు చెప్పాను . అదేవిధంగా భారతదేశంలో ఎక్కడా ఇంత తక్కువ ఫిక్సడ్ కాస్ట్ లేదు . బి ఎస్ సి ఎఫ్, వేమగిరి, గౌతమి, కోనసీమ ఇవన్నీ చూస్తే 96 పైసలకు ఫిక్సడ్ కాస్ట్ తెచ్చాము . జివికె 93 పైసలకు తెచ్చాము . కర్ణాటక మనకంటె కూడా .....

( ఇంటరప్షన్స్ )

కర్ణాటక అవసరం లేదు, మహారాష్ట్ర అవసరం లేదు . మీకు కావలసిన ఫిగర్స్ కోట్ చేసుకోడానికి మాత్రం అవసరం . చాలావరకు కర్ణాటక 185 ఫిక్సడ్ కాస్ట్ ఇస్తున్నారు . భారతదేశంలో అన్ని ప్రాజెక్టుల కంటే ఈ రోజు షార్ట్‌కట్ చేసి ఇచ్చిన ప్రాజెక్టు, అతి చౌకగా ఇచ్చిన ప్రాజెక్టు మనదే అని తెలియజేస్తున్నాను . ధైర్యం ఉంటే ప్రూవ్ చేయండి . నేను సిద్ధంగా వున్నాను . రెండవ విషయం . నిన్న ఎన్‌టిపిసి గురించి మాట్లాడుతూ, మేము దూరదృష్టితో చేశాము కాబట్టి 1000 ఎంవి వచ్చింది . నిన్ననే 5 వందల ఎంవి సింక్రనైజ్ చేశాము . ఈ రోజు కేంద్రంతో ఏ ప్రాజెక్టు తెచ్చినా ఆ ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది . మీరు హంధూజాల కోసం విశాఖపట్టణంలో ప్రధామంత్రి ఫౌండేషన్ వేశారు . కాస్ట్ ఎక్కువ అనే ఉద్దేశ్యంతో ఆ ప్రాజెక్టును ఆపినప్పుడు దానిపై మేము నిర్ణయం తీసుకున్నాము . మరి ఆరోజు ఏ ఉద్దేశ్యంతో చేశారో తెలియదు గానీ మేము మీరు పోయిన తరువాత నెగోషియేట్ చేసి ఇవన్నీ తగ్గించే పరిస్థితికి వచ్చాము . ఈ రోజు ఒక విషయం మాట్లాడుతునారు . ఈ సంవత్సరం చూస్తే మేము తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్రంలో ఈ సమ్మర్‌లో కరంటు విషయంలో పంటలు ఎండిపోకుండా ఇచ్చాము .

ఉ.10.40

ప్రతి ఒక్క సంవత్సరమూ చూస్తే, అటు పేపర్లలో కాని, ఇటు ఇక్కడ ఎం.ఎల్.ఎ.లు కాని, రైతులంతా ఆత్మహతలు చేసుకుంటున్నారు, పంటలు ఎండిపోతున్నాయని ప్రతి రోజు ఈ అసెంబ్లీలో చర్చ జరుగుతుంటే, ఈ రోజు అది ఏమీ లేకుండా చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ఇది వాస్తవం అవునా కాదా అని అడుగుతున్నాను. ఈ రోజు ఢిల్లీలో ఒక మీటింగ్ పెట్టారు. కర్ణాటక రాష్ట్రంలో పవర్ లేదు, మన రాష్ట్రం నుంచి ఎ.పి.ఎస్.ఇ.బి. ని, జన్‌కోని, ఎన్.టి.పి.సి. ని అందరినీ పిలిపించి, కర్ణాటకలో 6 గంటలు కూడా కరెంట్ ఇవ్వలేకపోతున్నారు, మీరు కరెంట్ ఇస్తారా అని మనతో నెగోషియేట్ చేసే పరిస్థితిని ఈ రోజు మనం తేగలిగామని తెలియజేసుకుంటున్నాను.

పోయిన సంవత్సరం మనకు కరెంట్ లేక అవస్థలు పడ్డాము. మీరు వేరే చోట గురించి కాలిక్యులేట్ చేస్తున్నారు కాని ఎన్.టి.పి.సి. మనకు ఇచ్చింది రు.2.33 కు. ఏవైతే మనకు వచ్చిన ప్లాంట్స్ కాకుండా, ఈస్టర్న్ గ్రిడ్ దగ్గర కొంటే రు.2.33 ఛార్జ్ చేసారు. పోయిన సంవత్సరం మనకు కరెంట్ లేక చత్తీస్‌గడ్ దగ్గర కొనాలనుకుంటే, వారు రు.2.80 ఒక యూనిట్‌కు ఛార్జ్ చేసారు. ఈ రోజు వీరి ప్రవర్తన ఎట్లా వుందంటే, ఇవన్నీ క్యాన్సిల్ చేసెయ్యండి, రు.2.80, రు.3.50 పెట్టి వేరే రాష్ట్రాల నుంచి కొనుక్కో రమ్మని చెప్పే పరిస్థితి వుందంటే ఇది దురుద్దేశ్యం కాదా అని అడుగుతున్నాను. ఇది ఇప్పుడే కాదు, మీరు ఎన్నోసార్లు చెప్పారు, హౌజ్‌ను తప్పుదారి పట్టించి, ఈ హౌజ్‌లో మీ ఇష్ట ప్రకారం చేసి, హైజాక్ చేయడం కాదు. ఈ విషయంలో మేము ధైర్యంగా ప్రజల దగ్గరకు వెళతాము. రేపు ఏ ఎన్నికలు జరిగినా ప్రజలనే నిర్ణయించమని నేను చెబుతూ వుంటే, కాదు, మేము అసెంబ్లీని జరగనివ్వము, మాకు ఇదొక అలవాటు, మాకు మజిల్ పవర్ వుందని చెప్పే పరిస్థితి వుందంటే, నేను ఒకటే

చెప్పదలచుకున్నాను. మీ ★★[**] మంచిది కాదు, మీ దౌర్జన్యం మంచిది కాదు, ఆ పరిస్థితి రానీయవద్దండి, దయచేసి అందరమూ డెమాక్రసీలో ముందుకు పోదాము కాని, ఈ రకంగా చేయవద్దని మనవి చేసుకుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : స్పీకర్ మేడమ్, ముఖ్యమంత్రిగారు మేము సభను తప్పుదోవ పట్టిస్తున్నామని, అంతకు ముందరే, అంటే, 1993లోనే జి.వి.కె..తోను, స్పెక్ట్రమ్ తోను అగ్రిమెంట్స్ జరిగాయని అంటున్నారు. 'కాగ్' రిపోర్టును ఒకసారి చూసుకోమని మీద్వారా ఆయనను కోరుతున్నాను. The Project cost was also revised downward to Rs.816 Crores. అంటే, రు.860.00 కోట్ల నుంచి రు.816.00 కోట్లకు తగ్గించారు. ఇది వాస్తవమని నేను ఒప్పుకుంటాను. It would be observed from para 3(a)(3) above that the plant size of 400 MW capacity estimated at the cost of Rs.518 Crores in October, 1990 would now cost about Rs.816 Crores, downsizing to 216 MW.

SRI N.KIRAN KUMAR REDDY: I am on a Point of Order?

డా. ఎం.వి. మైసూరా రెడ్డి : ఇంత తప్పుడుగా, ముఖ్యమంత్రి అయి వుండి, ఈ రాష్ట్రానికి నిజాలు చెప్పవలసింది పోయి, సత్యదూరమైనవి చెబితే ఎట్లా? 400 మె.వా. ప్రాజక్ట్ రు.860.00 కోట్లు, 216 మె.వా., ప్రాజక్ట్ రు.816.00 కోట్లు అంటే, 200 మె.వా., రు.50.00 కోట్ల మేరకు తగ్గించి, ఏదో ఈ రాష్ట్రానికి ఒరగబెట్టానని చెప్పడం, మాత్రం న్యాయమో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. మేము చెప్పేది ఏమిటంటే, అవునయ్యా, కొన్ని విషయాలు ఇప్పుడు బయట పడ్డాయి. అవేమిటంటే, జి.వి.కె.. మేనేజ్‌మెంట్ కాని, స్పెక్ట్రమ్ మేనేజ్‌మెంట్ కాని, అప్పటి ప్రభుత్వాలైతేనేమి, ఇప్పటి ప్రభుత్వాలైతేనేమి, తప్పుదోవ పట్టించి, ఈ ప్రభుత్వాన్ని మోసం చేసి, ప్రజల మీద అదనపు భారం పడేటట్లు ప్రాజక్ట్ కాస్ట్ ఇచ్చాయి, ఆ ప్రాజక్ట్ కాస్ట్ లోంచి కోట్లాది రూపాయలు సైఫన్ అవుట్ చేసారని అగ్రిమెంట్స్‌తో సహా గత అసెంబ్లీలో అయితేనేమి, ఇప్పుడైతేనేమి చూపించడం జరిగింది. రు.200.00 కోట్ల ప్రాజక్ట్ కాస్ట్ అగ్రిమెంట్స్‌తో సహా రోల్స్ రాయిస్ కంపెనీ మేనేజ్‌మెంట్‌తో చేసుకున్న అగ్రిమెంట్స్‌ను అన్ని కాగితాలతో సహా చూపించాము. గతంలో వాటిని మంత్రిగారికి అందజేసాను, ఇప్పుడు కూడా అందచేస్తున్నాను.

ఇటువంటి దందాగిరీలు అన్నీ ఈ ప్రాజక్ట్స్‌లో జరిగాయి కాబట్టి ఇప్పుడు ఈ విషయంలో అన్నీ బయటకు వచ్చాయి కాబట్టి ఈ బయటకు వచ్చిన విషయాలను దృష్టిలో వుంచుకుని ప్రాజక్ట్ కాస్ట్ తగ్గించాలని అడుగుతున్నాము. ప్రాజక్ట్ కాస్ట్ తగ్గితే ఈ రోజు ఎ.పి.జి.పి.సి.ఎల్. వారు ప్రపోజల్స్ 1998 లోనే ఇచ్చారు. జి.వి.కె., స్పెక్ట్రమ్ మా కాలంలో మొదలు కాలేదు. అవి ఇప్పుడే మొదలయ్యాయి. ఈ 4, 5 మాసాలలో మొదలయ్యాయి. కాస్ట్ ఆఫ్ ది ప్రాజక్ట్‌ను పే చేసారు. రు.900.00 కోట్లు స్పెక్ట్రమ్‌కు, రు.900.00 కోట్లు జి.వి.కె.కు ఫిక్స్డ్ కాస్ట్ పే చేసారు. అంటే, కోట్లాది రూపాయలు వారికి అదనంగా పే చేయడమే. అందుకని ఎ.పి.జి.పి.సి.ఎల్ వారు సెకండ్ స్టేజ్ కోసం ఒక ప్రపోజల్ ఇచ్చారు. అందులో లెవెలైజ్డ్ టారిఫ్ 0.80 పైసలను చేసామని ఫిక్స్డ్ కాస్ట్ ఇచ్చారు. అంటే 0.74 పైసలు అవుతుంది. దానికి ఫ్యూయల్ కాస్ట్ కలుపుకుని, రాత్రి ఒంటిగంట వరకు కూర్చుని, ట్రాన్స్కో, ఎ.టి.ఆర్., ఎ.పి.ఇ.ఆర్.సి.కు ఇచ్చారు. అందులోంచి ఎన్ని మిలియన్ యూనిట్స్ కొంటున్నారు? ఎ.పి.జి.పి.సి.ఎల్ ప్రపోజల్ ప్రకారం 70 పైసలు తగ్గించి కాలిక్యులేట్ చేసినా, ఒక్కొక్క ప్రాజక్ట్‌కు ఎన్ని మిలియన్ యూనిట్స్ కొంటున్నారు? ఎంత రేటు డిఫరెన్స్ వుందని కాలిక్యులేట్ చేస్తే, దాదాపు రు.500.00 కోట్లు ఈ 4 ప్రాజక్ట్స్ మీద ఆదా అవుతుంది. అలాగే 'నేను 94 పైసలకే గౌతమీ ప్రాజక్ట్ దగ్గర తీసుకొచ్చామని' ఈ సభలోనే ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు.

** Expunged as ordered by the Chair

94 పైసల డిఫరెన్స్‌తో ఫిక్స్డ్ కాస్ట్ ఇక్కడ చూసుకున్నా రు.350.00 కోట్లు డిఫరెన్స్ వస్తుంది ఈ 4 ప్రాజెక్ట్స్ మీద. ఇది ఆదా అయినపుడు ప్రజల మీద భారం పడదు, ఛార్జెస్ పెంచవలసిన అవసరం లేదు. రెవ్యూ చేస్తారా అని మేము అడుగుతున్నాము, సలహా ఇస్తున్నాము. దానికి ముఖ్యమంత్రిగారు ఒక హౌజ్ లీడర్‌గా వుండి అంత బాధ పడవలసిన అవసరమేముంది, అంత ఉక్రోష పడవలసిన అవసరం ఏముంది, రౌడీలు అని అనవలసిన అవసరమేముంది? నిజంగా ఈ సభను హైజాక్ చేసింది మీరే. ఒక హౌజ్ లీడర్‌గా వుండి ఆ మాట వారు అన్నారు, అది ఖచ్చితంగా వారికే అన్వయించబడుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే, 146 పైసల నుంచి 136 పైసలకు, 136 పైసల నుంచి 131 పైసలకుతగ్గించడానికి మేము నెగోషియేట్ చేసామని అంటున్నారు. వారితో నెగోషియేట్ చేసే అధికారం వుంటేనే వారు చేసారని నేను అనుకుంటున్నాను. జెన్‌కో ప్రొడ్యూస్ చేస్తున్న కరెంట్ కాని, కేంద్ర విద్యుత్ సంస్థ చేస్తున్న ప్రొడక్షన్ కాని, వారు ఖరీదు చేయమన్న 1000 మిలియన్ యూనిట్లు మనం ఖరీదు చేయలేకపోవడంవల్ల వందలాది కోట్ల రూపాయలు ప్రైవేటు వారికి చెల్లించడం జరిగింది. కన్‌జూమ్ చేయకపోయినా, వారికి డబ్బులను ఇవ్వాల్సిందేనని ఎం.ఒ.యు.లో వుంది కాబట్టి చెల్లించాలని అంటున్నాము.

అది ఏమైనా వేదమా? దానిని మార్చడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు? 161 పైసల కంటె ఇంకా తక్కువ కాస్ట్‌కు వచ్చేటపుడు వారిని నియంత్రించడానికి మీకున్న ఇబ్బంది ఏమిటి? అన్ని పత్రికలూ వ్రాస్తున్నాయి, 'ప్రజల నెత్తిన పి.పి.ఎ.ల భారము' అని. మీది విజ్ఞతతో వుండే ప్రభుత్వమని అంటున్నారు. శాస్త్రీయమైన పద్ధతులలో గ్యాస్‌ను ఇమీడియట్‌గా అవసరమైన వారికి ఇవ్వండి. అది కాకుండా వేరే ఎవరికో ఇచ్చామని అంటున్నారు. ఎవరైతే పవర్ ప్రొడ్యూస్ చేస్తున్నారో, దానిని రెగ్యులరైజ్ చేయడానికి కూడా ప్రయత్నం చేయండి.

చివరగా నేను ఒకటి చెప్పదలచుకున్నాను, మీరు ఇటు వైపు వున్నపుడు మనమందరమూ కలసి అటువైపు వున్న వారిని ఇంత కంటే ఎక్కువే అన్నాము. అది కూడా ★★ ఇప్పుడు కూడా దీనిని మార్చడానికి అవకాశం వుంది. ఇదేమీ వేదం కాదు. కేంద్ర విద్యుత్ సంస్థ నుంచి కొనుగోలు చేయండి. అప్పుడు మీ శీలాన్ని ఎవయా శంకించరు. ఇప్పుడు మీ శీలాన్ని శంకిస్తుంటే, ప్రజలు ఆందోళన పడుతునర్నారంటే, లేదు, లేదు, వారు ఆనందపడుతున్నారంటే ఎట్లా?
ఉ.10.50

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్...

మేడమ్ స్పీకర్ః మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు)ః ★★ అన్న పదం పార్లమెంటరీ వర్డ్‌అని రూలింగ్ ఇవ్వండి. లేదా అది అన్‌పార్లమెంటరీనా అనేది తమ ద్వారా రూలింగ్ కావాలి. సోదట్ వీకెన్ యూజ్ ఇట్ ఇన్ ఫ్యూచర్.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ః ఐవిల్ వెరిఫై. ఎవరూ యూజ్ చేయకూడదు. జనరలీ యూజ్ చేయకూడదు. ఏదయినా అన్‌పార్లమెంటరీ అన్నప్పుడు, ఆ పదాలు యూజ్ చేయకుండా ఉంటే బాగుంటుంది. నేను చాలా సార్లు ఎక్స్‌పంజ్ చేశాను. నేను వెరిఫై చేస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఇంతకుముందు ఇదే హౌజ్‌లో చాలా సార్లు డిస్‌కషన్‌కి వచ్చింది. ఏపిజిసిఎల్ ఈజ్ నాట్ ఎ పిపిఏ. అదే విధంగా ఐపిపి ప్రాజెక్ట్స్ కాదు. కొంత మంది ఎవరయితే పవర్ కావాలంటున్నారో వారంతా జాయిన్‌అయి దీనిని పెట్టుకోవడం జరిగింది. దానిలో కూడా కొంత హిస్టారికల్‌గా చూస్తే ఎవరయితే అంతా ఉన్నారో వారు వేరే వారికి సప్లయి చేసే మిషనరి వారికి ఇవ్వకుండా వారు వద్దు అన్నప్పుడు ఆ మిషనరి ఇవ్వడం ఆ విధంగా కొన్ని కన్‌స్ట్రక్షన్స్ వెంటనే చేసుకోగలిగారు. అంతేకాకుండా, ఏపిజిసిఎల్‌కి ఇవ్వాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారంగా మనం పిపిఐ ఇవ్వలేము అన్నప్పుడు, ఇదే హౌజ్‌లోడిస్‌కస్ చేసినప్పుడు చాలా చర్చించి వారు కూడా ఇందులోఐపిపి రూట్‌కి రావాలితప్ప ఇందులో నేరుగా ఇవ్వలేమని చర్చించుకున్నాము. ఆ విధంగా కాంపిటీటివ్ బిడ్డింగ్‌లో వస్తేతప్ప ఎవరికీ మనం ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే మన షార్ట్ జస్టేషన్ ప్రాజెక్ట్ వచ్చినప్పుడు ఆ రోజు కూడా నెఫ్తా క్రింద పోవాలని అన్నాము. నెఫ్తా లేదు, బాగా ఆలస్యం అయింది. మనకు అదృష్టవశాత్తు గ్యాస్ వచ్చింది. ఆ గ్యాస్‌తో బేస్ చేసుకొని ఫిక్స్‌డ్ కాస్ట్ తగ్గిస్తే యూనిఫార్మ్‌గాపెట్టి 96 పైసలకు ఎవరు వస్తారో వారికి ఇస్తామన్నాము. 96 పైసలు పెట్టాము. ఈరెండు ప్రాజెక్ట్స్ కూడా ఎప్పుడో కాంగ్రెస్ హయాంలో ఒప్పుకున్నవి. లాంకో ఆ మధ్య వీరందరికన్నా ముందు ప్రొడక్షన్‌కి వెళ్లడం జరిగింది.

అంతేకాదు, నిన్న నేను మినిస్టర్‌తో మాట్లాడినప్పుడు కూడా చాలా స్పష్టంగా చెప్పాను. ప్రపంచం మొత్తం చూస్తే చైనాలో అయితే స్టాండర్‌డైజేషన్ ఉంది. 100 మె.వా, 250 మె.వా, 500 మె.వా, 1,000 మె.వా ఈ విధంగా ఇవన్నీ ఆలోచిస్తే, మన దగ్గర 255 మె.వా, 464 మె.వా, 370 మె.వా,216 మె.వా. ఈ విధంగా విపరీతంగా పెట్టమన్నారు. స్టాండర్‌డైజేషన్ లేనందువల్ల ధర కూడా వారి ఇష్ట ప్రకారంగా కోట్ చేస్తున్నారు. హీట్‌రేట్‌అని ప్రాబ్లమ్ వస్తోంది. ఆక్సిలరీస్‌కి ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. Why can't we make standardisation in the country? ఏదయినా ఆడ్ చేసుకోవాలంటే 350 మె.వా కావాలంటే 250 ప్లస్ 150 మె.వా., 750 మె.వా కావాలంటే 500 మె.వా ప్లస్ 250 మె.వా. హీట్ రేట్ ఇవన్నీ మనకు అనవసరం. ఫిక్స్‌డ్ రేట్, వేర్యబుల్ కాస్ట్. ఫిక్స్‌డ్ రేట్ వచ్చియూనిట్‌కి ఎంత అవుతుందనేది వర్కవుట్ చేద్దాము.వేర్యబుల్ కాస్ట్ ఫ్యూయల్ ఉంది.

నాఫ్తాకానీ, గ్యాస్‌కానీ, ఎల్ అండ్ టీకాని ఇవన్నీ వర్కవుట్ చేద్దామని చాలా స్పష్టంగా చెప్పాము. ఆయన దీనికి ఒప్పుకున్నారు. ఆ విధంగా చేస్తున్నాము. ఇవి తేగలిగితే రు.5 కోటు ఇచ్చారా, రు.4 కోట్లు ఇచ్చారా, రు.3 కోట్లు ఇచ్చారా ఇదంతా మనకు అనవసరం. యూనిట్ ఎంత అడుగుదాము, ఎవరు తక్కువిస్తే, ఎంత సమర్థవంతంగా చేసుకుంటే అంత సమర్థవంతంగా వారికి కోట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఎన్ని సంవత్సరాలు రిపేరు చేసుకుంటే చేసుకుంటారు. ఈనాడు ఇక్కడ వచ్చింది చాలావరకు మనం ఆలోచిస్తే గ్యాస్ అలొకేషన్ గురించి నర్సింహయ్యగారు చెప్పారు. నేను చాలావరకూ చెప్పాను. ఏ ప్రాజెక్ట్స్ అయితే ఈనాడు రాష్ట్రంలో ఆన్‌గోయింగ్ ఉన్నాయో, వారికే గ్యాస్ ఇస్తున్నాము. గ్యాస్ అంతా వీరికే ఇస్తున్నాము. రాబోయేది కూడా ఎవరు ముందుకు వస్తారో వారికే ఇస్తాము. ఎవరయినా రాబోయేది రిజర్వ్ చేసుకుంటే ఇచ్చే పరిస్థితి లేదు. టైమ్ టు టైమ్ రీఅలొకెట్ చేస్తున్నాము. ఈ రోజు లాంకో తక్కువ ఇచ్చారు. మొన్న వరకూ వారికి ఇవ్వమన్నాము. బిఎస్ఇఎస్ ఈ రోజు ఆన్‌గోయింగ్ ఉంది. వారికి ఇవ్వమంటున్నాము. రేపు ఇంకొక ప్రాజెక్ట్ వస్తుంది. దానికీ ఇస్తున్నాము. రేపు ఫిక్స్‌అయ్యే కాస్ట్ ఎంత ఉంటే అంత వీరికి ఇస్తున్నాముతప్ప వేరే వారికి కాదని చెప్పడం జరుగుతుంది.

ఈ విధంగా కొన్ని చేసినప్పుడు ఇంతకుముందు ఒక ఉదాహరణ చెప్పాను. ఈనాడు మనం 5 సంవత్సరాల నుండి ఒక ప్రాజెక్ట్‌ను నడుపుతున్నప్పుడు పిపిఏ ఇవన్నీ ఏవయితే కంక్లూడ్ చేసామో ఆ రోజు అది తగ్గించాము. ఆ రోజూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకున్నది. అప్పటి పిపిఏకన్నా ఈనాడు మనం పిపిఏ తగ్గించి ముందుక పోయాము. అదే పోయిన సంవత్సరం చూస్తే నేను ఇంతకుముందే చెప్పాను. రు.2.80 పై. పెట్టి కరెంటు కొన్నాము. మనకు అవసరం ఉంది కాబట్టి ఛత్తీస్‌గఢ్‌వారు రు.2.80 పై. ఇస్తేనే ఇస్తామన్నారు, తీసుకున్నాము. పంటలను కాపాడుకోవడం కోసం రు.2.80 పై. పెట్టి కొన్నాము. ఎన్‌టిపి ఈస్టర్న్ రీజియన్ నుండి రు.2.33 పై. పెట్టి మనం కొన్నామని చెబుతున్నాను. ఈ రోజు కాగ్ రిపోర్ట్ గురించి చెప్పారు. దానికి ఒక ప్రొసీజర్ ఉంది. పబ్లిక్ అండర్‌టేకింగ్ ఉంది, వారు ఎగ్జామిన్ చేస్తున్నారు. అవన్నీ ప్రభుత్వానికి వస్తాయి. ఆ విధంగా మనం ఆలోచించుకుని ఏమి చేయాలో చేస్తాము.

డా.యం.వి. మైసూరారెడ్డిః అప్పుడు కాగ్ రిపోర్ట్‌లో మెన్షన్ చేశారు. 400 మె.వా. ప్రాజెక్ట్‌కి రు.860 కోట్లు. వారు మళ్లీ రీఇన్‌స్టేట్ చేసినప్పుడు 200 మె.వాకు రు.816 కోట్లు అంటే రు.60 కోట్లు తగ్గించి 200 మె.వా. తగ్గించారు. అంటే ఎంత మార్పో చూడండి. కాంగ్రెస్ హయాంలో చేసుకుంటున్నారు, చేసుకుంటున్నారంటే ఎలా? కాగ్ రిపోర్ట్‌లు పోతాయి. కాగ్ రికార్డ్‌లో మెన్షన్ చేశారు. కావాలంటే చూడమనండి. ఉదాహరణచెప్పాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను మళ్లీ ఒకసారి వెరిఫై చేసుకుంటాను. నాకు వచ్చిన సమాచారం ప్రకారం, నాకు ఎస్టిమేట్ రేట్ ఇచ్చారు. Depending upon the availability of the gas, the tariff will be fixed as per the orders of C.E.A. Because of limitations in gas availability, the capacity for G.V.K. Ltd., was decided for 216 MWs with PEC cost of Rs.816 crores. As per the original proposal, G.V.K. Ltd., has to set up 400 MWs., with PEC cost of Rs.400 crores. This is only a proforma estimate but not the price fixed by the competent authority like C.E.A. వారు రెఫర్ చేసింది కూడా ప్రపోజల్. G.V.K. Ltd., proposed for 400 MWs. అంతకు కొన్నారుతప్ప సిఇఏ ఫైనలైజ్ చేశారని చెప్పలేదు. ఇవన్నీ ఉన్నాయి.

అల్టిమేట్‌గా ఒకటే కోరుతున్నాను. ఈనాడు వీరు చెప్పినట్లు నాలుగైదు సంవత్సరాల వరకూ రన్ అయిన ప్రాజెక్ట్‌ని ఈనాడు క్యాన్సిల్ చేశామని అంటున్నారు. ఎండ్రాన్ ఈనాడు నిగోషియేట్ చేయమంటున్నారు. ఎండ్రాన్ రు.1.85 పై., అది కాకుండా నాఫ్తా ఈ రెండూ కలిపితే రు.4, రు.5 అయింది. అదీకాకుండా ఆ యూనిట్ డీఫంక్ట్ అయింది. దాని మీద ఇప్పుడు రివైవ్ చేసి వేరేవారు ఎవరు కొనాలో రీసేల్‌కి పెట్టే పరిస్థితికి వచ్చారు. ఆ సంధర్భంలోఅక్కడ డిసీషన్ తీసుకున్నారు. ఈనాడు మన ప్రభుత్వమేకాకుండా వేరే ప్రభుత్వాలుఅంటే తమిళనాడు, కర్ణాటకలో కూడా ఒప్పుకున్నారు. అన్నీ స్టడీ చేస్తాము. ఇదే విధంగా అంతా కృషి చేస్తేమనం కూడా చేయడానికి అబ్జక్షన్ లేదు. క్రెడిబిలిటి పోయే విధంగా కావాలని చేస్తున్నామని అంటే, అది రేపు ఇన్వెస్టార్స్‌పర్‌సెప్షన్స్‌లోకానీ, ఓవరాల్‌గాకానీ వస్తుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుంటున్నాము. ఒక విషయం స్పష్టం చేస్తాను. ఏ డిసీషన్ అయినా ఈప్రభుత్వం చాలా ట్రాన్స్‌పరెంట్‌గా వ్యవ హరిస్తుంది. ప్రజల కోసం చేస్తున్నాము, ప్రజల అవసరాలుదృష్టిలోపెట్టుకొని చేస్తున్నాముతప్ప మరొకటి కాదు. వారు చెప్పాలని చెప్పారు. చాలాసార్లు చెప్పారు. మేము అన్ని విధాలా పరిశీలించాము. ఈనాడు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇంత తక్కువ రేటుకి ప్రాజెక్ట్ వచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. లేనిపోనివి కంపేర్ చేసి చెప్పడం కరెక్ట్ కాదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః పిల్లి కళ్లుమూసుకొని పాలు తాగుతూ నన్ను ఎవరూ చూడలేదని అనుకుంటుంది. అల్టిమేట్‌గా The proof of fooding is eating. మన రాష్ట్రంలో వినియోగదారులకు తక్కువ రేటుకు కరెంటు దొరుకుతుందా?
ఉ. 11.00

మిగిలిన రాష్ట్రాల్లో తక్కువ రేటుకి వినియోగదార్లకు కరెంటు అవేలబుల్‌గా ఉందా? చెప్పండి. ముఖ్యమంత్రి గారి ఆవేశపూరిత ప్రసంగాలతో సమస్య తీరదు. ఆయన మమ్మల్ని ★★అంటే సమస్య తీరదు. చాలాసార్లు మేము రెండు చేతులు జోడించి రాష్ట్ర ప్రజల కోసం మేము ఈ సభలో అడుగుతున్నాము. ఆయన (సి.ఎమ్.) వేలు చూపిస్తూ బెదిరిస్తుంటే రాష్ట్ర ప్రజలందరూ టీవీల్లో చూస్తున్నారు. ఆయన ★★ మేము ★★ మేము చేతులు జోడించి ఆయ్యా, అమ్మా, అక్క, అని అడుగుతున్నాము. గడచిన ఆరు సంవత్సరాల్లో నాలుగు పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారు. రాష్ట్ర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మళ్లీ వచ్చే ఏప్రియల్ ఒకటవ తేదీనుండి పెంచడానికి తయారౌతున్నారు. మీరు ఐ.పి.పి.లకు వందల కోట్ల రూపాయలను దోచి పెడుతున్నారు. రేట్లు పెంచకుండా ఉండడానికి గల మార్గాలు చెపుతున్నాము. ఐ.పి.పి. వారు గడచిన నాలుగైదు సంవత్సరాల నుంచి కరెంటు సప్లయి చేస్తున్నారు. ఈరోజు వారికి సంబంధించిన రేట్లును రీనెగోషియేట్ చేయమంటే అది వీలుండదని సి.ఎమ్. గారు అంటున్నారు. వారితో ప్రభుత్వం ఏర్పాటు చేసుకొన్న అగ్రిమెంట్ కారణం మోసమైతే, వారు మోసపూరితమైన లెక్కలు ప్రభుత్వానికి చూపించి అగ్రిమెంట్ చేసుకొన్న వాళ్లయితే, ఆ మోసాన్ని, ఇంత మోసం చేశారని చెప్పడం తప్పు ఔతుందా? మీరు చేస్తున్న మోసాల వల్ల గడచిన నాలుగైదు సంవత్సరాలుగా కనీసం 9వందల కోట్ల రూపాయలు పైగా ఇచ్చామని, రీ నెగోషియేట్ చేయడమే కాదు, ఫ్యూచర్ రేట్లు తగ్గించడమే కాదు, గడచిన నాలుగైదు సంవత్సరాలుగా వారికి ఇచ్చిన వెయ్యి కోట్ల రూపాయాలను వారి దగ్గర నుండి వసూలు చేయాల్సిన అవసరం ఉంది. రికవరీ చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా దేశంలో లేని విధంగా రెండువేల కోట్ల రూపాయలను ఎలక్ట్రిసిటీకి సబ్సిడీగా ఇస్తున్నామని అంటున్నారు. అది మా గొప్ప అని అంటున్నారు. అది గొప్ప కాదు. మీ చేతకాని తనం, అసమర్ధత, మీ అవినీతి అని తెలియజేస్తున్నాను. మీ అవినీతి వల్ల వందల కోట్ల రూపాయాలు ఐ.పి.పి. లకు దోచి పెట్టి ప్రభుత్వ ధనాన్ని సబ్సిడీగా ఎలక్ట్రిసిటీ బోర్డుకిచ్చి, మళ్లి రైతులపైన, వినియోగదార్ల పైన ఛార్జీల భారం మోపి వారి నడ్డి విరుస్తున్నారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ విద్యుత్ ఛార్జీలను పెంచడానికి ఒప్పుకోవడం లేదు. వారు ఎట్టి పరిస్థితుల్లోనూ భరించలేమని అంటున్నారు. ప్రజల బాధలను, ఇబ్బందులను చూడండి. నేడు ఖచ్చితంగా రేట్లు పెంచుతామని నిర్లజ్జగా, నిస్సిగ్గుగా చెపుతుంటే రాష్ట్ర ప్రజల తరఫున మేము మాట్లాడాల్సినఅవసరం లేదా ? మాకు 43శాతం మంది ఓట్లు వేస్తే, వారికి సంబంధించిన ఆలోచన విధానాన్ని ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాము. అయ్యా, అమ్మా, అక్క, రేట్లు పెంచవద్దు మహా ప్రభో అని అడిగితే తప్పా? మేము ఆ మాటలు చెపితే మమ్మల్ని రౌడీలంటే ఎట్లా ? రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. దయచేసి మీరు వారితో రీ నెగోషియేట్ చేయండి. వీరి ఐ.పి.పి. లకు సంబంధించిన అగ్రిమెంట్లను రీ నెగోషియేట్ చేసి, APGPCL కి సంబంధించిన rates standard గా తీసుకొనే విధంగా బెంచ్ మార్క్ గా తీసుకొని గడచిన నాలుగైదు సంవత్సరాలుగా ఇచ్చిన వెయ్యి కోట్ల రూపాయలను వెనక్కి వసూలు చేసుకొని ప్రతి సంవత్సరాలుగైదు వందల కోట్ల రూపాయల వరకు తగ్గించే ఏర్పాటు చేస్తే రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, పవరన్నది ముఖ్యం కాబట్టి జనరేట్ చేస్తున్నామని ఇంతకు ముందే చెప్పాను. ఇటీవల కాలంలో అడ్వాన్స్‌డ్ ప్లానింగ్స్‌ని చేసుకోని, ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. పది సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్రములో విద్యుత్ కొరత ఉంది. మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం ఆంధ్ర రాష్ట్రములో పవర్‌ని సర్‌ప్లస్‌కి తీసుకువచ్చాము. ఇది తెలుగుదేశం పార్టీ సాధించిన మొదటి విజయమని తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ వారి హయాంలో విద్యుత్ లేక నానా అవస్థలు పడుతుంటే, నేడు దాన్ని సర్‌ప్లస్‌కి తీసుకువచ్చాము. పోయిన సంవత్సరం వేరే రాష్ట్రాల నుండి రూ.2.33 లకు పవర్ కొన్నాము. ఎన్.టి.పి.సి. నుండి రూ.2.80 పైసలకు కొన్నాము. నేడు స్పెక్ట్రమ్ గానీ, జివికె గానీ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వచ్చినవి కాదు. కాంగ్రెస్ హయాంలో వారే ఇస్తే దానిని తగ్గించాము. వీరు ఎన్‌రాన్ తో కంపేర్ చేస్తున్నారు. దానిని గవర్నమెంట్ క్యాన్సిల్ చేసింది. ఎంత డబ్బు కాంపెన్సేషన్‌గా పే చేయాల్సి వస్తుందో, అది కోర్టులో తేలినతరువాత నిర్ణయించబడుతుంది. ఆ రోజు ఒక గవర్నమెంట్ అగ్రిమెంట్ చేసుకొంది. మరో గవర్నమెంట్ వచ్చి క్యాన్సిల్ చేసింది.

కాంపెన్సేషన్ ఏ విధంగా చెల్లించాలన్న దానిపై లిటిగేషన్ ఉంది. ఈ రోజు మేము చేసిన నిర్ణయం కాదు. వారు అనాలోచితంగా కక్కుర్తి పడి నిర్ణయం తీసుకొన్నారు. ఆ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వం బాధ పడే పరిస్థితి వస్తున్నది.

(అంతరాయం )

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- కక్కుర్తి పడింది మీరు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఆ రోజు మీ ప్రభుత్వం ఉండగా 2500 కోట్ల రూపాయాలతో శ్రీశైలంలో రివర్సబుల్ పంపు పెట్టి పవర్ తెస్తామని చెప్పి OECF దగ్గర అప్పు తెచ్చారు. అసెంబ్లీలోని అపోజిషన్ పార్టీ ఫ్లోర్ లీడర్స్‌తో గత సంవత్సరం శాసనసభలో నేను ఒక కమిటి వేశాను. వారు క్షుణ్ణంగా స్టడీ చేశారు. ఒక యూనిట్ జనరేట్ చేయాలంటే రూ.1.33ని దానికి ఉపయోగించాలి. శ్రీశైలం నుండి నీళ్ల క్రిందకు పోతున్నాయి. నీటిని పైకి తెచ్చి మళ్లీ పవర్ తీయడానికి దాన్ని తెచ్చింది. దీనికి గాను మీ ప్రభుత్వం 2500కోట్ల రూపాయాలతో ప్రాజక్టు ప్రారంభించింది. దీన్ని మధ్యలోనే క్యాన్సిల్ చేయాలని అనుకొంటే, ఎటూ రూ.1500 కోట్ల ఖర్చు చేశాం కాబట్టే దాన్ని మోసే పరిస్థితికి వచ్చాము. అంతేకానీ మా ప్రభుత్వం చేయడం కాదని తెలియజేస్తున్నాను. అది మీ కాంగ్రెస్ హయాంలోనే జరిగింది. మీ ప్రభుత్వం పని ప్రారంభిస్తే దాన్ని మేము కంటిన్యూ చేశాము. మీరు ఎమ్.ఎల్.ఏ.లు గా లేరు. హౌజ్ కమిటి వేసిన తరువాత, మళ్లీ అన్ని ఆలోచించి ఫైనల్ చేశాము. డబ్బు ఖర్చు చేశాము కాబట్టి, మధ్యలో వెనక్కి పోవడం మంచిదికాదన్న ఉద్దేశ్యముతో ఆ ప్రాజక్టుని పూర్తి చేశామని తెలియజేస్తున్నాను. ఇప్పటికి రెండు యూనిట్లు అయ్యాయి. మిగిలినవి వస్తున్నాయి. దానికి మూడు రూపాయల నుండి నాలుగైదు రూపాయల వరకు యూనిట్‌కి ఖర్చు అయ్యే పరిస్థితి వస్తున్నది. ఈ ఉద్దేశ్యముతో మేము చేశాము. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. తగ్గించాలనే అనుకొంటున్నాము. తగ్గించాలంటే ఎట్లా వెళ్లాలో ఆలోచించాలి. ఉన్నపళంగా క్యాన్సిల్ చేసే పరిస్థితుల్లో లేము. రాష్ట్ర ప్రభుత్వ క్రెడిబిలిటీ ఆలోచించుకోవాలి. మీరు ఏ రైతే ఒప్పుకొన్నారో దాన్ని తగ్గించడం వల్ల కొన్ని వేల కోట్ల రూపాయలను తగ్గించగలిగాము. ఆ విధంగా కోట్లాది రూపాయలను తగ్గించడమే కాకుండా, రాష్ట్రములో కరెంటు ఇస్తున్నాము. ఎఫిషియన్సీని పెంచాము. ఇంకా ముందుకెళ్లాలని అనుకొంటున్నాము. 5 సంవత్సరాల్లో మూడు పర్యాయాలు కరెంటు ఛార్జీలు పెంచిన మీరు ఈ రోజు మాకు నీతులుచెపుతున్నారా? రెండున్నర సంవత్సరాలకు గాను ఒకసారి పెంచాము. ఒకసారి తగ్గించాము. ఈ విధంగా ముందుకు పోతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం వినియోగదార్ల కోసం ముందుకు పోతోంది. పేద వారి కోసం పనిచేస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొనే ఎక్కడెక్కడ వీలైతే అది తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. నిన్న ఎన్.టి.పి.సి. థౌజెండ్ మెగావాట్లు ఇస్తే, మరో 500 మెగావాట్లు ఇవ్వ గల్గితే బాగుంటుంది. వారితో చేయమని కోరాము. ఆ విధంగా ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్, జనరేషన్ ప్రభుత్వ కంపెనీలు ఏవిధంగానైనా సిద్ధంగా ఉన్నాయని తెలియజేస్తున్నాను. ఆ విధంగా ముందుకు వెళుతున్నామే తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. రాజకీయాలు చేయడం మానండి. ప్రజల కోసం పనిచేద్దాము. ప్రతిసారీ వారు చెప్పిన విషయాలనే చెపుతున్నారు. మేము మంచి పాయింట్ ఉంటే వాటిని తీసుకొని చేస్తున్నాము. మీరు రాజకీయాలు మాట్లాడితే దానికి సమాధానం లేదని తెలియజేస్తున్నాను. ఈ సమస్యకి ఇక్కడే ఫుల్‌స్టాప్ పెట్టి ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.11.10

మేడమ్ స్పీకర్ ః- రాజశేఖర రెడ్డి గారూ, నేను అవకాశం యిచ్చాను. ఇది ఫస్ట్ క్వశ్చన్. ఇంతసేపు టైం యివ్వడం జరిగింది. టైము లిమిట్ అక్కర లేదా? ఎలాగండీ ? వారు చెప్పాలి. మీరు అడగాలి, వారు చెప్పాలి, మీరు మళ్లీ అడగాలి, ఇలా అయితే ఎలాగండీ . ఎంత సేపూ ఇదే చర్చించు కుందామా?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః- అధ్యక్షా, సత్యదూరమైన విషయాలు ముఖ్య మంత్రి గారు చెప్పారు.

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, నా ఆరోగ్యం ఫరవాలేదు. (ప్రతిపక్షం వారిని ఉద్దేశించి) ముందు మీ ఆరోగ్యం మీ పార్టీ, మీ రాజకీయ పార్టీ ఆరోగ్యం చూసుకోండి . అధ్యక్షా, వారు క్లియర్ కట్‌గా ఈ హౌస్‌ను ప్రక్కదోవ పట్టించడమే కాకుండా , ఇదివరలో గత శాసన సభలో కూడా ఈ సబ్జెక్ట్‌ను జనార్దన రెడ్డిగారు ఫ్లోర్ లీడర్‌గా వుండగా పదేపదే దీనిని డిస్కస్ చేయడం జరిగింది. ఈ హౌస్‌లో కూడా, అంటే ఈ 11 వ శాసన సభలో కూడా దీనిని గురించి డిస్కషన్ చేయడం జరిగింది . దానికి స్పష్టమయిన ఆన్సర్ యివ్వడం జరిగింది. డీటేల్డ్ డిస్కషను కావాలనుకుంటే వేరే రూపంలో వచ్చి షార్ట్ డిస్కషన్ పెట్టి డిస్కస్ చేయవచ్చు. రేపు బడ్జెట్ వుంది, లేకపోతే డిమాండు వుంది. ఇప్పుడు క్వశ్చన్ రూపంలో వచ్చి ఇతర క్వశ్చన్స్ రాకుండా కేవలం మోకాలడ్డు పెట్టడమే వారి ధ్యేయంలా వుంది.

మరి ఈ నాడు ఒకసారి మనం ఆలోచించినట్లయితే కాగ్ రిపోర్ట్‌ను మైసూరా రెడ్డి గారు చదివారు. Does he not know the difference between proforma estimate and technocrat estimate? లైన్ ఎస్టిమేట్‌కు, ఎస్టిమేట్ టెక్నో కన్సల్టెన్సీ ఎస్టిమేట్‌కి తేడా తెలియదా? 400 మెగా వాట్స్ కు రూ . 865 కోట్లు అని చదివారు. Is it feasible? ఈనాడు టిసిఎస్ ఎస్టిమేట్స్ క్లియర్ కట్‌గా , 200 మెగా వాట్స్ రూ. 816 కోట్లు అంటే, 400 మెగావాట్స్ రూ. 865 కోట్లు అని అన్నారు. ఇప్పుడు 200 మెగా వాట్స్‌కు రూ. 816 కోట్లు మీరు ఒప్పుకున్నారు, మీరు తగ్గించిందేమిటని వారు ప్రశ్నించారు. రికార్డ్స్ చూడండి. వారు హౌస్‌ను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఇదే కాకుండా ఎపిజిపిసిఎల్ అని పదేపదే వాదిస్తున్నారు. What is APGPCL? ఐపిపి ప్రాజెక్ట్‌కి, ఎపిజిపిసిఎల్‌కు తేడా తెలియదా? వాళ్లకు తేడా తెలుసు. ఈ రోజు ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులన్నీ కూడా ఓపెన్ కాంపిటీషన్ బిడ్డింగ్ ద్వారా ఫైనలైజ్ అయ్యాయి. అయినా కూడా మనకు గ్యాస్ వచ్చింది అని 94 పైసలకు ఒప్పుకుంటూనే మేము యిస్తున్నామని బెంచ్ మార్క్ చేసి 96 పైసలకు **we did not budge an inch.** ఎవరయితే దానికి ఫిక్స్‌డ్ కాస్ట్‌కి తగ్గించాలని అంగీకరించారో వారికి ఫైనలైజ్ చేయడం జరిగింది. ఇందాక ముఖ్య మంత్రి గారు చెప్పారు. హిందుజా వారు ఒప్పందం కుదిరినాక కూడా ఈ రోజు ఫిక్స్‌డ్ కాస్ట్ ఎక్కువగా వుంది. ఇది గిట్టుబాటు కాదు. ప్రజల మీద రైతుల మీద భారం పడుతుందన్న ఉద్దేశ్యంతో వీళ్లలా మొసలి కన్నీరు కార్చలేదు. దొడ్డిదోవన కిక్ బ్యాక్ ఒప్పందాలు కుదుర్చుకుని ఇష్టం వచ్చినట్లు హైజాక్ చేసి ప్రజలను ఇబ్బందులలో పెట్టలేదు. ప్రజల ముందుకు వచ్చి మొసలి క న్నీరు కార్చలేదు. అమ్మా, అక్కా అని చెప్పి బ్రతిమాలలేదు. రైతులకు ఉపయోగ పడే విధంగా, రైతులకు ఎఫెక్టివ్‌గా, కాస్ట్ ఎఫెక్టివ్‌గా భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకు, తక్కువ టారిఫ్‌కు ఈనాడు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరిగింది.

గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ మీరు కరెంటు చార్జీలు పెంచబోతున్నారన్నారు. ఒక రెగ్యులేటరీ కమిషన్ వ్యవస్థను మనం రూపొందించుకున్నాము. అందుకనే ప్రధాన మంత్రి ముఖ్య మంత్రులను పిలిచి సమావేశంలో స్పష్టంగా చెప్పారు. అయ్యా , మేము మధ్య ప్రదేశ్‌లో ఈనాడు పవర్ రిఫార్మ్స్ కావాలని మేము కోరుతున్నాము. మా మిత్రులు రాజశేఖర రెడ్డి గారు అపోజ్ చేస్తున్నారు. మీ మధ్య ప్రదేశ్‌లో బిజెపి అపోజ్ చేస్తున్నది. యూనిఫామిటీ కావాలంటే , ఫ్లోర్ లీడర్స్‌నీ, పార్టీ లీడర్స్‌నీ పిలవండి. ఈ నాడు ఒక రాష్ట్రానికి ఒక విధానం, మరొక రాష్ట్రానికి వేరే విధానం వుండటం మంచిది కాదని, ఈ రాజకీయ పార్టీలను పిలిచి ఇలా ఉండటం మంచిది కాదని, ప్రత్యేకంగా మన రాష్ట్రం పేరును ఎత్తి ఒక తీర్మానం చేయడం జరిగింది. ఈ విధమైన ద్వంద్వ విధానం, ద్వంద్వ వైఖరి ఎంతవరకు సమంజసమని నేను అడుగుతున్నాను. ఒకసారి ఆలోచించండి.

ఈ రోజు ముఖ్య మంత్రి గారు, పవర్ మినిష్టరు గారు మాట్లాడుతూ , ప్రక్క రాష్ట్రాలలో వున్న ఫిక్స్డ్ రేట్స్ ఏమిటి? మన రాష్ట్రంలో వున్న రేట్స్ ఏమిటి ఒక సారి ఆలోచించమన్నారు. ఈ నాడు కాంగ్రెసు పార్టీ పరిపాలిస్తున్న కర్ణాటక రాష్ట్రంలో రెట్టింపు ఫిక్స్డ్ కాస్ట్ వుందనీ, ఆంధ్ర ప్రదేశ్ కన్నా ఎక్కువ వుంది అన్నారు. అదీ కాకుండా వారు ఏదో తప్పుడు సమాచారం యిచ్చారని, ఇప్పుడు కాగ్ రిపోర్ట్లో బయటపడింది, మీరు పునర్ పరిశీలన చేస్తారా, లేక పోతే క్యాన్సిల్ చేస్తారాని అడిగారు. క్యాన్సిల్ చేయగలిగినది స్పష్టంగా క్యాన్సిల్ చేయడం జరిగింది. హిందుజాకు ఒక్క అంగుళం కూడా ముందుకు వేయకుండా we did not agree to Hindujas. We said no. ఈవేళ జివికె ఎక్స్పాన్షన్ చూడండి, స్పెక్ట్రాం ఎక్స్పాన్షన్ చూడండి ఫిక్స్డ్ కాస్ట్ ఏ విధంగా చేశారో? మీరు గతంలో చేసిన నేరానికి మేము ఈనాడు దానిని క్యాన్సిల్ చేయవలసి వస్తే 5 సంవత్సరాలుగా అది జనరేట్ చేస్తుంది. ఈ రోజు భారం రాష్ట్రం ప్రభుత్వం మీద పడుతుంది . అలాగే ఈ నాడు ప్రక్క రాష్ట్రాల నుంచి విద్యుచ్ఛక్తి ని మనం కొనుగోలు చేసిన దానికన్నా ,మనం ఉత్పత్తి చేసినట్లయితే తక్కువ ధరకు ఉత్పత్తి చేయగలుగుతాం అన్న ఉద్దేశ్యంతో , నెగోషియేట్ చేసి ఈ రోజు తగ్గించడానికి మనం ఒప్పుకోవడం జరిగింది తప్ప మరోటి కాదు. ఇక్కడికి వచ్చి ఈ రోజు వారు మొసలి కన్నీరు కారుస్తూ అయ్యో, బాబూ అంటున్నారు. వారు ఎలా మాట్లాడుతున్నారో ఒకసారి రికార్డులు చూసినట్లయితే వారి ప్రసంగంలో ఎన్నో మాటలు మాట్లాడుతున్నారు. ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారు. రూల్స్ను వయలేట్ చేస్తున్నారు. ప్రజల సమయాన్ని వృధా చేస్తూ మాట్లాడుతున్నారు. నీతులు చెపుతున్నారు. అలా నీతులు చెప్పడానికి తయారైతే ఎంతవరకు అది సమంజసమని అడుగుతున్నాను. వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. బయట తీర్పు చెప్పడానికి ప్రజలు వున్నారు. ఎలక్షన్స్లో మనం డిబేట్ చేయడం జరిగింది. మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాము.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, పవర్ మినిష్టర్ పోర్ట్ ఫోలియో విద్యాధర రావు గారికి మారిందా? అసలు పవర్ మినిష్టర్ గారు ఎక్కడికి వెళ్లారు? ఊరికే గట్టిగా మాట్లాడితే సత్యదూరమైనవి నిజాలు కావు.

అధ్యక్షా, మేము అంటున్నాము, మా బాధల్లా జివికె స్పెక్ట్రామ్కు సంబంధించిన రేటును గురించి. వారు తా ము 141 పైసల రేటుకు తెచ్చి, ఇప్పుడు మేము 5 పైసలు త గ్గించాము, అలా తగ్గించి 136 పైసలకు చేశాము అంటున్నారు. 141 పైసలకు తెచ్చి 136 పైసలకు చేయడానికి 5 పైసలు తగ్గించడానికి మీకు అధికారం వుంటే అదే సమయంలో ఎపిజిపిసిఎల్ ప్రొడక్షనుకు వచ్చింది , కన్స్ట్రక్షనుకు వచ్చింది దీనికి జివికెకి స్పెక్ట్రామ్కు సంబంధించిన ఫ్యూయల్ ఒకటే. ఆపరేషన్ మెయిన్టెనెన్స్ కంట్రాక్టర్ ఒకటే. ఇ అండ్ ఎమ్ కంట్రాక్టర్ ఒకటే, అన్ని విధాలుగానూ చూసుకోవలసిన కంపెనీకి సంబంధించిన విషయం .ప్రొడక్షన్ కాస్ట్ కేవలం 76 పైసలు. ఆ విషయం వెలుగులోకి వచ్చింది. అలా వచ్చిన తర్వాత మరి మీరు 141 పైసల నుంచి 76 పైసలకు ఎందుకు తగ్గించరు? రేటు 141పైసల నుంచి 76 పైసలకు ఎందుకు తగ్గించ లేదు? ఈ 70 పైసలలో ఎవరికి ఎంతెంత భాగం వుంది ? మరొకటి కాదు. మీరు మాటమాటకు కాంగ్రెసు పార్టీ అగ్రిమెంట్, కాంగ్రెస్ పార్టీ అగ్రిమెంట్ అంటున్నారు. కనుక మళ్లీ మళ్లీ చెప్పవలసి వస్తున్నది, అదీ మీరు అంటున్నారు కాబట్టి. The project cost was also revised downward to Rs.816.00 crores on 1993 rate of exchange. It would be observed from para 3(a)(iii) that the plant size of 400 MW capacity estimated to cost Rs.518.00 crores in October, 1990 would now cost about Rs.816.00 crores for a down-sized plant of 260 MWs.

దానికి మళ్లీ విద్యాధర రావుగారు ఎక్స్ప్లనేషన్ చెపుతున్నారంటే, 400 మెగా వాట్స్ కెపాసిటీ వున్న ప్రాజెక్ట్ కాస్ట్ రూ. 816 అయితే , 216 మెగావాట్స్ కాస్ట్ రూ. 518 కోట్లు. అంటే ఎంత కాస్ట్ డిఫరెన్స్ వచ్చిందో దయిచేసి ఆలోచన చేయండి. 400 ది 800 అంటే కేవలం రూ 2.01 , లేక రు.2.02 పెర్ మెగా వాట్ వస్తుంది.

ఉ.11.20

కాని ఇక్కడేమో రు. 216 కోట్లు అయిన రు. 518 కోట్లు అంటే దాదాపు 2.75 కోట్ల రూపాయలు వస్తుంది. ఆ తరువాత పిరియడ్‌లోనే సామాన్య ప్రజలకు అర్థం కాని పదజాలం లైన్ ఎస్టిమేట్సు అని టెక్నో ఎకనమిక్ క్లియరెన్సులు అన్నాడు. సాధారణ ప్రజలకు ఈ భాష అర్థం కాదు, అల్టిమేట్‌గా మేము అడుగుతున్నది టెక్నోఎకనమిక్ క్లియరెన్సుల విషయాలు ప్రక్కన పెట్టండి, లైన్ ఎస్టిమేట్సు ప్రక్కన పెట్టండి . ఒకే సమయంలో, ఒకేచోట, ఒకే ఫ్లూయెన్సీతో ఒకే ప్రాంతంలో వచ్చిన కాస్టు , ప్రభుత్వ ప్రాజెక్టుకు సంబంధించినది కాదు, ఎపిజిపిసిఎల్ అంటే, గవర్నమెంటుకు సంబంధించిన ప్రాజెక్టు కాదు అన్నారు. ప్రయివేటు ఇండస్ట్రియలిస్టు కొంతమంది సీడ్ క్యాపిటల్ పెట్టి ఐఎఎస్ ఆఫీసరును ఎం .డి.గా ఏర్పాటు చేసిన సంస్థ . It is totally not a Government concern అది కూడా నేను ఒప్పుకుంటాను. ఆ విధంగా 10 మంది ఇండస్ట్రియల్ లిస్టు వారి అవసరాల కోసం ఒక ఐఎఎస్ ఆఫీసరను హెడ్‌గా పెట్టుకొని నడిపించిన సంస్థ, కేవలం దానికి సంబందించిన ఫిక్సుడు కాస్టు 76 పైసలు అయితే జివికె, స్పెక్ట్రమ్‌కు ప్రభుత్వం 141 పైసలు నుంచి136 పైసలకు తగ్గించారు. మేము చాలా పని చేశాము 5 పైసలు తగ్గించాము అంటున్నారు. ఆ రోజునే 5 పైసలు కాదు 75,80 పైసలు తగ్గించవచ్చు అనేది మీకు తెలిసిన విషయం . కేవలం 5 పైసలు తగ్గించడానకి కారణం ఏమిటి? ఏదో ఒకటి ఉండాలి కదా? వారు అమాయకులా? విషయ పరిజ్ఞానం లేని వాళ్లా? నోట్లో వేలుపెడితే కొరకలేని వాళ్లా? పవర్ రేట్సు గురించి వారు మాట్లాడుతూ, మేము 198994 లో అధికారంలో ఉండగా మూడుసార్లు కరెంటు చార్జీలు పెంచాము అన్నారు కరెక్టే, మా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మూడు సార్లు కలసి యూనిటిక్ సగటున 10 నుంచి 15 పైసలు పెంచాము మేము కాదనడం లేదు. తరువాత 1995 నుంచి ఇప్పటి వరకు వారే అధికారంలో ఉన్నారు . ఆ రోజు మేము పెంచిన 10,15 పైసలు తగ్గించి వుంటే శెభాష్ అనే వాళ్లం . కాంగ్రెస్ పార్టీకి చేతకాక, అసమర్ధతవల్ల ఈ 10, 15 పైసలు రేట్లు పెంచింది అని, వారు అధికారంలోకి వచ్చి మేలైన రీతిలో పరిపాలన సాగిస్తాము ఆ పెంచిన 10,15 పైసలు తగ్గిస్తామని వారు చేసివుంటే శెభాష్ అనే వాళ్లం . కాని మీరు చేసింది ఏమిటి? మేము 5 సంవత్సరాలలో 10,15 పైసలు పెంచితే వారు 7 సంవత్సరాలలో 100 పైసల నుంచి 150 పైసలుపెంచారు. ( కాంగ్రెస్ శాసన సభ్యులు షేమ్, షేమ్, అన్నారు ) వారు ఇంతటితో ఊరుకున్నారా ? లేదే? మళ్లీ ఏప్రియల్ మొదటి తారీఖు నుంచి విద్యుత్ రేట్లు పెంచుతామని అంటున్నారు. ఇది న్యాయమా అని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రజలు భరించలేని పరిస్థితిలో ఉన్నారు. వారి బాధను చూడండీ అంటున్నాము. ఎన్‌రాన్‌లాగా ఇది కూడా రినెగోషియేట్ చేయండి, గట్టిగా నిలబడండి అంటే ఎన్‌రాన్‌కు సంబంధించి కోర్టులో కేసులు చూడండి అంటున్నారు. ఒక ప్రయివేటు విద్యుత్ ఉత్పత్తిదారుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసం చేసి, తప్పుడు సమాచారం చెప్పి కొన్ని వందల కోట్ల రూపాయలు బ్రిటిష్ ఐర్లాండులో రుటాండా ద్వారా కిక్‌బ్యాక్స్ తీసుకొని కొన్ని పదుల కోట్ల రూపాయలు పనులు చేయకుండా ల్యాండ్ లెవిలింగ్ అనిచెప్పి కార్యక్రమాలు చేసి వారు ఇన్‌కమ్ ట్యాక్స్ రెయిడ్స్‌లో పూర్తిగా బయటపడిన తరువాత ఇన్నీ రకాలుగా వాళ్ల మీద రుజువులు చేసిన తరువాత మేము దీనికి సంబంధించిన రినెగోషియేట్ చేస్తున్నాము, తగ్గిస్తున్నాము అని చెప్పమనండి ఏ కోర్టు అంటుందో చూస్తాము. అసలు వారు చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారు ? వారు వెనుకాడటం ఎందుకు అనవసరమైన కాంట్రవర్శి 10, 20 లక్షల రూపాయలు అయితే మాకు అభ్యంతరం లేదు ఎందుకు కాంట్రవర్శికి పోవాలని చెప్పి అనుకోవచ్చు. కాని వెయ్యికోట్ల రూపాయలు గడచిన 4 సంవత్సరాలలో కేవలం 2,3 కంపెనీలకు ఎక్కువగా ఇచ్చారు. ఇప్పటి నుంచి 5 కంపెనీలకు ప్రతి సంవత్సరం 400, 500 కోట్ల రూపాయలు ఇవ్వబోతున్నారు. ఇది న్యాయమా? శ్రీశైలం లెఫ్టు బ్యాంకు కెనాల్ రివర్సబుల్ టర్బైన్‌కు సంబందించి పవర్ ఉత్పత్తి కేంద్రం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మొదలు పెట్టాము తప్పు ఏమైనా వుంటే పనికి రానిది అయితే వారు గడచిన 7 సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్నారు అంతకుముందు వారి మామగారు అధికారంలో ఉన్నారు దానిని ఎందుకు ఆ రోజు ఆపలేదు. ఒకవేళ సాంకేతిక లోపాలు వుంటే 100, 200 కోట్ల రూపాయలు పోయివుంటే ఆ విషయాలు మీకు తెలిసి వుండాలి. ఆ విషయాలు తెలిసిన తరువాత మీరు ఎందుకు ఆపలేదు. అసలు లెఫ్టు బ్యాంక్‌కు సంబంధించి రివర్సబుల్ టర్బైన్‌కు సంబందించిన ప్రాజెక్టు ఎవరు మొదలు పెట్టారు, వారి మామగారు అవునా ? కాదా? ఆ రోజు వారు మంత్రిగా ఉన్నా లేకపోయినా చక్రం అంతా వారే తిప్పినారా? లేదా? ఊరకే మా మీద తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదు.

రైతాంగానికి సంబంధించి హార్సు పవర్ కరెంటు 50 రూపాయలకు ఇస్తామన్నారు. ఇవాళ్ల 50 రూపాయలకు ఒక హార్సు పవర్ కరెంటు ఇస్తున్నారా? నీతి, నిజాయితీతో ఇవాళ కరెంటు 350, 400 రూపాయలకు హార్సు పవర్ కరెంటు ఇస్తున్నారు. మళ్లీ పెంచుతామని అంటున్నారు. పెంచడం తప్పు మేము భరించలేమని ప్రజలు అంటున్నారు. ఇవాళ పవర్‌కు సంబంధించిన ఎగ్రిమెంటు రినెగోషియేట్ చేయండి, ఎగ్రిమెంటు ఏర్పాటు చేసుకున్నప్పుడు ప్రభుత్వానికి చెప్పిన లెక్కలు తప్పుడు లెక్కలు. ఇన్‌ఫ్లాయెటెడ్ కాస్టు పూర్తిగా బయటకు వచ్చింది. ఎక్కడపడితే అక్కడ వాళ్లు దాచుకున్న విషయాలు బయటకు వచ్చాయి. బయటకు వచ్చిన తరువాతకూడా రినెగోషియేట్ చేయండి ఉంటే తప్పు అయితే అవుతుంది. ఏ కోర్టులు అడ్డం రావు, మోసాన్ని, దోపిడిని అరికట్టామని చెప్పండి. ప్రతి సంవత్సరం ఇంతకుముందు పే చేసిన వెయ్యి కోట్ల రూపాయలు కంటే మరొక 500కోట్ల రూపాయలు అడిషనల్‌గా 5 కంపెనీలకు పే చేయవలసి వస్తుంది. కాబట్టి వీటిని ఖచ్చితంగా రినెగోషియేట్ చేస్తున్నాము అని ప్రభుత్వం నిర్ణయం తీసుకోండి, ఏ కోర్టు కూడా దీనిని కాదని అనదు. దయచేసి ఎపిజిపిసిఎల్ మంచి బెంచి మార్గాన్ని ఏర్పాటు పెట్టుకొని అదే స్టాండర్డు కాస్టు పెట్టుకొని రినెగోషియేట్ చేయండీ, చేయండీ మరొకసారి సవినయంగా మనవిచేస్తున్నా.

( కాంగ్రెస్ బెంచిల నుంచి 'వుయి వాంట్ రెవ్యూ' అని నినాదాలు )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, జివికె ఇవి అన్నీ డిపార్టుమెంటు ఒకసారి రాసుకున్నారు, అదే రిఫర్ చేశారు. 400 మెగావాట్లకు 400కోట్ల రూపాయలు వస్తుందని డిపార్టుమెంటులో రాసుకున్నారు. ఎపిఎస్ఇబి,టిఇఎస్, సిఎ, వీళ్లు అందరూఫైనల్ కాస్టు 816 కోట్ల రూపాయలు కాప్టిల్ కాస్టు అని డిసైడ్ చేశారు. దాని గురించి మనందరము మాట్లాడుకునుచున్నాము. ఎందుకు రాలేదు అని కాకుండా కాంపిటేటివ్ అథారిటీ సిఎ ఆర్ టిఇసి వాళ్లు నిర్ణయించింది. ఈ 816 కోట్ల రూపాయలు ప్రభుత్వం నిర్ణయించి కాదు, ఇంకొకరు నిర్ణయించింది కాదు. వాళ్లు నిర్ణయించేదే అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. దాని మీదే నేను చెప్పింది ఇవి అన్నీ కూడా అనవసరంగా ప్రాబ్లమ్స్ వస్తున్నాయి, విద్యుత్ యానిట్‌కి ఎన్ని కోట్లు పెట్టుకున్నా మనకు అవసరం లేదు, ఎన్ని మెగావాట్సు పెట్టుకున్నా మనకు బాధలేదు యూనిట్‌కాస్టు అదే ఇస్తు న్నారు. దానిని యూనిఫార్మ్‌గా స్టాండర్డుడైజ్డు చేయమన్నాము. నేనే ఇనిషియేట్ తీసుకొన్నాను, తరువత దేశంలో స్టార్టు అవుతుంది. తొందరలోనే మెగావాట్ ఇంత అని వస్తుంది. దానిపైన వచ్చే కన్‌ఫ్యూజన్ లేదు. మీరు, నేను ఆర్గ్యూ చేసే పరిస్థితి లేకుండా ఒక యూనిట్‌కి ఇంత అని వచ్చే పరిస్థితి వస్తుంది. తొందరలోనే అది డిసైడ్ చేస్తారని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను.

ఉ.11.30

ఈరోజు ఎన్రాన్‌కు, మన ప్రాజెక్ట్‌కు కంపేర్ చేశారు. ఈరోజు మనం ఫిక్స్‌డ్ కాస్ట్ మాత్రమే మాట్లాడుతున్నాము. 1500 మెగావాట్స్ మనం షార్ట్ జెస్టేషన్‌లో ఇచ్చాము. మన ఫిక్స్‌డ్ కాస్ట్, ఎన్రాన్ ఫిక్స్‌డ్ కాస్ట్ చూస్తే 15 సంవత్సరాల్లో రూ.13,350 కోట్లు డిఫరెన్స్ ఉన్నది. 96 పైసలు తగ్గించాము. ఒరిజినల్ కాస్ట్‌కు 96 పైసలు తగ్గించటవలన 15 సంవత్సరాల కాలంలో రూ.3650 కోట్లు తగ్గించగలిగాము. నాఫ్తానుండి గ్యాస్‌కు రూ.36,000 కోట్లు 15 సంవత్సరాల కాలంలో తగ్గింది. రెండూ కలుపుకుంటే షార్ట్ జెస్టేషన్ పీరియడ్‌లో సుమారు రూ.40,000 కోట్లు వరకు తగ్గింది. 1990లో ఎ.పి.జి.పి.సి.ఎల్. వచ్చింది. ఆనాడు మీ గవర్నమెంటే ఉన్నది. ఆనాడు ఎంత యూనిట్ రేటు ఉన్నది. ఆనాడు మీ గవర్నమెంట్‌లోనే రేటు డిసైడ్ చేశారు. ఆనాడు రూ.1.44 పైసలు ఉన్నదానిని రూ.1.29కి తగ్గించాము, రూ.1.36 నుండి రూ.1.30కు తగ్గించాము. ఎక్స్‌పాన్షన్ అయితే 96 పైసలకు వేరే వారికి ఇస్తే వీరికి 93 పైసలకే ఇవ్వమన్నాము, లేకపోతే ఇవ్వమని స్పష్టంగా చెప్పాను. ఆరోజు మీకు రేట్లు తెలియవా? ఏమి జరిగిందో అర్థంకాలేదా? ఏ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకున్నారో మీరే చెప్పారు. ఆరోజు మీ గవర్నమెంట్ నిర్ణయం తీసుకుంటే గమ్మున ఉన్నారు. కళ్లు మూసుకుని సంతకాలు పెట్టి ఈ రోజుఏదో అన్యాయం జరిగిందని

అంటున్నారు. మీరు అన్యాయం చేసి మొసలి కన్నీరు కారిస్తే ప్రజలు మిమ్మల్ని నమ్ముతారనుకోవద్దు. 5 సంవత్సరాల కాలంలో మూడుసార్లు కరెంట్ ఛార్జీలు పెంచటంవలన పంటలు ఎండిపోయి రైతు సర్వ నాశనం అయ్యాడు. ఈనాడు కరెంట్ ఛార్జీలు చూస్తే 5 సంవత్సరాల్లో కరెంట్ ఛార్జీలు కొన్నిసార్లు పెంచాము, ఒకసారి తగ్గించాము. కరెంట్‌లేకుండా పొలాలు ఎక్కడా ఎండిపోకుండా పంట కాపాడిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ఈరోజు మీ ఉద్దేశ్యం చాలా స్పష్టంగా కన్పిస్తున్నది. ఏవిధంగానైనా సరే ఈ రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్ట్‌కూడా రానీయకుండా, ఇన్‌వెస్ట్‌మెంట్ రానీయకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. మీరు చాలా తెలివైన వారు. కర్ణాటక సి.ఎమ్. రూ.1.85 పైసలు చేశారు (తుంగన బావివద్ద). మీ తెలివితేటలు ఆయనకు కూడా చెప్పి వారు ఎత్తివేసేట్లు చేయండి, నేను కూడా రద్దుచేయటానికి సిద్ధంగా ఉన్నాను. కర్ణాటక రాష్ట్రంలోకైతే ఇన్‌వెస్ట్‌మెంట్ రావాలని, మన రాష్ట్రంలో రాకూడదని మరియు పవర్ ఉండకూడదని, అభివృద్ధి జరగకూడదని ప్రతిరోజు మీరు ప్రయత్నిస్తున్నారు తప్ప మరొకటి కాదు.

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు ''we want review'' అని నినాదాలుచేశారు)

ఈరోజు వారు ఒకటి ఆలోచిస్తున్నారు. ప్రతిరోజు హౌస్‌లోను, హౌస్ బయట అసత్యాలు చెబితే సత్యాలు అవుతాయనుకుంటున్నారు. ప్రజలు నమ్ముతారని పదేపదే చెబుతున్నారు తప్ప మరొకటి కాదు. మేముపోతే ఆంధ్రరాష్ట్రంలో అభివృద్ధి జరగ కూడదని మీరు అభివృద్ధికి అడ్డుపడుతున్నారు. మీ ఎత్తులు సాగవు. తప్పకుండా అభివృద్ధిచేసి తీరుతాము. అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు ఇప్పటికైనా ముందుకు రావాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: Question Hour is over.

(Interruptions)

No I will not allow anybody. I have already given you ample time to discuss on this subject.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు రెండున్నర గంటల సేపు క్వశ్చన్ అవర్ సాగటం, ఒకే ప్రశ్నపై ఇంతసేపు మాట్లాడటం అసెంబ్లీ చరిత్రలో ఇదే మొట్టమొదటిసారి. We don't want to be captive audience to a single person. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలి. మీరు పర్మిషన్ ఇస్తే క్లోజర్ మోషన్ మూవ్ చేస్తాను. వారిని డెమొక్రటిక్ నార్మ్స్ ప్రకారం చేయాలనుకుంటే చేసుకోమనండి. హౌస్‌ను రాన్‌సమ్‌లోకి తీసుకుపోయేవిధంగా ఒకే ఇష్యూపై డిస్కస్ చేయటం సరికాదు.

శ్రీ కె. వెంకటరెడ్డి: అధ్యక్షా, .......................

(Interruptions)

MADAM SPEAKER: No I have given you ample time.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I request you to permit the Government to close the issue which is under debate, under Rule 289.

MADAM SPEAKER: Yes, you can move the motion.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I beg to move, under Rule 289"

"That the issue which is under debate be closed .

MADAM SPEAKER: The question is:

"That the issue which is under debate is closed .

(Pause)

Motion was adopted and the issue was closed.

(Interruptions)

MADAM SPEAKER: I am sorry, I will not allow anybody. I have already given you ample time to discuss on this issue.

(At this juncture Members of the Indian National Congress Party, MIM Party and CPI (M) party came into the podium and started raising the slogans viz. "We want review of PPAs etc.")

Once again I am requesting the Members to please resume your respective seats. Please resume your seats.

ఉ.11.40

( కాంగ్రెస్ సభ్యులు ''we want review'', ''పవర్ పర్చేజ్ ఎగ్రిమెంట్‌లను రద్దుచేయాలి'' అని నినాదించారు)

(Interruptions)

MADAM SPEAKER: Please resume your seats. Once again I am requesting you to please resume your seats.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఇదంతా ఇంటివద్ద ప్లాన్ చేసుకుని వచ్చి కావాలనే హౌస్‌ను స్టాల్‌చేస్తున్నారు. వారు ప్రిపేర్డ్‌గా వచ్చినట్లు అర్థమౌతోంది. ఆవిధంగా చేయబోతున్నామని గౌరవసభ్యులు నాగేందర్ ఇండికేషన్ ఇవ్వటం జరిగింది. ఏదైనా ఒక ఇస్యూపైన ప్రొలాంగ్డ్ డిస్కషన్ జరిగినప్పుడు దానికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాలి. బహుశా మిగిలిన ఇస్యూస్ జరగకూడదని ప్రతిపక్షం ఈవిధంగా ప్రవర్తిస్తున్నదేమో. వారు ప్రభుత్వం ఆన్సర్ ఇస్తే ఒప్పుకోరు. వారికి నచ్చిందల్లా ఒక్కటే రాజకీయం చేసి ఈ హౌస్ ప్రొసీడింగ్స్ స్టాల్ చేయటమే. For that, we are not ready. Madam Speaker, I may be permitted to move the motion under Sub Rule 2 of Rule 300 of the Rules of Procedure and Conduct of the business in the House.

MADAM SPEAKER: Yes, you can move the motion.

## ప్రభుత్వ ప్రతిపాదన
## ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I beg to move:

"That the following Members may be suspended from the service of the House for the day i.e. Thursday, the 28th February, 2002:

Smt. Galla Aruna Kumari, Sri M. Buddha Prasad, Sri R. Chenga Reddy, Sri N. Diwakar Rao, Sri J.C.Diwakar Reddy, Sri Fareeduddin, Sri G.Gaddenna, Sri D. Gopal, Sri P. Goverdhan Reddy, Sri B. Goverdhan, Sri Gurnath Reddy, Sri A. Indrakaran Reddy, Sri Jaleel Khan, Sri C.K. Jayachandra Reddy,

Sri N. Kiran Kumar Reddy, Sri P. Kista Reddy, Sri B. Krishnaiah, Sri J. Krishna Murthy, Smt. G. Kuthuhalamma, Sri Kanna Lakshminarayana, Sri M. Mareppa, Sri B. Narayana Reddy, Sri K. Peddakonda Reddy, Sri S. Pitchi Reddy, Sri D. Prasada Rao, Sri N. Rajalingam, Sri P. Ramachandra Reddy, Sri Challa Ramakrishna Reddy, Sri G.S. Rao, Sri J. Rathnakar Rao, Sri D.S. Redya Naik, Sri K. Satyanarayana Goud, Dr. P. Shanker Rao, Sri M. Sikhamani, Sri D. Sridhar Babu, Sri R. Srinivasu, Smt. V.Suneetha Reddy, Sm.t K. Surekha, Sri K.R.Suresh Reddy, Sri K. Suryapratap Reddy, Dr. M. Thippeswamy, Sri E. Thirupathi Naidu, Sri N. Varadarajula Reddy, Sri K. Venkat Reddy, Sri R. Venkata Reddy, Sri Bomma Venkateshwar, Sri Vanama Venkateshwara Rao, Sri P. Venugopala Reddy, Sri S. Vijayarama Raju, A. Vittal Reddy, Sri Anam Vivekananda Reddy, Sri Younis Sulthan, Sri G. Narasaiah, Sri Mumtaj Ahmad Khan, Sri Akbaruddin Owaisi, Sri Syed Sajjad and Sri Sunnam Rajaiah"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the following Members may be suspended from the service of the House for the day i.e. Thursday, the 28th February, 2002:

Smt. Galla Aruna Kumari, Sri M. Buddha Prasad, Sri R. Chenga Reddy, Sri N. Diwakar Rao, Sri J.C.Diwakar Reddy, Sri Fareeduddin, Sri G.Gaddenna, Sri D. Gopal, Sri P. Goverdhan Reddy, Sri B. Goverdhan, Sri Gurnath Reddy, Sri A. Indrakaran Reddy, Sri Jaleel Khan, Sri C.K. Jayachandra Reddy, Sri N. Kiran Kumar Reddy, Sri P. Kista Reddy, Sri B. Krishnaiah, Sri J. Krishna Murthy, Smt. G. Kuthuhalamma, Sri Kanna Lakshminarayana, Sri M. Mareppa, Sri B. Narayana Reddy, Sri K. Peddakonda Reddy, Sri S. Pitchi Reddy, Sri D. Prasada Rao, Sri N. Rajalingam, Sri P. Ramachandra Reddy, Sri Challa Ramakrishna Reddy, Sri G.S. Rao, Sri J. Rathnakar Rao, Sri D.S. Redya Naik, Sri K. Satyanarayana Goud, Dr. P. Shanker Rao, Sri M. Sikhamani, Sri D. Sridhar Babu, Sri R. Srinivasu, Smt. V.Suneetha Reddy, Sm.t K. Surekha, Sri K.R.Suresh Reddy, Sri K. Suryapratap Reddy, Dr. M. Thippeswamy, Sri E. Thirupathi Naidu, Sri N. Varadarajula Reddy, Sri K. Venkat Reddy, Sri R. Venkata Reddy, Sri Bomma Venkateshwar, Sri Vanama Venkateshwara Rao, Sri P. Venugopala Reddy, Sri S. Vijayarama Raju, A. Vittal Reddy, Sri Anam Vivekananda Reddy, Sri Younis Sulthan, Sri G. Narasaiah, Sri Mumtaj Ahmad Khan, Sri Akbaruddin Owaisi, Sri Syed Sajjad and Sri Sunnam Rajaiah"

(Pause)

The motion was adopted and the said members are suspended from the services of the House for the day, i.e. Thursday, the 28th February, 2002.

(ఈ దశలో " పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లను రెవ్యూ చేయాలి.......'' పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లను రెవ్యూ చేయాలి........'' అంటూ కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేయసాగారు).

(As the suspended Members did not withdraw from the House, as per the directions of the Hon'ble Speaker, the Marshals cleared them)

(మార్షల్స్ సభ్యులను సభ నుండి బయటకు తరలిస్తున్న సందర్భంలో " మార్షల్స్ గోబ్యాక్.......'' మార్షల్స్ గోబ్యాక్.......'' అంటూ నినాదాలు ఇవ్వసాగారు)

ఉ. 11.50

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి(నర్సాపూర్): అధ్యక్షా, మమ్ములను బయటకు పంపించిన తర్వాత మీ కార్యక్రమాలు మీరు చేసుకుంటారా? మా గొంతులు నొక్కేస్తున్నారు మేడమ్ . రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, వారికి ఏదైనా ఆర్థిక

సహాయం చేయమని కోరితే, ఆ నాడు కూడా ఇదే విధంగా మమ్ములను బయటకు పంపేశారు. ఇదేమి న్యాయం మేడమ్? గవర్నమెంటు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ఎలా? గవర్నమెంటు నుంచి కరెక్ట్ ఆన్సర్ రావడం లేదు? చెప్పించండి.

శ్రీమతి కొండా సురేఖ(శాయంపేట): మేడమ్, ప్రతిరోజూ ఈవిధంగా సస్పెండ్ చేస్తూ పోతే ఎలా? చట్టసభల్లో నిర్ణయాలు తీసుకోకుంటే ఇంకెక్కడ తీసుకుంటారు? ప్రజలకు న్యాయం జరగడం లేదు అధ్యక్షా. రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతోందని అడిగితే సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసం మేడమ్? సమస్యకు పరిష్కారం చెప్పకుండా ఊరికే మమ్ములను సస్పెండ్ చేస్తే అది పరిష్కారం అవుతుందా?

MADAM SPEAKER: Please leave the House.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు(కొత్తగూడెం): అధ్యక్షా, కరెంటు ఛార్జీలు పెంచబోతున్నారు, ఇప్పటికే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు, వారిపై మళ్లీ భారం వేస్తున్నారు, ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, రాష్ట్రంలో వున్న పేద ప్రజల జీవన పరిస్థితులు మెరుగుకావడం లేదు, పైగా వీరు మళ్లీ కరెంటు ఛార్జీలను పెంచబోతున్నారు, ప్రజల నడ్డి విరగ్గొడుతున్నారు, ఇది ఏవిధంగా భావ్యమని అడుగుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ: అధ్యక్షా, మా నోర్లు మూయించగలరేమో గాని ప్రజల నోర్లు మూయించలేరు.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు: ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు దీన్ని వదలిపెట్టే సమస్యే లేదు మేడమ్ . ప్రజలపై భారం మోపుబోతున్నారు, దాన్ని ప్రభుత్వం విత్‌డ్రా చేసుకోవాలి. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లను రెవ్యూ చేయమని చెప్పండి .

శ్రీమతి కొండా సురేఖ: మేడమ్, గవర్నమెంటు నుంచి ఆన్సర్ ఇప్పించండి, మమ్ములను బయటకు పంపిస్తే సరిపోతుందా? పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లను రద్దు చేస్తామని ప్రభుత్వం నుంచి హామీ ఇప్పించండి.

శ్రీ జె.సి . దివాకర్ రెడ్డి(తాడిపత్రి): అధ్యక్షా, ఎవరెవరిని సస్పెండ్ చేశారో మాకు తెలియడం లేదు. మరొకమారు చదివితే, అందులో మా పేర్లుంటే బయటకు వెళ్లిపోతాం . మరొకసారి చదివితే ఏమవుతుంది? what is wrong in it?

Sri P. Goverdhan Reddy: Madam, I was not in the House when you were announcing the names of the Members. I was out of the House, then how could you suspend me? వారు అన్యాయంగా నా పేరు చెబుతున్నారు, నా రెస్క్యూకు మీరు రావాలి మేడమ్ . నేను హౌస్‌లో లేనపుడు ఏవిధంగా నన్ను సస్పెండ్ చేస్తారు? ఇది అన్యాయం మేడమ్.

MADAM SPEAKER: I request the suspended Members to please leave the House.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: మేడమ్, ఎవరైనా హౌస్ ప్రొసీడింగ్స్‌ను అడ్డుకుంటూ వెల్ లోకి వస్తే వాళ్లను సస్పెండ్ చేయవచ్చు. మేము బుద్ధిమంతుల్లా ఇక్కడ జరుగుతున్న విషయాలను చూస్తూ సీట్లలోనే కూర్చున్నాం, అటువంటపుడు మమ్ములను కూడా సస్పెండ్ చేయడమేమిటి? వాళ్లేదే పేర్లు చెబితే, దాన్ని మీరు కూడా సమర్థిస్తూ సస్పెండ్ చేస్తే ఎలా? న్యాయాన్యాయాలు చూడవలసిన అవసరం లేదా? అంతా వాళ్ల ఇష్టానుసారమేనా? కనీసం మీరైనా మా రెస్క్యూకు రాకపోతే ఎలా మేడమ్? వాళ్లు ఏదో చెబితే, మమ్ములను బయటకు పంపించడమేనా? ఇదెక్కడి న్యాయమండీ?

శ్రీమతి కొండా సురేఖః మేడమ్, మమ్ములను ఈవిధంగా సస్పెండ్ చేయడం మీకు న్యాయంగా వుందా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః మేడమ్, మేము ఒక్క మాట కూడా మాట్లాడలేదు, సీట్లలోనే కూర్చున్నాం, ఈవిధంగా వున్న వాళ్లను కూడా సస్పెండ్ చేస్తూ పోతే ఇక దానికి అర్థం వుండదు. వాళ్లేదో మీ ముందు పేర్లు పెడితే చదివి సస్పెండ్ చేయడమేనా? మేము ఏమి చేశామని సస్పెండ్ చేస్తున్నారు? మాకు మార్షల్స్ అవసరం లేదు, మేము చేసిన తప్పేమిటో చెప్పండి, we will go out. Why are you suspending us? Please tell us what wrong we have done. We don't want any marshal or anybody. We will go out on our own.

మ. 12.00

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః మేడమ్, నన్ను ఎందుకు బయటకు పంపుతున్నారు? నేను రూల్స్ వయొలేట్ చెయ్యలేదు. ప్రొసీడింగ్స్‌కు అడ్డం రాలేదు. ఇదెట్లా?

శ్రీ నోముల నర్సింహయ్యః ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగానూ మోసం చేస్తున్నది. ఎట్లా? ఈ భారాన్ని ఎట్లా మోస్తారు?

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః రాజశేఖర రెడ్డిగారు అంత సేపు మాట్లాడితే ఆయనను సస్పెండ్ చెయ్యలేదు. అధికార పార్టీ వారు అల్లరి చేసినా సస్పెండ్ చెయ్యలేదు. మీ దృష్టిలో అందరూ ఒకటే కదా? వారిని సస్పెండ్ చెయ్యరా? సైలెంట్‌గా కూర్చున్న నన్ను ఎట్లా సస్పెండ్ చేస్తారు? వారిని కూడా చెయ్యండి.

శ్రీమతి కొండా సురేఖః ఒక్క దానికి కూడా స్పెసిఫిక్‌గా ఆన్సర్ ఇవ్వలేదు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిఃఅల్లరి చేసిన అటు వైపు వారిని కూడా సస్పెండ్ చెయ్యండి. మీ దృష్టిలో అందరూ ఒకటే. మీకు అధికార పక్షం లేదు, ప్రతిపక్షం లేదు. అంతా ఒకటే.

శ్రీ బి. నారాయణ రెడ్డి(అనంతపూర్)ః ఇది అన్యాయం. ప్రతి సారి సస్పెండ్ చేస్తూ పోతే పరిష్కారం ఎట్లా? చాలా మంది ఇబ్బంది పడుతున్నారు, బిల్లులు కట్టలేక. తెలంగాణాలో చాలా మంది రైతులున్నారు. అనేక అవస్థలకు గురి అవుతున్నారు. దయచేసి కరెంటు రేట్లను పెంచరాదని హామీ ఇవ్వమనండి.

శ్రీ నోముల నర్సింహయ్యః రాష్ట్రాన్ని పరాయి దేశానికో , తిరిగి తెల్ల దొరలకో అప్పచెప్పేట్లుగా ఉంది. అది ఆలోచించడం లేదు. ఇంత అన్యాయం అయితే ఎట్లా? వారేదో చెబితే బయటకు పంపడమేనా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః చెప్పండి మేడమ్, మీరు రూల్స్ వయొలేట్ చేశారు అని ఒక్క మాట మైక్‌లో చెప్పండి. నేను బయటకు పోతాను. మార్షల్స్ అవసరం కూడా అక్కర లేదు. ఎందుకు సస్పెండ్ చేశారు? మా రైట్స్‌ను ఎట్లా డిప్రైవ్ చేస్తారు?

( అధికార పక్షం నుండి అంతరాయం)

( మార్షల్స్ సహకారంతో కొంత మంది సభ్యులను బయటకు పంపడం జరిగింది.)

శ్రీమతి జి. అరుణకుమారి (చంద్రగిరి): మేడమ్, ఎట్లా సస్పెండ్ చేస్తారు మమ్మల్ని?

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కోఆపరేట్.

( సభ నుండి బయటకు వెడుతున్న సభ్యులు '' ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడీ రాజ్యం దొంగల రాజ్యం '' అంటూ నినాదాలు చేయసాగారు.)

మేడమ్ స్పీకర్: ప్లీజ్.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: లెజిస్లేటివ్ మినిస్టర్‌గారికి అసలు కళ్లున్నాయా? నేను రూల్స్ వయొలేట్ చెయ్యలేదు. ఎట్లా సస్పెండ్ చేస్తారు? బుద్ధిమంతుడిలా మాట్లాడకుండా కూర్చున్నాను. అయినా చేస్తారా? తప్పు చేశారు అని మీరు మైక్‌లో చెప్పండి వెళ్లిపోతాను. ఆర్గ్యుమెంట్ చెయ్యను.

Madam Speaker: I am requesting you to please leave the House.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: మీరు ఒకసారి మైక్‌లో చెప్పండి.రూల్స్ వయొలేట్ చేశారు అనండి నేను వెళ్లిపోతాను. ఆ మాట చెప్పకుండా బయటకు పొమ్మంటే ఏం న్యాయం? అల్లరి చేసిన వారిని కూడా బయటకు పంపాలి కదా?

(ఇంటరప్షన్స్)

చీఫ్ విప్ గారిని కూడా బయటకు పంపండి.ఇట్లా చెబితే ఏమనాలి? ఉరి శిక్ష వేసినప్పుడు కూడా రీజన్స్ చెప్పి చెబుతారు. ఏ రీజన్ చెప్పకుండా చేయడం ఏమిటి? నేను సీరియెస్‌గా అడుగుతున్నాను. తప్పు చేసి ఉంటే 'yes you have violated' అని చెప్పండి. వెళ్లిపోతాను. ఆర్గ్యుమెంట్ చెయ్యను. నాకేమీ మీరు రీజన్స్, ఎక్స్‌ప్లనేషన్స్ ఇచ్చే అవసరం కూడా లేదు. అల్లరంతా అధికార పక్షం నుండే మొదలవుతోంది. ముందు అశోక్ గజపతి రాజు గారిని, రామకృష్ణుడు గారితోనే మొదలవుతోంది.

మేడ.మ్ స్పీకర్: ప్లీజ్ లీవ్ ది హౌస్.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: తప్పు చెయ్యకపోయినా పొండి అంటే వెళ్లిపోతాను. మార్షల్స్ అక్కరలేదు. చెప్పండి. నేను మీరు చెప్పింది పాటిస్తాను.

శ్రీ వై. రామకృష్ణుడు: మేడమ్,

మేడమ్ స్పీకర్: నో, నేను ఎలవ్ చెయ్యను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: వారేదో చెబుతామంటున్నారు. చెప్పనివ్వండి. తప్పు చేసిన వారు, అల్లరి చేసిన వారు బాగానే కూర్చున్నారు. మీకు అందరమూ సమానమే. అటూ, ఇటూ కూడా. అనవసరంగా నిర్దోషిని శిక్షిస్తున్నారు. ఇది సరైనది కాదు. మీరు

చెప్పండి వెళ్లిపోతాను. ఇట్లా అంటే ఏం చెయ్యాలి? మీరు కూడా నిస్సహాయులయితే ఈ రాష్ట్రాన్ని రక్షించే వారెవరు? మీ పేరు చెప్పి కూడా నేను ప్రార్థిస్తాను. మిమ్మల్ని కూడా రక్షించాలని దేవుడిని ప్రార్థిస్తాను.
ను .12.10

(శ్రీ జె.సి. దివాకర రెడ్డి మేడమ్ స్పీకర్ గారి ఆదేశం మేరకు సభనుంచి బయటకు వెళ్లారు)

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మేడమ్ స్పీకర్, ఇంతకు ముందు 1989 కంటే పూర్వం స్పీకర్‌గా నారాయణ రావు గారు ఉన్నారు. He used to take pride in saying నేను స్పీకర్‌గా ఉన్నప్పుడు ఏ మెంబర్‌ని కూడా "I never name" అని అన్నారు.

మేడమ్ స్పీకర్:- సభ్యులు కో ఆపరేట్ చేసే వారేమో.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, ఆ రోజు ఉన్న పరిస్థితి, ఈ రోజు ఉన్న పరిస్థితి గమనించండి. ఆ రోజు మేము కూడా ప్రతిపక్షంలో ఉన్నాము. కానీ ఆ రోజు అధికారంలో ఉన్న రామారావు గారు ,

మేడమ్ స్పీకర్:- రాజశేఖర రెడ్డి గారు కూర్చోండి.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- రామారావు గారు ఎంతో కొంత ప్రజల సమస్యల పట్ల సక్రమంగా స్పందించే వారు. తీవ్రమైన సమస్య ఉన్నప్పుడు ఏదో ఒక విధంగా సమస్యని ---

SRI P. ASHOK GAJAPATHI RAJU: It is the first time in the history of Legislature he is speaking.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని ఆలోచన చేసేవారు. కానీ ఈ రోజు అధికారంలో ఉన్న ప్రభుత్వం పూర్తి దళసరి చర్మంగా ఉన్న ప్రభుత్వం.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- రాజశేఖర రెడ్డి గారు ఏమిటండీ? ఇది.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:-అధ్యక్షా, ఈ ప్రభుత్వం సస్పెన్షన్‌లతో సమస్య పరిష్కారం చేస్తాము అనుకోవడం చాలా తప్పు. సస్పెన్షన్లతో సమస్య పరిష్కారం కాదు. కడు పేద వారు ఆకలితో అలమటిస్తున్నారు.

MADAM SPEAKER: I will not allow anybody. ఒకసారి క్లోజ్ చేసిన ఇష్యూ పైన మాట్లాడితే ఎలా రాజశేఖర రెడ్డి గారు?

(At this juncture, Sri Nomula Narasimhaiah entered the Well of the House and began arguing with the Chair.)

శ్రీ నోముల నర్సింహయ్య:- ప్రతిపక్షాలకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా? మీరే మా రెస్క్యూకి రాకపోతే ఎవరు వస్తారు? మేము ప్రజల సమస్యల మీద అడుగుతున్నాము.

MADAM SPEAKER: Please co-operate with the Chair. గంటన్నర మాట్లాడిని తరువాత ఆ ఇష్యూ క్లోజ్ చేసిన తరువాత దానినే మళ్లీ టేకప్ చేస్తామంటే ఎలా?

శ్రీ నోముల నర్సింహయ్య:- మీరు మా రెస్క్యూకి రావాలి. ఇది చాలా అన్యాయం. ఈ అన్యాయాన్ని నేను నిరశిస్తున్నాను. అపోజిషన్ లీడర్ మాట్లాడుతుంటే అవకాశం ఇవ్వరా?

MADAM SPEAKER: క్లోజ్ చేసిన తరువాత మళ్లి డిస్కస్ చేస్తామా? No. I will not allow. You must cooperate with the Chair.

శ్రీ నోముల నర్సింహయ్య:- దివాకర రెడ్డి గారిని ఎందుకు సస్పెండ్ చేశారు? అది కరక్టయితే చెప్పండి.

(శ్రీ నోముల నర్సింహయ్య గౌ. స్పీకర్ పోడియం వద్దకు వచ్చి కూర్చున్నారు)

SRI Y. RAMAKRISHNUDU: ఒక ఇష్యూ క్లోజ్ అయ్యి మళ్లీ రెండో ఇష్యూకు వెళ్లే ముందు ఎవరైనా అబ్‌స్ట్రక్ట్ చేస్తే హౌస్‌ను స్టాల్ చేస్తుంటే సస్పెండ్ చేయక తప్పదు. I request the Hon'ble Speaker to include the name of Sri N. Narasimhaiah in the suspended list. I, therefore, beg to move:

"That under Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly Sri N. Narasimhaiah be suspended from the service of the House for one day."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That under Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly Sri N. Narasimhaiah be suspended from the service of the House for one day."

(Pause)

The motion was adopted and Sri N. Narasimhaiah was suspended from the service of the House for the rest of the day.

MADAM SPEAKER: Mr. Narasimhaiah, please leave the House.

(శ్రీ నోముల నర్సింహయ్య పోడియం వద్ద నుంచి'' పిపిఎ ల ద్వారా పొట్ట నింపుకోవాలంటే సాధ్యం కాదు. ఎంతో కాలం పొట్ట నింపుకోలేరు. ఆ విధంగా నింపుకునే కార్యక్రమం ఎంతో కాలం సాగదు'' అంటూ నినాదాలివ్వసాగారు)

(At this juncture Sri N. Narasimhaiah chose to sit on the Podium and the Marshals carried him out of the House.)

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, నన్ను ప్రొటెస్ట్ చెప్పనివ్వండి. అవకాశం ఇస్తారా, లేదా? ప్రజాస్వామ్యంలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ఏ మాత్రం హర్షించదగిన విషయం కాదు. నేను చాలా తీవ్రంగా నిరసిస్తున్నాను. చర్చలు లేవు. ప్రజాస్వామ్యంలో సమస్యలు పరిష్కారం చేసుకునే ప్రయత్నాలు ప్రభుత్వం ఏమాత్రం చేయడం లేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే మొన్న సస్పెండ్ చేశారు. ఇవ్వాళ మళ్లీ కరెంటు ఛార్జీలు పెంచుతున్నారంటే, సామాన్య ప్రజల నడ్డి విరగకొడుతున్నారంటే, ఇక్కడ వందల కొద్దీ దోచి పెడుతున్నారంటే మళ్లీ మా వారిని ఈ రోజు సస్పెండ్ చేశారు. ఇలాంటి

ప్రజాస్వామ్య పద్ధతులకు మీరు ఏ కొంచెం అవకాశం ఇవ్వకుండా కేవలం డిక్టేటర్‌షిప్ లా ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. ఈ పరిపాలనా విధానానికి నిరస న తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అందరినీ మీరు సస్పెండ్ చేశారు. మా పార్టీ సభ్యులు లేకుండా నేను ఒక్కడినీ సభలో ఉండి చేసే కార్యక్రమం ఏమీ లేదు కాబట్టి ఇటువంటి చర్యకు నిరసనగా ఈ సమావేశాలను ఈ రోజుకు బాయ్‌కాట్ చేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: What is this? I am on a Point of Order.

MADAM SPEAKER: What is your Point of Order?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, Mr. Y.S. Rajasekhara Reddy cast aspersions on the Chair and aspersions on this august House.This is a democratic institution.

(Interruptions)

This is a democratic institution. If he believes that the Chair should not be protected and abuses in every way it is incorrect. It is our duty to support the Chair and support the august House. This is democratic institution. It is for us to protect the procedure in this august House. This is the first time in my life as a Member of this House for 24 years standing that I have seen this type of resistance. Resistance to the Resolution of this House. This is ridiculous. They should be clearly told that just for the sake of publicity let them not sacrifice democratic institutions and more so, this august House. The sanctity of the democratic institutions should be maintained with paramount importance. There is a rule of law. We are all creatures of the Constitution of India. We have been established by the Constitution. We have to adhere to the Constitution, the Rules and the Parliamentary Practices. This is not the way that we have to behave. This tendency deserves to be condemned and condemned by all parliamentarians in no uncertain terms. I want a ruling from the Chair in this regard.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, already the people of Andhra Pradesh are crushed under the World Bank conditionalities and power tariff hike. In the Annual Revenue Requirement the Government..

(Interruptions)

Let me say under what grounds I want to protest.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, with regard to Point of Order our rules are clear. If Asaduddin Owaisi wants to get suspended from the House I am ready to move resolution. But, this is not the correct way.

SRI ASADUDDIN OWAISI: Do not I have the right even to protest?

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, in the name of protest he is not expected to stall the Proceedings of the House. Already, motion has been passed by this House and his Members are suspended. Again, he is pushing up the subject. What is this?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I am protesting.

SRI Y. RAMAKRISHNUDU: Simply protest and go. Do not refer to the subject. If you refer to the subject I will again move the motion.

MADAM SPEAKER: Do not go to the subject. If you want to protest, you protest.

SRI ASADUDDIN OWAISI: Why I am protesting I have to say.

SRI Y. RAMAKRISHNUDU: Simply he can protest and go. Let him not refer to the subject.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, let him know why I am protesting. Does he want to stifle my voice? Is this the way they are behaving?

MADAM SPEAKER: Mr. Owaisi, I have given mike to you. Do you want to protest or not?

SRI ASADUDDIN OWAISI: I leave it to you, Madam.

MADAM SPEAKER: If you do not protest please resume your seat.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, why I am protesting I have to say. Because of their power purchase agreements with IPPs and higher power purchase the people are suffering. The people are suffering because of the wrong policies in the power sector. With higher power tariff increase is going to be there in the power tariff. Because of their high-handedness, dictatorial attitude and because of ** ★★ I am staging walk-out.

(At this juncture, Sri Asaduddin Owaisi staged walk-out from the House)

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, 289 closure motion is adopted in this House. Under Rule 300 you are kind enough to suspend the Members who are totally undemocratic and hijacked the House and violated every rule in the rules book. Madam, you have seen their kind of behaviour of ★★ against the Marshals. Never before we have witnessed such scenes in this august House. This puts the Legislators on a different plane. With regard to the way they are behaving we require protection from the Chair. We require protection at every stage from the Chair. How to protect us from such ★★ is my question. Madam, please save us.

SRI N. INDRASENA REDDY: Madam Speaker,

MADAM SPEAKER: Do you want to protest?

SRI N. INDRASENA REDDY: I want to say just something. ఇంతకు ముందు సభ్యులు మాట్లాడిన దానిలో చైర్‌ను చేస్తున్న కామెంట్స్‌లాగా అన్పిస్తున్నాయి.

MADAM SPEAKER: I will verify the records.

మ 12.20

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భీమునిపాటి వెంకట సుబ్బారెడ్డిగారి మృతిపట్ల

మేడమ్ స్పీకర్ః

** Expunged as ordered by the Chair.

1) " ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ భీమునిపాటి వెంకట సుబ్బారెడ్డి(గామాగో) గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".

శ్రీ వెంకట సుబ్బారెడ్డిగారు ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు మొట్టమొదటిసారిగా 1952లో ఎన్నికయ్యారు. వీరు 1975లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు రెండోసారి ఎన్నికయ్యారు. వీరు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. వీరు గోరా అభిమానిగా హేతువాద ఉద్యమంలో చేరి గాంధీ, మార్క్స్, గోరా లలోని మొదటి అక్షరాల పేరుతో తన పేరును "గామాగో" గా మార్చుకున్నారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2002, జనవరి 20 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 84 సంవత్సరాలు .

## 2. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ దివి శంకరయ్యగారి మృతిపట్ల

2) " ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ దివి శంకరయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. "

శ్రీ దివి శంకరయ్య గారు 1972-78 సంవత్సరాలలో ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిథ్యం వహించారు. వృత్తి రీత్యా వ్యవసాయ దారుడైన శ్రీ శంకరయ్య గారు " విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు" ఉద్యమంలో, సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉద్యమంలో పాల్గొన్నారు. మరియు మత్స్యకారులకు సముద్ర తీరపు భూమిని పంపిణీ చేయించడంలో తీవ్రమైన కృషి చేశారు. వీరు గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా, మండల పరిషత్ అధ్యక్షులుగా గ్రామాభివృద్ధికి, మండలాభివృద్ధికి కృషి చేశారు.

వీరు గుండెపోటుతో బాధపడుతూ, 2002 ఫిబ్రవరి 17 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 59 సంవత్సరాలు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ , రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాం .

(సభ రెండు నిమిషముల పాటు మౌనం పాటించింది.)

MADAM SPEAKER: Now, Calling Attention.

## ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయము
## అనంతపురం జిల్లాలోని రెడ్డిపల్లి సబ్-సెంటర్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చుట గురించి

Dr. N. JANARDHAN REDDY: Madam Speaker, Government under the policy of sanctioning at least (1) one PHC in every Mandal, issued orders sanctioning (54) new PHCs in (54) Mandals which are not having PHCs. The names of the Mandals only are mentioned in which new PHCs are sanctioned. One PHC in Nallamada Mandal of Ananthapur district is sanctioned in the said order. The location of the newly sanctioned PHCs is to be identified. A decision will be taken shortly.

As a policy of providing at least (1) referral Institution in each of the Assembly Constituencies (40) PHCs are transferred from the control of the Director of Health to the control of the Commissioner, A.P. Vaidya Vidhana Parishad in G.O. Ms. No.355/H.M & F.W (C1) Dept., dt. 12.09.2001 for upgradation into 30 bedded referral institutions. Due to the transfer of (40) PHCs for upgradation some more mandals became Mandals without PHCs. A proposal for sanctioning (31) new PHCs is under active consideration of the Government during the current financial year 2001-2002. Necessary budget provision is available for (85) PHCs in this year. 54 new PHCs are already sanctioned and 31 new PHCs are going to be sanctioned shortly.

The new PHC sanctioned for Nallamada Mandal is proposed to be located at Reddipally village of the Mandal which will be decided while finalising the location of the (54) new PHCs. The Sub-Centre at Reddipally Village now fu_ênctioning will__ continue to function as Sub-Centre in addition to the newly sanctioned PHC.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ)ః మేడమ్ స్పీకర్, అనంతపురం జిల్లాలో చాలా వెనకబడిన ప్రాంతమైన నల్లమడలో ముప్పై పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు ఇచ్చినందుకు ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే స్థానంలో వున్న పిహెచ్సి ను ప్రక్కన వున్న రెడ్డిపల్లికి షిఫ్ట్ చేయడానికి ప్రపోజల్స్ పెట్టాం, అక్కడ కనీస వసతులున్నాయి, మంత్రిగారు అతి తొందరగా ఆ పిహెచ్సి కి సంబంధించి అనుమతి మార్పులు చేయవలసిందిగా కోరుతున్నాను.

రెండవది, కొండకొమర్లలో నాలుగువేల జనాభా పైన వున్నది. ఎస్.సి, ఎస్.టి. లు ఎక్కువగా వున్నారు. దాని ప్రక్కనే 25 పల్లెలున్నాయి, ఇక్కడ కూడా కనీస వసతులున్నాయి. దానిని డిస్పెన్సరీగా మార్చాలని కోరుతున్నాను. మూడవదేమంటే, అనంతపురం జిల్లాలో చాలా మంది మెడికల్ ఆఫీసర్లు ఈ మధ్య కాలంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిషన్, గైనకాలజీ, ఆస్తమాలజిస్టులు వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా వైద్య విధాన పరిషత్కుగాని, మెడికల్ కాలేజీల్లో టీచింగ్ ఫ్యాకల్టీగా కొంతమంది పి. జి. కోర్సులకు వెళ్లడం వల్ల దాదాపుగా 47 పోస్టులు ఖాళీగా వున్నాయి. అన్ని పిహెచ్సిలలో సరైన వైద్య సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దానిని గమనించి తొందరగా కాంట్రాక్ట్ బేసిస్ మీద ఆ పోస్టులు భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను.

అనంతపురం జిల్లాలో ఈ మధ్యనే ఒక దుర్ఘటన జరిగింది. నలుగురు పేద మహిళలు మరణించడం వల్ల ట్రాన్స్ఫెరో లేబరేటరీస్(ఒంగోలు) జారీ చేసిన బి–12 సైనకోబాల్ ఇంజెక్షన్ను రాష్ట్రవ్యాప్తంగా నిషేధించారు. ఈ వాయల్స్ రాష్ట్రంలో చాలా ఎక్కువగా వున్నాయి. అవి ఎక్స్పైర్ అయ్యే అవకాశం వుంది కాబట్టి తిరిగి వాడేదానికి ఆదేశాలు జారీ చేస్తున్నారా?

(శ్రీ ఎం . వి. కృష్ణా రావు అధ్యక్ష స్థానంలో వున్నారు. )

శ్రీమతి ఎ. శారదాంబ (కల్యాణ్దుర్గ్)ః అధ్యక్షా, మా అనంతపురం జిల్లాలోని రెడ్డిపల్లిలో సబ్సెంటర్ వున్నది, దానిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి . రాజ్యలక్ష్మి(సర్పూర్)ః అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాలో సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్నగర్ టౌనులో ఎప్పటి నుంచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వున్నది. ఇది కాగజ్నగర్ టౌనుకు, మండల కేంద్రానికి వైద్య సహాయం అందిస్తు న్న దృష్ట్యా ఎక్కువ శాతం ప్రజలు వైద్య సేవలు పొందడంకోసం గతంలో నేను దీన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఎందుకంటే అక్కడ ఎక్కువ జనాభా వున్న దృష్ట్యా దాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మ.12.30

శ్రీ యస్. రఘురామిరెడ్డి: అధ్యక్షా, కడప జిల్లా, మైదుకూరు నియోజకవర్గంలోని పిహెచ్‌సిని 30 బెడెడ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేశారు. వనిపెంటలో యల్‌యఫ్ డిస్పెన్సరీ వుంది. దాన్ని పిహెచ్‌సిగా కన్వర్ట్ చేయాలని , ఇంతకుముందు గవర్నమెంట్‌కు ప్రపోజల్స్ పంపించాము. దానికి సంబంధించి ప్రభుత్వం యింకా నిర్ణయం తీసుకోలేదు. దాదాపు ఆరువేల జనాభా గల ఈ గ్రామంలో పిహెచ్‌సి చాలా అవసరం . రు. 2 లక్షలు కంట్రిబ్యూషన్‌గా యివ్వడానికి అక్కడి ప్రజలు కూడా ముందుకు వచ్చారు. పిహెచ్‌సిని మైదుకూరు నుండి వనిపెంటకు ి షిఫ్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. యం . పెదరత్తయ్య(ప్రత్తిపాడు): అధ్యక్షా, పిహెచ్‌సిగా వున్న దాన్ని అప్‌గ్రేడ్ చేసి 30 పడకల హాస్పిటల్‌గా మార్చినప్పుడు అదే మండలంలో వున్న పిహెచ్‌సిని వేరే విలేజ్‌కి షిఫ్ట్ చేయాలనే పాలసీ ఏదయినా వుందా? మంత్రిగారు దయచేసి తెలియజేయాలి.

శ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట): అధ్యక్షా, కడప జిల్లాలోని నందలూరులో ఒక పిహెచ్‌సి వుంది. ఆ జిల్లాలో మండలానికి ఒక పిహెచ్‌సి వుంది. నందలూరు రూరల్ మండలం. ఆ మండలంలోని మేజర్ పంచాయతీ నాగిరెడ్డిపల్లెలో 18 వేల జనాభా వుంది. అక్కడున్న సబ్ సెంటర్‌ను పిహెచ్‌సిగా మార్చడం కోసం కడప డియంహెచ్‌వో ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించారు. అక్కడ మంజూరు చేసే ప్రపోజల్ ఏమయినా వుందా? సర్వే ప్రకారం అక్కడ 58 శాతం వరకు యస్‌సి, యస్‌టి జనాభావున్నారు. అక్కడి సబ్ సెంటర్‌ను పిహెచ్‌సిగా మార్చవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్.యస్.డి.పి. అప్పల నరసింహరాజు: అధ్యక్షా, ఆర్. పాలవలసలో పిహెచ్‌సి శాంక్షన్ అయి రెండున్నర సంవత్సరాలు అయింది. ఆర్. పాలవలస భీమిలీ రూరల్ మండలంలో వుంది. దాన్ని ఎయన్‌యం సబ్ సెంటర్‌లో నడుపుతున్నారు. అందువల్ల భవనానికి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా భీమునిపట్నంలో 30 పడకల ఆసుపత్రి వుంది. అక్కడికి ఎక్స్‌రే యూనిట్ పంపించారు. రూమ్ కూడా రెడీ చేశాము. ఎక్స్‌రే డిఫాల్ట్ వుందని గవర్నమెంట్ తీసుకుంది. ఇప్పటికి మూడు సంవత్సరాలు అయింది. ఈయొక్క 30 పడకల ఆసుపత్రిలో తిరిగి ఎక్స్‌రే సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి): అధ్యక్షా, సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట మునిసిపాలిటీలో 50 పడకల హాస్పిటల్ వుంది. పటాన్‌చెరు ప్రాంతంలో కాలుష్యం చాలా ఎక్కువగా వుంది. ఆప్రాంత ప్రజలు హాస్పిటల్ లేక బాధపడుతున్నారు. అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ కూడా వచ్చింది. ఆ యిన్‌కం సోర్స్ కూడా వున్న హాస్పిటల్ యిది. భానూరులో పిహెచ్‌సి యిచ్చామని అంటున్నారు. అది ఏమయింది? మంత్రిగారు ఈ కార్యక్రమాన్ని యిమీడియేట్‌గా చేపట్టాలి. పేద ప్రజానీకాన్ని ఆదుకోవడం కోసం తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. అనేక మేజర్ గ్రామపంచాయతీలు వున్నాయి. వాటన్నింటిలో పిహెచ్‌సిలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. కె. రేవతీపతి(టెక్కలి): అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా, టెక్కలి నియోజకవర్గం లోని నందిగామ మండలం రాష్ట్రం మొత్తంలోనే మూడవ పెద్ద మండలం . ఈమండలంలో ఒకే ఒక పిహెచ్‌సి వుంది. ఆ పిహెచ్‌సి బిల్డింగ్ లేక దీనావస్థలో వుంది. గవర్నమెంట్ సైట్ కూడా ఎలాట్ చేసింది. సుమారు 70 వేల పాపులేషన్ వున్న ఈ మండలంలో 12 వేల గిరిజన పాపులేషన్ వుంది. ఎవరయినా వ్యక్తికి ప్రమాదం జరిగినా, లేదా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకోవాలన్నా తీవ్ర యిబ్బంది ఏర్పడే పరిస్థితి వుంది. హాస్పిటల్‌కు వెళ్లాలంటే అక్కడి వారు సుమారు 30 కిలోమీటర్లు వెళ్లవలసి వస్తోంది. 70 వేల జనాభా వున్న ఆ మండలంలో ప్రైవేట్ హాస్పిటల్ కూడా లేని పరిస్థితి వుంది. కాబట్టి నందిగామ మండలంలోని పిహెచ్‌సికి బిల్డింగ్ శాంక్షన్

చేయవలసిందిగా, 30 బెడెడ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయవలసిందిగా కోరుతున్నాను. టెక్కలి పక్కనే వున్న పలాస మండలంలో ఒక్క పిహెచ్‌సి కూడా లేదు. పలాస మండలంలో వున్న బ్రాహ్మణచర్ల 6000 జనాభా వున్న మేజర్ పంచాయతీ. అందువల్ల పలాస మండలానికి ఒక పిహెచ్‌సి కేటాయించి, దాన్ని బ్రాహ్మణపల్లిలో యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ: అధ్యక్షా, మాయొక్క మాడుగుల నియోజకవర్గంలో 30 బెడెడ్ హాస్పిటల్ వుంది. దాన్ని 50 పడకల ఆసుపత్రిగా మార్చవలసిందిగా అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేశాము. అంతేకాకుండా వడ్డాది గ్రామంలో సుమారు 20 వేల జనాభా వుంది. అక్కడ కొత్తగా పిహెచ్‌సి యిస్తామని గౌరవ మంత్రిగారు ఎస్యూరెన్స్ కూడా యిచ్చారు. అదేవిధంగా పెదవాకాడు లోని పెహెచ్‌సికి భవనాలు లేవు. దానికి సైట్ కూడా యివ్వడం జరిగింది. అంతేకాకుండా మా నియోజకవర్గంలో సబ్ సెంటర్‌గా వున్నదాన్ని పిహెచ్‌సిగా మార్చవలసిందిగా అనేక పర్యాయాలు రిప్రజెంటేషన్ కూడా యిచ్చాము. అది మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, చిలకలూరిపేట మండలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎలాట్ చేయలేదు. చిలకలూరిపేట మండలంలోని మేజర్ పంచాయతీగా వున్న గ్రామాన్ని తీసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): అధ్యక్షా, బాపట్ల కాన్‌స్టిట్యుయెన్సీ హెడ్‌క్వార్టర్స్‌లో ఏవయితే హాస్పిటల్స్ వున్నాయో అవి గతంలో డైరెక్టరేట్ క్రింద వుండడంవల్ల అభివృద్ధికి నోచుకోలేదు. మిగతా ప్రాంతాలలో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి భవనాలు, కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడం జరిగింది. మా నియోజకవర్గంలో వున్న పొన్నూరు పట్టణంలో వున్న హాస్పిటల్ గతంలో డైరెక్టరేట్ క్రింద వుండడం వల్ల ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. నేను గౌరవమంత్రిగారిని కోరుతున్నాను. కాన్‌స్టిట్యుయెన్సీ హెడ్ క్వార్టర్స్‌లోని 40 హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేయడానికి జీవో యిస్యూ చేశామని మంత్రిగారు ఏదయితే చెప్పారో, దానికి సంబంధించి మా పొన్నూరు హాస్పిటల్‌ను కూడా యిన్‌క్లూడ్ చేసి కావలసిన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. దాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ జి. ఉమ(తెనాలి): అధ్యక్షా, తెనాలి మండలంలోని ఎక్కువ జనాభా వున్న కొలకలూరు గ్రామంలో వైద్య సౌకర్యం లేదు. పేద, యస్‌సి, యస్‌టి, మైనారిటీ ప్రజలు వైద్య సౌకర్యం లేక బాధపడుతున్నారు. అక్కడ వీలయితే పిహెచ్‌సి, లేనట్లయితే కనీసం సబ్ సెంటర్ అయినా ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాసరావు(పోలవరం): అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లా పోలవరం నియోజకవర్గం హెడ్‌క్వార్టర్స్‌లో గతంలో 30 పడకల హాస్పిటల్ పెట్టడం జరిగింది. కానీ దానికి యిప్పటివరకు నిధులు ఏమాత్రం కేటాయించలేదు. వెంటనే నిధులు మంజూరు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కె. విజయమ్మ(బద్వేల్): అధ్యక్షా, బద్వేల్ నియోజకవర్గంలోని హెడ్ క్వార్టర్ అయిన బద్వేల్‌లో 18 పడకల ఆసుపత్రి వుంది. అది ఊరికి దూరంగా వుండడంవల్ల ప్రజలకు యిన్‌కన్వీనియెంట్‌గా వుంది. అక్కడికి వెళ్లడానికి రోడ్లు కూడా సరిగా లేవు. దీనికి సంబంధించి స్థల సేకరణ కూడా జరిగింది. అది డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ ఆధ్వర్యంలో వుంది. దాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

మ.12.40

శ్రీ ఎన్. గోపాలరావు (కొత్తూరు):- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా సీతంపేట మండలంలో బర్రిపాడు గ్రామంలో ఒక పి.హెచ్.సి.ని మంజూరు చేశారు. కాని భవన సదుపాయం లేక అక్కడి సిబ్బంది చాల ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి వెంటనే అక్కడి పి.హెచ్.సి.కి భవనాన్ని మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా, సీతంపేట మండలంలో మొత్తం మూడు పి.హెచ్.సి.లున్నాయి. వాటిలో ఒక్క లేడీ డాక్టర్ కూడ లేకపోవడం వల్ల గిరిజన ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఈ మూడు పి.హెచ్.సి.ల్లో ఒక దాంట్లో అయినా లేడీ డాక్టర్‌ను పోస్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం . వీర వెంకటసత్యనారాయణ(చింతపల్లి) :- అధ్యక్షా, చింతపల్లి నియోజకవర్గంలోని ఎ.ఎల్.పురం వద్ద గొల్లకొండ గ్రామంలో ప్రభుత్వ డిస్పెన్సరీ ఒకటి ఉంది. దానిని 30 పడకల ఆసుపత్రిగా మారుస్తామని గతంలో ముఖ్యమంత్రిగారు ఇక్కడకు వచ్చినపుడు హామీ ఇవ్వడం జరిగింది. ఈ ఏరియా అంతా అల్లూరి సీతారామరాజుగారు సంచరించిన ప్రదేశం . ఈ గ్రామం అటు ఏజెన్సీ ప్రాంతానికి ఇటు మైదాన ప్రాంతానికి మధ్యలో ఉంది. కాబట్టి, ఎ.ఎల్.పురంలో ఉన్న ప్రభుత్వ డిస్పెన్సరీని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):- ధన్యుడిని సార్. I have been trying to draw the attention of the Chair for the past ten days. అధ్యక్షా, మా జిల్లా యొక్క జాగ్రఫీ గురించి, డెమక్రసీ గురించి మంత్రిగారికి బాగా తెలుసు. ఆలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండలంలోని రాజోలి ఉంది. అక్కడ లక్ష జనాభా ఉంది. ఒక్క పి.హెచ్.సి. మాత్రమే ఉంది. అది ఆరోగ్య పరంగా అక్కడి ప్రజల అవసరాలను తీర్చలేకపోతున్నది. రాజులాగపెద్ద వద్ద 20 వేల పాప్యులేషన్ ఉంది. అక్కడి చుట్టుప్రక్కల ఉన్న మరో అయిదు గ్రామాలను కలిపి, అక్కడ ఒక పి.హెచ్.సి. ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. దానిని వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ఒక కాన్సెప్ట్ ఏమిటంటే, మండలానికి ఒక పి.హెచ్.సి. ఉండాలని. ఆలంపూర్ ఎర్స్ట్‌వైల్ తాలుకాలో వైద్య విధాన పరిషత్ హాస్పిటల్ ఉంది. అయితే, క్యాతూరులో కూడ ఒక పి.హెచ్.సి. ఉండాలని ప్రజలు ఎప్పటి నుండో ప్రభుత్వాన్ని కోరుతున్నా, ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. మూడవది, వైద్య విధాన పరిషత్ హాస్పిటల్ భవనం డైలాపిలేటెడ్ కండిషన్‌లో ఉండి ఎప్పుడైనా కూలిపోయే దశలో ఉంది. అప్పుడు మళ్లీ మంత్రిగారే వెళ్లి ఎక్స్‌గ్రేషియా ప్రకటించవలసి ఉంటుంది. కాబట్టి ఆ ప్రమాదం నుండి తప్పించుకొనేందుకుగాను భవన నిర్మాణానికిగాను కనీసం 2 కోట్ల రూ.లు అయినా మంజూరు చేసి నిధులు విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి):- అధ్యక్షా, మా పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి డివిజన్ హెడ్‌క్వార్టర్స్‌లో రెండు కోట్ల రూ.లతో 50 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించడం జరిగింది. దాంట్లో అయిదుగురు డాక్టర్లు మాత్రమే ఉన్నారు. అందులో మత్తు ఇచ్చే డాక్టర్ లేనందువల్ల ఆపరేషన్స్ జరగడం లేదు. నేను ఇటీవల ప్రధానమంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయిగారి జన్మదినాన్ని పురస్కరించుకొని, రోగులకు పళ్లు పంచిపెడదాం కదా అని ఆ హాస్పిటల్‌కు వెళ్లితే, కేవలం అయిదుగురు పేషెంట్లు మాత్రమే ఉన్నారు. తీసుకొని వెళ్లిన పళ్లను ఆఖరికి అక్కడ ఉన్న సిబ్బందికి పంచిపెట్టవలసి వచ్చింది. సిబ్బంది మాత్రం 100 మంది ఉన్నారు. నేను ఆ హాస్పిటల్‌కు ఛైర్మన్‌ను. నేను డాక్టర్స్‌తో మీటింగ్ పెడితే,మత్తు ఇచ్చే డాక్టర్ లేని కారణంగా ఆపరేషన్స్ జరగడం లేదని, దాని వల్ల రోగులు రావడం లేదని డాక్టర్స్ చెప్పారు. కాబట్టి మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఆ హాస్పిటల్‌లో వెంటనే మత్తు ఇచ్చే డాక్టర్‌ను నియమించవలసిందిగా కోరుతున్నాను. రెండవది, ఎలిగేడులో ఉన్న హాస్పిటల్‌ను పి.హెచ్.సి.గా మార్చవలసిందిగా కోరినప్పటికీ, ఇంతవరకు రిప్లయ్ లేదు.

డా. ఎన్. జనార్దన్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్న 294 నియోజకవర్గాల్లోనూ ఒక రిఫరల్ హాస్పిటల్ ఉండాలనే ఉద్దేశ్యంతో 40 పి.హెచ్.సి.లను 30 పడకల హాస్పిటల్స్‌గా కన్‌వర్ట్ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎప్పుడయితే 40 పి.హెచ్.సి.లను ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ క్రింద తీసుకొంటామో, వేరే మండలాల్లో ఎక్కడయినా పి.హెచ్.సి.లు

అవసరమయితే, మళ్ళీ పి.హెచ్.సి.లు శాంక్షన్ చేయడం జరుగుతుంది. రఘునాథరెడ్డిగారు మాట్లాడుతూ, కొండమర్లలో ఇంకొక పి.హెచ్.సి. కావాలన్నారు. అదే విధంగా బ్యాక్‌లాగ్ వేకన్సీల గురించి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పిహెచ్‌సిల్లోనూ, వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్‌ల్లోనూ, టీచింగ్ హాస్పిటల్స్‌లోనూ ఉన్న ఖాళీలన్నింటిని కంట్రాక్టు పద్ధతిలో గాని ఇతరత్రా గాని భర్తీ చేయడం జరుగుతుంది. అదే విధంగా, బి-12 ఇంజక్షన్‌ను ఆనాడు కంప్లయింట్ వచ్చిన తరువాత ఆపు చేయడం జరిగింది. దానిని మళ్ళీ అనలైజ్ చేయించి, ఒకవేళ సక్రమంగా ఉంటే, దానిని కూడ వాడేందుకు ఆదేశాలు ఇస్తాం . రాజలక్ష్మీగారు సిర్పూర్ కాగజ్‌నగర్ టౌన్‌లో 30 పడకల హాస్పిటల్ కావాలని చెప్పారు. ఇంకా చాల మంది గౌరవసభ్యులు చెప్పినదంతా నోట్ చేసుకోవడం జరిగింది. వాటన్నింటిని సానుభూతితో పరిశీలించి, ప్రభుత్వం ఏంతమేరకు చేయగల్గితే అంత మేరకు ఖచ్చితంగా చేసి మీకు సహాయం చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌ.సభ్యులకు మనవి చేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

CHAIRMAN: The remaining matters under rules 74 and 304 are postponed.

## 2002-2003వ సం .పు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ (నాలుగవ రోజు)

డా. కె. హరిబాబు :- అధ్యక్షా, 2002-03 సంవత్సరానికి సంబంధించిన మన రాష్ట్ర బడ్జెట్‌లో ఉన్నటువంటి రెవెన్యూ లోటు గురించి, ద్రవ్య లోటు గురించి, అట్లాగే, రెవెన్యూ ఖర్చుల పెరుగుదల ఎక్కువుగా ఉన్నదనే దాని గురించి, క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్ పెరగకపోవడం గురించి, రాష్ట్ర అవసరాలకు మనం వివిధ మార్గాల ద్వారా తీసుకొన్నటువంటి అప్పు మీద మనం నియంత్రించవలసిన పరిమితి గురించి, ఆర్థిక క్రమశిక్షణను పాటించవలసిన అవసరాన్ని గురించి నేను గత సమావేశాల్లో మాట్లాడటం జరిగింది. ఈ రోజున మిగిలిన కొన్ని విషయాలను మీ ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తాను అధ్యక్షా.

ఈవేళ బడ్జెట్ మీద ప్రసంగం చేసేటప్పుడు 40 వేల కోట్ల రూపాయాలను మన రాష్ట్ర అవసరాల కోసం వివిధ పద్దుల క్రింద ఖర్చులను ప్రతిపాదించినపుడు, సహజంగా ఏ శాఖ గురించి మాట్లాడటానికి ప్రయతం చేసినా, అవసరాలు చాల ఉన్నాయి. ఇంకా కొన్ని నిధులు కేటాయిస్తే బాగుంటుందనే సూచనలు రావడం సహజం . అయితే, నేను ఉన్న వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ఈ శాఖకు నిధులు పెంచండి, ఇంకో శాఖకు తగ్గించండి అనే సామాన్య సూచనల జోలికి పోకుండా, కొన్ని మౌలిక అంశాలను సభ దృష్టికి తీసుకొని రావడానికి ప్రయత్నిస్తాను.

అధ్యక్షా, శాసనసభకు సమర్పించినటువంటి ఆర్థిక సర్వేలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడుతూ, మూడు ప్రధానమైనటువంటి గ్రోత్ ఇంజన్స్ గురించి చెప్పడం జరిగింది.

**మ.12.50**

అందులో ముఖ్యమైనవి వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు (సర్వీసెస్).

ఈ రంగాల యొక్క విశిష్టత గురించి, ప్రాముఖ్యత గురించి, అవసరాన్ని గురించి నేను సవివరంగా చెప్పాల్సిన అవసం లేదని భావిస్తున్నాను. నిన్న పార్లమెంటులో కూడా మన దేశానికి సంబంధించిన ఆర్థిక సర్వే ఉంచడం జరిగింది. అందులో గడుస్తున్న సంవత్సరం పారిశ్రామిక మాంద్యాన్ని ఎదుర్కొందని, పారిశ్రామిక వృద్ధి రేటు 2.3 శాతం ఉండగా మిగిలిన రెండు రంగాలలో వ్యవసాయం 5.7 శాతం పెరిగిందని, సేవారంగం 6.5 శాతం పెరిగిందని చెప్పారు. తద్వారా దేశం పారిశ్రామిక మాంద్యాన్ని కూడా తట్టుకుని వ్యవసాయంలో వృద్ధి రేటు రావడం వల్ల మన దేశ జిడిపి 5.4 శాతం పెరిగింది. మనది వ్యవసాయక దేశం. ఏ రంగంలో ఇబ్బంది కలిగినప్పటికీ వ్యవసాయం సక్రమంగా ఉంటే మన జిడిపి కి గాని, జిఎస్‌డిపి కి గాని ప్రమాదం

ఉండదని తెలియజేస్తున్నాను. కాబట్టి వ్యవసాయ రంగం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. దాని మీద దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. అందుకు తగు నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. నేను మన రాష్ట్ర బడ్జెటులో ప్రస్తావించిన రెండు అంశాలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. ఈరోజున్న ప్రపంచీకరణ సవాళ్లను ఎదుర్కోడానికి వ్యవసాయదారులను ఆ విధంగా మానసికంగా సంసిద్ధం చేయడానికి వ్యవసాయ అభివృద్ధి నిధికి రూ.75 కోట్లను కేటాయించారు. ఈ ఆలోచన సరైన దృక్పథంలో ఉందని మనవి చేస్తున్నాను. ఇందులో ఒక మాట చెప్పారు. ఈ నిధిని వ్యవసాయక ఉత్పాదక రేటును పెంచుకోవడం కోసం ఉద్దేశించామని అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖా మంత్రి గారి దృష్టికి తెచ్చేది ఏమిటంటే, ఈరోజు మన రాష్ట్రంలో నీటి పారుదల ద్వారా అనేక లక్షల ఎకరాలకు నీరందిస్తూ వ్యవసాయానికి సహాయపడుతున్నాం. మనకు ప్రధానమైనది వరి పంట. ఈరోజు మనం ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చాము, సాగులో ఉన్నదెంత, దిగుబడి సరిగా వస్తున్నదా లేదా అనే విషయాలు చూడాలి.

రాష్ట్రంలో వివిధ జిల్లాలను పరిశీలిస్తే, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలలో వరి దిగుబడి చాలా తక్కువగా ఉంది. మహబూబునగరు జిల్లాలో కూడా తక్కువ ఉంది. కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలు, గుంటూరు జిల్లాలలో కొంచెం బాగా ఉంది. తెలంగాణాలో కరీంనగరు జిల్లాలో దిగుబడి బాగా వుంది. నేను మనవి చేసేది, నీరివ్వడం కొన్ని జిల్లాలకు ఆలస్యం అయినప్పటికీ మనకున్న వనరులతో ఏ జిల్లాకు ప్రొడక్టివిటీ తక్కువగా ఉందో ఆ జిల్లాలో సరైన చర్యలు తీసుకోవడం ద్వారా మిగిలిన అభివృద్ధి చెందిన జిల్లాలలో ఉత్పత్తి పెంచుకోగలిగితే రైతుకు లాభదాయకంగా ఉంటుంది. ఏ పంట అయినా ఎకరానికి 10 బస్తాల ఖర్చు అయితే, 10 కంటే ఎక్కువ బస్తాలు పండించినపుడే రైతుకు లాభదాయకంగా ఉంటుంది. 15 బస్తాలు పండితే, 5 బస్తాలు లాభం వచ్చినట్టు. 20 బస్తాలు పండితే 10 బస్తాలు లాభం. 30 బస్తాలు పండితే 20 బస్తాలు లాభం మిగులుతాయి. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలంటే ఉత్పాదకత మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మేలైన విత్తనాలను ఇవ్వడం ద్వారా, మంచి వ్యవసాయ పద్ధతులు రైతులకు తెలియజేయడం ద్వారా ఆ పద్ధతులను అవలంభించేలా చేయడం ద్వారా ఉత్పాదకత పెంచడం జరుగుతుంది. ఆ విధంగా వ్యవసాయంపై దృష్టిని కేంద్రీకరిస్తే మన రాష్ట్ర అభివృద్ధి జిడిపికి, వ్యవసాయ వృద్ధి రేటు ఉపయోగకరంగా ఉంటుంది.

ఇంకో విషయం. To assist and make the farmers to face the challenges of WTO....మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌కు రూ.10 కోట్లు కేటాయించారు. ఇది చాలా మంచి విషయం. అంటే రూ.10 కోట్లు సరిపోతుందని కాదు. రైట్ డైరెక్షనులో ఆలోచిస్తున్నామని. రూ.10 కోట్లు నుంచి నిధులు కేటాయించి, ప్రపంచ వాణిజ్య సంస్థ విధానాల ద్వారా ఆంధ్రప్రదేశ్ రైతులకు ఇబ్బందులు వస్తే వాటిని తొలగించడానికి మేము రైతాంగానికి దన్నుగా ఉన్నామని మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ద్వారా ఇచ్చినది హర్షించదగినది.

ఈరోజు అగ్రికల్చర్ పోలసీని రీఓరియంట్ చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం డబ్ల్యు.టి.ఓ.కి అనుగుణంగా ప్రమాణాత్మక ఆంక్షలను ఎత్తివేసినందువల్ల భారతదేశంలోకి విదేశీ వ్యవసాయోత్పత్తులు దిగుమతి అవుతాయని, రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొనబోతున్నారని భయాందోళనలు చాలా ఎక్కువగా ఉన్నాయి మన దేశంలో. మనం భయపడ్డాం. అయితే కేంద్ర ప్రభుత్వం రైతుల హక్కులను పరిరక్షించడానికి ఇవి విరుద్ధంగా ఉన్నాయని, వాటిని పర్యవేక్షించడానికి ఒక వ్యవస్థ పని చేస్తుందని పార్లమెంటు నివేదిక ద్వారా తెలుస్తోంది.

ఈరోజు మన దేశంలో వ్యవసాయ దిగుమతులు 2000-2001 సంవత్సరంలో 6 బిలియన్ల అమెరికా డాలర్లు జరిగితే, 2001-2002కు వ్యవసాయ దిగుమతులు 6 బిలియన్ల నుంచి 1.8 బిలియన్ల డాలర్లకు తగ్గిందని ఆర్థిక సర్వేలో వచ్చింది. ఇది

చాలా హర్షించదగినది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిఘా ఉంచి రైతు శ్రేయస్సు కోసం దిగుమతి సుంకాలు విధిస్తూ, రైతాంగం హక్కులను పరిరక్షించడానికి ప్రయత్నించడం సత్ఫలితాలను ఇచ్చింది.

ఇంకొక్క విషయం. ఈ దిగుమతి అయిన 1.8 బిలియన్ అమెరికన్ డాలర్ల వ్యవసాయ దిగుమతులను పరిశీలిస్తే అవి రెండు ప్రధానమైనవి. ఒకటి – వెజిటబుల్ ఆయిల్. రెండవది, పల్సెస్. అంటే వ్యవసాయ రంగంలో మనం ఉత్పత్తి చేసే నూనె గింజలు, పప్పు ధాన్యాలు దేశ అవసరాలకు చాలడం లేదన్నమాట. కనుక మనం విదేశాల నుంచి వాటిని దిగుమతి చేసుకుంటున్నామని గణాంకాల వివరాల ద్వారా తెలుస్తోంది. కాబట్టి నేను వ్యవసాయ శాఖా మంత్రి గారికి సూచన చేసేది, ఏ ఉత్పత్తు లైతే తగ్గు ముఖం పట్టి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామో, ఆ పంటల మీద దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పల్సెస్, వెజిటబుల్ ఆయిల్‌ల ఉత్పత్తిని పెంచడం కోసం చర్యలు తీసుకుంటే విదేశీ మారకద్రవ్యాన్ని రక్షించుకున్నవాళ్లం అవుతాం.

అట్లాగే, ఇంకొక్క విషయం బయట పడింది. ఈరోజు దేశంలో గత సంవత్సరం ఆహారధాన్యాల ఉత్పత్తి 195.9 మిలియన్ టన్నులు ఉంటే, ఈ సంవత్సరం అది 209.2 మిలియన్ టన్నులు జరిగింది. అంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగింది. అయితే గతంలో జరిగినట్లు ఉత్పత్తి చేసుకున్నప్పటికీ మనకు అవసరానికి మించి న ఉత్పత్తిని ఎగుమతి చేయడానికి కావలసిన చర్యలు మనం తీసుకున్నా ఆ కార్యక్రమం ఈ సంవత్సరం సత్ఫలితాలను ఇవ్వలేదు.
మ . 1 . 00

గతంలో మనం బియ్యం ఎక్కువగా ఎగుమతి చేయగలిగేవాళ్లం . గడచిన సంవత్సరం కొన్ని కారణాల వలన అంతర్జాతీయ మార్కెట్‌లో వచ్చిన మార్పుల దృష్ట్యా బియ్యం ఎగుమతి రాష్ట్రం నుండి ఎక్కువగా చేసుకోలేక పోయాము . Threfore, I stress upon the need to urgently reorient the agricultural policy. కాబట్టి నేను సూచించేది ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతుంటే మన దేశంలో గానీ , రాష్ట్రంలో గానీ వ్యవసాయ విధానాన్ని పునస్సమీక్షి ంచి మన ప్రయారిటీ ఫుడ్ గ్రెయిన్స్ మీద నుండి మిగతా ఉత్పత్తుల మీదకు దృష్టి కేంద్రీకరించడం వలన ఎక్కువ ఉపయోగం పొందే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను . ఇది ప్రధానంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను . ఇంకొక విషయం కూడా చెప్పారు . ఎగుమతుల విషయంలో తప్పకుండా ఆలోచిస్తామని చెప్పారు . వివిధ ప్రాంతాలలో అగ్రి ఎక్స్‌పోర్ట్ జోన్స్ మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి ప్రోత్సహించడం అనేమాట చాలా సంతోషదాయకం . ఈ దేశంలో మనకున్న శక్తి 70 శాతం మంది ఏ ఏ వృత్తుల మీది ఆధారపడి బ్రతుకుతున్నా రు అంటే కష్టపడి పనిచేసే రైతుకూలీలు, రైతులు మనకు అత్యధిక విదేశీమారక ద్రవ్యం ఆర్జించగలిగిన శక్తి గా వున్నారు . వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేయడం ద్వారా నెట్ ఫారిన ఎక్స్ఛేంజి మనం పొందే అవకాశం ఉంది కాబట్టి దీనిమీద దృష్టి పెట్టాలని మనవిచేస్తున్నాను . దీనికి ఉన్న విధానాలు చూచినపుడు హార్టికల్చర్ ద్వారా పండ్ల ఉత్పత్తి, ఆక్వా కల్చర్ ద్వారా చేపలు, రొయ్యలు, ఇవి కాక కూరగాయలు, పండ్లు, సెరి కల్చర్ విషయం ఆలోచిస్తే వివిధ రంగాలలో ఉత్పత్తి ఎగుమల కోసం ఉద్దేశించబడిన వాటిని అమ్మకం చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . అదృష్టవశాత్తు మనకు కొన్ని ప్రత్యేకమైన పంటలు ఉన్నాయి . నూజివీడు రసం మామిడిపండు, బంగినపల్లి మామిడిపండు ప్రపంచంలో ఏ దేశస్థుడికైనా ఒకసారి రుచి చూపిస్తే వదిలే పరిస్థితి ఉందా అధ్యక్షా . ఒకసారి రుచి చూచినవాడు మరొకసారి బంగినపల్లి మామిడిపండు గురించి గానీ , నూజివీడు రసాల గురించి కానీ మర్చిపోయే పరిస్థితి లేనపుడు ఈ అవకాశాన్ని మనకు ఉపయోగకరంగా చేసుకోలేకపోతే అది మన తప్పు అవుతుంది . నేను మనవిచేసేది ఈ ప్రత్యేకమైన మంచి ఉత్పత్తులు మన రాష్ట్రంలో ఉన్నాయి . ఆ ఉత్పత్తి రుచులు ప్రపంచానికి చూపించేదానికి ప్రభుత్వం చర్యలు తీసుకోండి . డిమాండ్ పెంచండి . ఎగుమతి అవకాశాలు కల్పించండి . ఎక్కువ ఎగుమతులు చేయండి . ఆర్థికంగా మన రాష్ట్రాన్ని బలోపేతం చేయండని

వ్యవసాయశాఖ మంత్రిగారికి మనవిచేస్తున్నాను . ఈరోజు పండ్లు, కూరగాయలు పండించే దేశాలలో మనది చాలా అగ్రగామి దేశం . దురదృష్టం ఏమిటంటే, నిల్వచేసుకునే సామర్థ్యం లేక అత్యధికంగా నష్టపోతున్న దేశాలలో మనం మొదటివారం . ఉత్పత్తి చేస్తున్నాము . దానికి సరైన పద్ధతిలో వినియోగించుకోలేక పోతున్నాము . ప్రభుత్వం నిల్వసౌకర్యం కలిగించి ఉత్పత్తి సరైనరీతిలో ఉపయోగించుకునే విధాన్నా గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను . మరొక ప్రధానమైన విషయం మన రాష్ట్ర ఆర్థికవ్యవస్థలో ప్రముఖపాత్ర పోషించేది మత్స్యపరిశ్రమ . చేపలు, రొయ్యలు వీటిగురించి మత్స్యశాఖ మంత్రిగారికి తెలుసు . వారే మత్స్యకారులు . వారికి చేపల పడవలు ఏవిధంగా నడుస్తాయి, చేపలవేట ఏవిధంగా నడుస్తుంది అనే విషయాలు బాగా తెలుసు . ఈ రోజు మన రాష్ట్రం మత్స్యసంపదలో చాలా అగ్రగామిగా ఉంది . మనకు ఇచ్చిన ఆర్థిక సర్వేలలో మత్స్యశాఖ గురించి చెబుతూ, The State occupies an important place in export of modern products. The total value of exports is about Rs.2300 crores, that is about 40% of the total value of exports from the country. ఈరోజు మనకున్న సముద్రతీర ప్రాంతాన్ని సరైన విధానంలో ఉపయోగించుకుంటే బ్రాకిష్‌వాటర్ కల్చర్ ద్వారా విదేశాలలో అత్యంత గణనీయమైన ఉత్పత్తులను ఎగుమతి చేయడం, అమెరికా, జపాన్, యూరప్ దేశాలలో ఎగుమతి చేస్తూ, దేశంలో రు 6300 కోట్ల ఎగుమతి అయితే, మన రాష్ట్రంలో రు 2300 కోట్ల ఎగుమతి అవుతుందంటే ఏ రకంగా ఇది ముందుకు పోతున్నదో ఆలోచించాలి . పేద మత్స్యకారులు చేపలవేట, రొయ్యలవేట, బ్రాకిష్ వాటర్, ఉప్పునీటి కయ్యలలో రొయ్యలు పెంచి మన రాష్ట్రానికి విదేశీ మారక ద్రవ్యం తెస్తున్నారు అంటే గ్రామీణ ప్రాంతాలలో మత్స్యపరిశ్రమకు ఎంత ప్రాచుర్యం చోటుచేసుకుందో అర్థం చేసుకోవచ్చు . మన రాష్ట్రానికి 974 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది . అనేక మత్స్యకార గ్రామాలు ఉన్నాయి . వేలసంఖ్యలో పడవలు నడిపిస్తూ చేపలవేట మీద ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు ఉన్నాయి . ఈరోజు ప్రభుత్వదృష్టికి తెచ్చేది ఏమిటంటే, రాను రాను చేపలవేట లాభసాటిగా లేకుండా పోతున్నది. మర పడవలకు ఉపయోగించే డీజిల్‌ధర పెరిగిపోతూ ఉంది . ఇన్‌పుట్స్ కాస్ట్ కూడా పెరుగుతూ ఉంది . ఎక్కువగా వేటాడడం వలన సముద్రంలో తిరిగే సంపద తగ్గిపోతున్నది . సెప్టెంబరు 11న డబ్ల్యు టి సి మీద జరిగిన తీవ్రవాద కార్యకలాపాలు ప్రపంచంలో మన ఎగుమతులు జరుగుతున్నప్పటికీ ధరలు పడిపోతున్నాయి . మత్స్యకారులకు వచ్చేధర తగ్గిపోతున్నది . ఇన్ని ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి మిగతా రాష్ట్రాలలో ఏ విధంగా పేద మత్స్యకారులకు మరపడవలు సహాయం చేస్తున్నారో, కర్ణాటకలో గాని, గుజరాత్‌లో గానీ, గోవాలో గానీ చేపల పడవలకు ఉపయోగించే డీజిల్ మీద సేల్స్‌ట్యాక్స్ ఎగ్జంప్ట్ చేసే విధానం ఉంది . దీనిపై కేంద్రప్రభుత్వం ఏ రాష్ట్రంలో అయితే ఈ సహాయం అందిస్తున్నారో ఆ రాష్ట్రాలలో వారికి సెంట్రల్ ఎక్సయిజ్ నుండి మినహాయంపు ఇస్తున్నారు . కేంద్రప్రభుత్వం ఇచ్చే సహాయాన్ని మన పేద మత్స్యకారులు పొందాలంటే రాష్ట్రప్రభుత్వం ముందుకువచ్చి డీజిల్‌మీద అమ్మకంపన్ను రద్దుచేస్తే కేంద్రం నుండి వచ్చే సహాయం వలన మన మత్స్యకారులకు ఉపయోగపడుతుంది . కేంద్రం నుండి సహాయం పొందాలంటే మనం కూడా ఈ చర్యలు తీసుకోవాలి . దీనిద్వారా మత్స్యకారులకు సహాయం చేయాలి . చేపలవేట లాభసాటి వృత్తిగా చేయాలనీ, రు 2 వేల కోట్ల పైబడిన మత్స్య ఉత్పత్తులను ఇంకా పెంచడానికి చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ మంత్రిగారిని కోరుతున్నాను . ఎకనమిక్ సర్వే రిపోర్టులు ఎనలైజ్ చేసేప్పుడు కొని ఇబ్బందులు ఎదురవుతున్నాయి . ఒకచోట మత్స్య ఉత్పత్తులు ఈ రాష్ట్రానికి సబంధించి రు 2300 కోట్లు పెరుగుతున్నాయి అన్నారు . పేజి 45, పేరా 5 . 55 లో అన్నారు . మరొకచోట కమీషనర్ ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ వారు రాష్ట్రం నుండి జరిగే ఎక్స్‌పోర్ట్ గణాంకాలు పేజి 71 లో చూస్తే లెదర్, యానిమల్ అండ్ మెరైన్ ప్రొడక్ట్స్ కు 2000 2001 కి గాను రు 1130 కోట్లు మాత్రమే చూపిస్తున్నారు . ఇటువంటి తేడా ఎందుకు వస్తున్నది ? ఈ గణాంక వివరాలు సేకరించడంలో ఒక శాఖకు మరొక శాఖకు సంబంధం లేకుండా పోతుంది, లేకపోతే కో ఆర్డినేషన్ లేదా ? ఎందుకు ఇటువంటి తప్పు జరుగుతుందో అధ్యయనం చేయాలి . దీనిని గురించి కూడా ఆలోచన చేయాలి .

ను.1.10

ఇదే కాదు, సాఫ్ట్‌వేర్ గురించి కూడా తప్పులు జరిగాయి. సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ గురించి చెబుతూ, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ వారు చెప్పే లెక్కలకూ, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ వారు ఇచ్చిన ఎక్స్‌పోర్ట్స్ స్టాటిస్టిక్స్‌కూ ఎక్కడా సంబంధం లేదు. ఒకటే పుస్తకం. మన ప్రభుత్వం ఇచ్చే లెక్కలలో వివిధ శాఖల మధ్య సమన్వయం లోపిస్తుందని అనడానికి ఇది నిదర్శనం. వాటి మధ్య సమన్వయం సరిగ్గా వుండాలి, దాని గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ఈ వ్యవసాయాన్ని దృష్టిలో పెట్టుకున్నపుడు, ఈ రోజున మన దేశంలో పారిశ్రామిక మాద్యం వుందనే విషయాన్ని ఆర్థిక సర్వే వెల్లడించింది. మన రాష్ట్రంలో కూడా పారిశ్రామిక మాన్యం వుంది. పారిశ్రామిక వేత్తలు ఎవరూ కూడా మాన్యుఫేక్చరింగ్ యాక్టివిటీస్‌లోకి రావడానికి భయపడుతున్నారు. ఏమవుతుందో, ప్రపంచంలో జరుగుతున్న సంఘటనలు ఏ విధమైన ప్రభావాన్ని చూపుతాయో అనే భయంతో పరిశ్రమలు పెట్టడానికి ఎక్కువ మంది ముందుకు రావడం లేదు.

వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి, వ్యవసాయ రంగంలో ఎక్కువ వృద్ధి రేటు సంపాదించుకున్నట్లయితే, మన ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినకుండా వుంటుంది. దాని గురించి శ్రద్ధ తీసుకోవాలి. వివిధ అలైడ్ యాక్టివిటీస్‌ను అభివృద్ధి చేయడం కోసం కృషి చేయాలని మనవి చేస్తున్నాను. నేను ఇంకొక సూచన చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంలో వుండే ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్‌ను మనం ఏదైనా చేయదలచుకున్నట్లయితే రు.50.00 లక్షల వరకు సబ్సిడీ వచ్చే స్కీమ్ వుంది. మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. కాబట్టి వ్యవసాయోత్పత్తుల ప్రాసెసింగ్ కోసం ఏ విధంగా మన రాష్ట్రంలో ఆ పరిశ్రమలను ప్రోత్సహించవచ్చు అనే దాని మీద ఎఫార్ట్ పెట్టవలసిన అవసరం వుందో సర్వే చేయవలసిన అవసరం వుంది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు గైడెన్స్ ఇవ్వవలసిన అవసరం వుంది. తద్వారా కేం ద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని ఉపయోగించుకుని ఎక్కువ పరిశ్రమలు మన రాష్ట్రానికి రావడం కోసం ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది.

బడ్జెట్‌లో చూపించినవే కాకుండా ఈ రోజున కేంద్ర ప్రభుత్వం ద్వారా మన రాష్ట్రానికి వచ్చే ఒక మంచి పథకం, మంచి అవకాశాలను ఇచ్చిన పథకం పనికి ఆహార పథకం. పనికి ఆహార పథకం క్రింద ఈవాళ దేశం మొత్తం మీద 32 లక్షల టన్నుల బియ్యాన్ని వివిధ రాష్ట్రాలకు ఇస్తే, ఒక్క మన రాష్ట్రానికే 16.5 లక్షల టన్నులు రావడం చూస్తే, ఎఫ్.సి.ఐ. వారి సేకరణ రేటు రు.11.80 పైసలు వేసుకుంటే, మన రాష్ట్రానికి వచ్చే సహాయం రు.1947 కోట్లు. లేదూ, రు.5.60 చొప్పున వేసుకున్నప్పటికీ రు.932 కోట్లు అవుతుంది. ఈ సహాయాన్ని ఉపయోగించుకోవడం ద్వారా వెయ్యి కోట్ల రూపాయల ఆస్తులను మన రాష్ట్రానికి సంపాదించుకోగలిగే అవకాశం కలిగింది. అనావృష్టి ప్రాంతాలలో వుండే ప్రజలకు ఉపాధి అవకాశాలను కలిగించడానికి ఈ పథకం ద్వారా అవకాశం వచ్చింది.

అట్లాగే రెండవ విషయం నీటిపారుదల శాఖ. ఈ నీటి పారుదల శాఖకు బడ్జెట్‌లో రు.2091 కోట్లను కేటాయించడం జరిగింది. రు.2091 కోట్ల కేటాయింపు ద్వారా ఎంత వరకు మనం ముందుకు వెళ్లవచ్చని ఆలోచిస్తే, నాకు అప్పుడప్పుడు అనిపిస్తుంది. గతంలో కూడా నేను చెప్పాను, నీటి పారుదల అవకాశాలు ఈ రాష్ట్రంలో ఏమున్నాయని ఆలోచిస్తే, మన బడ్జెట్ విశ్లేషణా పత్రాలు, పుస్తకాలలో మెన్షన్ చేసిన ప్రాజక్టులు అన్నీ ఆలోచన చేసినట్లయితే, ఈ రాష్ట్రంలో ఎన్ని ప్రాజక్టులు కట్టడానికి అవసరం వుంది అంటే, అన్ని ప్రాజక్ట్‌ల పేర్లూ మన బడ్జెట్ పుస్తకంలో వున్నాయి. ఒకసారి నేను లెక్క వేసాను. ఈ ప్రాజక్ట్‌లను మనం పూర్తి చేసుకున్నట్లయితే, బ్రహ్మాండమైన ఉపయోగం జరుగుతుంది. అంత కంటే మనకు కావలసింది లేదు. అయితే ఈ మెన్షన్ చేసినటువంటి ప్రతి ప్రాజక్ట్‌కూ అయ్యే వ్యయాన్ని లెక్క వేసుకుంటే 1.50 లక్ష కోట్ల రూపాయలు సమకూర్చుకోగలిగే పరిస్థితి వున్నట్లయితే ఈప్రాజక్ట్‌లు అన్నిటినీ పూర్తి చేసుకునే పరిస్థితి వచ్చినట్లయితే ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంకొక విషయాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం లేదు. కాని మనకు లభ్యమయ్యేది కేవలం రు.2000 కోట్లు మాత్రమే.

అయితే ఈ 2000 కోట్లు ఏ విధంగా ఖర్చు పెట్టాలి? రాజకీయమైన వత్తిళ్లు వుంటాయి. మా ప్రాజక్ట్‌కు ఎంత కేటాయించారంటే, మా ప్రాజక్ట్‌కు ఎంత కేటాయించారని అడుగుతారు. ఆ ఉద్దేశ్యంతో మనం వున్న వనరులను చాలా వాటి మీద పెడుతున్నాము. అందుకని ఏ ప్రాజక్ట్‌నూ పూర్తి చేసుకోలేకపోతున్నాము. కాబట్టి నా సూచన ఏమిటంటే, మనకు వున్న వనరులను ఏ ప్రాజక్ట్ మీద ఎంత ఖర్చు పెడితే అతి త్వరగా ప్రాజక్ట్‌లు పూర్తి చేయడం ద్వారా అదనంగా ఎన్ని ఎకరాలకు నీరు ఇవ్వగలుగుతాము అనే ప్రాధాన్యతాంశాలను నీటిపారుదల శాఖ గుర్తించవలసిన అవసరం వుంది. రాజకీయ కారణాలతో మనం కొన్ని ఉత్పాదకత లేని ప్రాజక్ట్‌ల మీద 5, 6 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టుకుంటూ పోతే అన్ని ప్రాజక్టులూ అసంపూర్తిగా వుంటాయి.

కనీసం సంవత్సరానికి ఒక ప్రాజక్ట్‌కు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేసుకుని ఉత్పత్తిలోకి తెచ్చుకుంటే, అది రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఎంతో దోహద పడుతుంది. నేను ఇటీవలనే విజయనగరం జిల్లాలోని ఆండ్ర ప్రాజక్ట్‌ను సందర్శించాను. అక్కడి రైతులతో నేను మాట్లాడాను, ఇంజనీర్లతో మాట్లాడాను. అక్కడ ఏదైనా ప్రాజక్ట్‌ను పూర్తి చేస్తే, ఒక ఎకరానికి నీరు ఇవ్వాలంటే, సగటున రు.40,000 నుంచి రు.50,000 ఖర్చవుతుంది. పెట్టుబడి పెడితేనే కాని ప్రాజక్ట్ పూర్తి కాదు. కొన్ని చోట్ల అతి తక్కువ ఖర్చుతో వేలాది ఎకరాలను సాగులోకి తెచ్చే అవకాశం వుంది. ఆండ్ర ప్రాజక్ట్ నిర్మాణం ద్వారా హై లెవెల్ కెనాల్‌ను పూర్తి చేయవచ్చు. దానికయ్యే ఖర్చు రు.1.00 కోటి. కోటి రూపాయల వ్యయంతో ఆండ్ర ప్రాజక్ట్‌లో హై లెవెల్ కెనాల్‌ను పూర్తి చేసుకున్నట్లయితే, దాదాపుగా 4000 ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావచ్చు. ఎకరానికి రు.2500 పెట్టుబడి పెడితే 4000 ఎకరాలు సాగులోకి వచ్చే మంచి అవకాశాలను మనం ఉపయోగించుకోకుండా ఇతర అవకాశాలపై దృష్టి మళ్లించినట్లయితే అంతగా ఉపయోగం వుండదు. అతి తక్కువ ఖర్చుతో అతి త్వరలో ఏ ప్రాజక్ట్‌లు పూర్తి చేసుకుంటే ఎక్కువ నీరు తెచ్చుకోగలుగుతామో ఆలోచించవలసిన అవసరం వుంది. అట్లాగే మిగతా వాటిని కూడా మరచిపోకూడదు.

గోదావరీ జలాలను మన రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ విధంగా ఉపయోగించుకోవాలి, తెలంగాణా ప్రాంతం, రాయలసీమ ప్రాంతం, వెనుకబడిన నార్త్ ఆంధ్ర ప్రాంతాలకు ఏ ప్రాజక్ట్‌లను తీసుకోవాలి, వాటి గురించి కూడా మనం ప్రాధాన్యతనిచ్చి ఆలోచించవలసిన అవసరం వుంది. విశాఖపట్నం నగరానికి కూడా గోదావరీ జలాలను తరలించకపోయినట్లయితే, హైదరాబాదు నగరానికి మంచి నీటి కోసం కృష్ణా జలాలను తరలించకపోతే ఏ విధంగా సమస్య పరిష్కారం కాదని భావిస్తున్నామో, హైదరాబాదులో మంచి నీటికి వచ్చే సమస్య రాబోయే కొద్ది రోజులలో విశాఖపట్నానికి వస్తుంది. అది ఇవాల్టి నుంచి ఆలోచించాలి. గోదావరి జలాలను విశాఖపట్నం ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏ విధంగా ఇవ్వాలనేదాని గురించి ఆలోచించాలి.

విశాఖపట్నంలో పరవాడ దగ్గర పారిశ్రామిక వాడకు నీరు ఏ విధంగా ఇవ్వాలి, విశాఖకు ఏ విధంగా గోదావరి జలాలను ఇవ్వాలి అనే దాని గురించి ఆలోచించాలి. దీనిని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయాలను అన్నిటినీ ఆలోచించి సరియైన చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రభుత్వానికి నేను సూచిస్తున్నాను.

ఈ రోజున మనం విద్యను గురించి ఆలోచించినపుడు మన ముఖ్యమంత్రిగారు కూడా చాలా సార్లు చెప్పారు. మన రాష్ట్రాన్ని ఒక వైజ్ఞానిక రాష్ట్రంగా తయారు చేయాలని, నాలెడ్జ్ స్టేట్‌గా తయారు చేయాలని, మన సమాజాన్ని నాలెడ్జ్ సొసైటీగా తయారు చేయాలని, విద్యావకాశాలను పెంపొందించాలని అందరికీ విద్యను కలిగించే విధంగా అక్షర సంక్రాంతిని అమలు చేయాలని, ఉన్నత విద్యలో కూడా రాష్ట్రంలో ఎన్నడూ లేనన్ని ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయాలని, కంప్యూటర్ విద్యలో అవసరమైన అనేకమైన కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా అనేక చర్యలను తీసుకుంటున్నాము. అధ్యక్షా, ఈ రోజున మనం ఉత్పత్తి చేస్తున్న ఇంజనీర్లకు కాని, డాక్టర్లకు కాని మొన్నటి వరకు ఎన్నో ఉపాధి అవకాశాలు కలిగాయి.
మ.1.20

ఈనాడు ఉపాధి అవకాశాలు ఇక్కడ సన్నగిల్లుతున్నా, మనం ఉత్పత్తి చేసే విద్యార్థులకు మన దేశంలోనేకాకుండా విదేశాలలో ఎక్కడ అవకాశాలు ఉన్నాయో అవి పరిశీలించి సలహాలు, సూచనలు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇప్పటికి ఇప్పుడు 74 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. ఈ సంవత్సరం 30 కాలేజీలు ఇవ్వబోతున్నాము. ఈనాడు కాలేజీలలో ఉపాధి కొరత ఉంది.వారు ఇవి ఆలోచించాలి. విశ్వవిద్యాలయాల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. మనం ఏదయితే లక్ష్యాన్ని సాధించాలని కోరుతున్నామో, ఆనాలెడ్జ్ సొసైటీని సాధించడం కోసం ఉపాధ్యాయుల, అధ్యాపకుల కొరతను తీర్చాలి.విద్యారంగంలో మరొక ముఖ్య విషయం ఈనాడు మనం పేపర్లలో అనేక చోట్ల ప్రకటన లు చూస్తున్నాము. ఆస్ట్రేలియా నుండి అనేక విశ్వవిద్యాలయాలవారు మన విద్యార్థులను తమ యూనివర్శిటీలకు పంపించమని అంటున్నారు. యూరప్, కెనడా అనేక విదేశాల నుండి వచ్చి వారంతా మీ డబ్బు మా దగ్గర ఖర్చు పెట్టండి, మీ విద్యార్థులను రమ్మనమనండని అంటున్నారు. మనకు కూడా ఈనాడు మంచి కాలేజీలు ఉన్నాయి. మౌలిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వానికి చేసే సూచన ఏమంటే,మన ఇంజనీర్లకు మన యూనివర్సిటీలలో ఉన్న అవకాశాల ద్వారా విదేశీ విద్యార్థులను కూడా మన రాష్ట్రంలోకి ఆహ్వానించవలసిన అవసరం ఉంది. వారిని ఆకర్షించవలసిన అవసరం ఎంతయినా ఉంది.ఆ దేశంలోని వారికి ఇక్కడ అవకాశాలు కల్పించడం ద్వారా మనం విదేశీ మారకద్రవ్యాన్ని కూడా ఆర్జించే అవకాశం ఉంది.మన దేశ పేరు ప్రఖ్యాతలు ప్రపంచమంతటా ఇనుమడింపచేయాలనేది విద్యారంగం ద్వారా ఆలోచించాలి.

ఇక ఆరోగ్యం గురించి ఆలోచించినట్లయితే, చాలాసార్లు చర్చించాము. ఈనాడు ప్రభుత్వ ఆస్పత్రులు ఉన్నాయి. బోధనా ఆసుపత్రులు ఉన్నాయి. వాటికి ఇదివరకు చాలా మంచి పేరు ఉండింది. ఒక విషయం చెప్పడానికి విచారిస్తున్నాను. గతంలో అత్యంత పేరు ప్రఖ్యాతలున్న ఆసుపత్రులకు ధీటుగా ఈనాడు కార్పొరేట్ ఆసుపత్రులు వచ్చాయి. ఇంతకుముందు రోగులను కెజిహెచ్,ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు రెఫర్ చేసేవారు, అక్కడకు తీసుకువెళ్లేవారు. ఈనాడు ఆ ఆసుపత్రుల పేర్లు చెప్పడం లేదు. కార్పొరేట్ ఆసుపత్రుల పేర్లు చెబుతున్నారు. అక్కడ బాగా ఉంటుందంటున్నారు. మన దగ్గర టీచింగ్ హాస్పిటల్స్‌ను, ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈనాడు అనేక ఆసుపత్రులలో మాడ్రన్ పరికరాలు లేవు. కొన్ని ఆసుపత్రులలో సి.టి.స్కానింగ్ లేదు. ప్రైవేట్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. ఈనాడు అనేక ఆసుపత్రులలో పరికరాలు సరిగ్గా లేవు. ఆసుపత్రులలో మినిమం రిక్వైర్డ్ ఇక్విప్‌మెంట్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈ ఆసుపత్రులన్నింటిలో ఇక్విప్‌మెంట్ కొనుగోలు చేయడానికి నిధులు కేటాయిస్తూ మే నెలలో ప్రభుత్వం జి.వో ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం ఆ నిధులు ఇంతవరకూ విడుదల చేయలేదు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఆ ఆసుపత్రుల అభివృద్ధికి వినియోగించాలి. ఆ ఆసుపత్రులలో ఉన్న మాడ్రన్ ఇక్విప్‌మెంట్ ప్రొక్యూర్ చేయడానికి చర్యలు గైకొనాలి.

ఈనాడు కొన్ని ఆసుపత్రులలోఅధునాతన ఇక్విప్‌మెంట్ ఉంది. క్యాత్ లాబ్ ఉంది. కానీ దానికి మరమ్మత్తు లేదు. విశాఖపట్టణం కె.జి.హెచ్. ఆసుపత్రిలో రు.3 కోట్లు చేసే క్యాత్ లాబ్ ఉంది. అది వచ్చిన మరుసటి రోజు నుండే పని చేయడం లేదు. దానిమెయిన్‌టెనెన్స్, రిపేర్లకు సంవత్సరానకి కాంట్రాక్ట్ ఇవ్వాలన్నా ఒక కోటి రూపాయలు కావాలి. ఈనాడు పేర్లకు డబ్బు లేదు. మెయిన్‌టెనెన్స్ కాంట్రాక్ట్‌కి డబ్బు లేక రు.3 కోట్లు విలువయిన పరికరాన్ని గత నాలుగైదు సంవత్సరాలుగా వృధాగా ఉంచిన సంఘటనను గుర్తు చేస్తున్నాను. అటువంటి సంఘటనలపై శ్రద్ధ వహించవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈనాడు హృద్రోగుల గురించి చెప్పవలసిన అవసరం లేదు. ఆపరేషన్ చేయించాలంటే ముఖ్యమంత్రిగారిని నిధులు అడుగుతున్నాము. ప్రైవేట్ ఆసుపత్రులకు ఇస్తున్నాము. క్యాత్ లాబ్ పరికరాలు బాగా చేయించుకుని ప్రభుత్వ ఆసుపత్రులలోనే ఈ ఆపరేషన్లు చేయించుకుంటే అతి తక్కువ ఖర్చుతోనే బీద ప్రజలకు వైద్యం అందే ఆస్కారం ఉంది. బీదలను ఆదుకున్నవారమవుతాము. ఈ

ఆసుపత్రులలో సౌకర్యాలు మెరుగుపరచాలి. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఈ టీచింగ్ హాస్పిటల్స్‌ను తీర్చకపోతే ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రజలకు చులకన భావం ఏర్పడుతుంది.

నేను ఒకనాడు కె.జి.హెచ్‌కు వెళ్లాను. అక్కడ ఒక రోగి ఆక్సిడెంట్ కేసు ద్వారా అడ్మిట్ అయినాడు. అతను పేద వాడు. వారు నా వద్దకువచ్చి రికమెండేషన్ కావాలన్నారు. ట్రీట్‌మెంట్ బాగా ఇప్పించమని డాక్టర్‌కు చెప్పమంటారేమోనని నేను అనుకున్నాను. కానీ వారు అడిగింది ఏమిటంటే, పేషంట్‌ను మరొక ఆసుపత్రికి తీసుకువెళ్లడానికిగాను రికమెండేషన్ చేయమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని నమ్మితే చాలా సమయం పడుతుంది, బయట ఆసుపత్రిలో ఖర్చు ఎక్కువయినా ఫరవాలేదు రెకమెండ్ చేయమన్నారు. ఇటువంటి పరిస్థితులను మనం మార్చుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఆసుపత్రులలోని సౌకర్యాల పట్ల శ్రద్ధ వహించాలి.

ఇక సంక్షేమం గురించి ఆలోచించినట్లయితే తెలుస్తుంది. అభివృద్ధి, సంక్షేమ రెండూ సమాంతరంగా వెళ్లే విషయాలు. అభివృద్ధిని నిర్లక్ష్యం చేయలేము. సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయలేము. రెండిటికి అవినాభావ సంబంధం ఉంది. ఈనాడు సాంఘిక, వెనకబడిన తరగతుల, మైనారిటీల, అన్ని వర్గాలసంక్షేమానికి సంబంధించి కేటాయించిన నిధులు ఆయా వర్గాలకు సరయిన పద్ధతిలో అందచేస్తున్నామా లేదా అనేది ఆలోచించాలి. ఈనాడు బిసి కార్పొరేషన్ ద్వారా తయారుచేసన ఆదరణ పథకం మంచి పథకం. చేతివృత్తులకు చేయుతనివ్వాలి. ఇందాక చెప్పినట్లు ఎవరయితే చేతి వృతిలో మీద ఆధారపడి బ్రతుకుతున్నారో ఆ వర్గాలవారు ఉద్యోగాల కోసం ప్రభుత్వం దగ్గరకు రావడం లేదు. ప్రభుత్వాన్ని అడగడం లేదు. వారు కోరేదేమంటే మేము చేస్తున్న వృత్తి మాకు లాభసాటిగా ఉండేటట్లు చేయండని అంటున్నారు.

చేనేత, మత్స్య, బీడీ, రిక్షా పుల్లర్స్, సహకార వృత్తులలొ పని చేసే పేద ప్రజలు తమ వృత్తులకు గౌరవాన్ని ఇవ్వండని అంటున్నారు. వారి వృత్తులు వారు చేసుకోవడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచే మార్గాలను అడుగుపతున్నారు తప్ప ప్రభుత్వం వద్దకువచ్చి ఉద్యోగాలు ఇవ్వమని అడగడం లేదు. కొంతస్వయం శక్తితో బ్రతుకుతున్న పేద ప్రజానీకానికి ఉపయోగపడుతోంది ఈ ఆదరణపథకం. కొంత కాలంగా ఇబ్బందులవల్ల ఈ పథకంలోకి వెళ్లలేకపోయాము. దీనిని ఐడెంటిఫై చేస్తామన్నారు. దానిని మార్చి వెనకబడిన తరగతులవారికి వారి వృత్తులలో అధునాతన పరికరాలు తెచ్చి ఈ ఆదరణపథకాన్ని సక్రమంగా ఎక్కువ నిధులతో అమలుచేస్తే పేద ప్రజలకు ఉపయోగం కలుగుతుంది.

ఈనాడు ఈ సంక్షేమం గురించి ఆలోచిస్తే ఏ వర్గాలకు సంబంధించిన పథకాలు ఆయా వర్గాలవారికి అందుతున్నాయా అనేది ఆలోచించాలి. ఈనాడు ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారంగా బిలో పావర్టీలైన్ మన రాష్ట్రంలో 15 శాతం ఉంది. ఆల్ ఇండియా స్థాయిలో ఇంకా ఎక్కువగా ఉందన్నారు. ఈనాడు ఉన్న జనాభా 7 కోట్ల 50 లక్షల్లో , కుటుంబానికి 5గురిని భావిస్తే, ఆ సంఖ్యకు మించి సంక్షేమ పథకాలు చేస్తున్నాము. రేషన్ కార్డ్‌లలో వైట్‌కార్డ్ మొదలయినవి. బిపిఎల్ విధానంలో ఈ పర్సంటేజ్ చెబుతున్నామో, దానికి అనుగుణంగా ఈ సంక్షేమ కార్యక్రమాలు టార్గెటెడ్ గ్రూప్స్‌కి వెళుతుందా, లేదాఅనే విషయాలకు సంబంధించి సరయిన పర్యవేక్షణ ఉండాలని మనవిచేస్తున్నాను.

మ.1.30

అధ్యక్షా, పరిశ్రమల విషయనికి వస్తే, మనం స్థాపించిన పరిశ్రమల్లో దాదాపు 50 పరిశ్రమలు మూతపడ్డాయి. రాష్ట్రానికి సంబంధించిన నాన్ పర్‌ఫార్మింగ్ అసెట్స్ మూత పడిన పరిశ్రమల్లో, వేలాది, కోట్లాది రూపాయల విలువ చేసేవి ఉన్నాయి. దాని విలువ జీరో అవుతోంది. నాన్ పర్ఫామింగ్ అసెట్స్‌ని పర్ఫామింగ్ అసెట్స్‌గా మార్చడానికి ప్రయత్నం చేయాలి. క్యాపిటల్ కాస్ట్ ఏదైతే మూతపడ్డ పరిశ్రమల్లో ఉందో, అది జీరో అనుకొన్నా, మనం వాటిని తెరిపించగల్గి, ఎవరికైనా నడిపించగల్గిన సామర్థ్యం ఉన్న

వారికి అప్పగించి నడిపించగల్గితే, రాష్ట్రానికి ఎక్కువ ఆదాయం వస్తుంది. వారు నడిపే సంస్థకు సంబంధించిన ముడిసరకులు కొంటారు. కొంత మందికి ఉద్యోగాలు వస్తాయి. తయారు చేసిన వస్తువులను అమ్ముతారు. మూతపడ్డ పరిశ్రమలు మూతపడి ఉంటే, వాటిని నాన్ పర్ఫామింగ్ అసెట్‌గా మార్చి జీరో క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్‌గా నడిపించగల్గితే సేల్స్‌ట్యాక్స్ ద్వారా, మిగతా ట్యాక్సుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను.

గుడ్ గవర్నెన్స్ గురించి చెప్పారు. దీని గురించి ఒక సెంటర్‌ని ఏర్పాటు చేశాము. ఐ.ఎఫ్.ఐ.డి సహాయముతో, యునైటెడ్ కింగ్‌డమ్ ప్రభుత్వ సహాయంతో, ఎమ్.సి.ఆర్., హెచ్.ఆర్.డి. ఇన్‌స్టిట్యూట్స్‌ని పెట్టుకొన్నాము. ఈ గుడ్ గవర్నెన్స్ కోసం ఏర్పాటు చేసిన సెంటర్స్ ద్వారా ఎవరికి శిక్షణ ఇస్తున్నారో తెలియదు. కానీ, మొట్టమొదటగా శాసనసభ్యులకు శిక్షణ ఇస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. గుడ్ గవర్నెన్స్‌లో శాసనసభ్యుల పాత్ర ఏమిటి? వారి విధానాలు ఏమిటి? వారి ధర్మం ఏమిటి తెలుస్తాయి. మీరు ఇస్తున్న పథకాలు ఏమిటి? తదితర అంశాలపై పూర్తిగా అవగాహన కల్పించడానికి ఉపయోగపడుతుందని అనుకొంటున్నాను. మీరు శాసనసభ్యులకు ఇన్నేసి పుస్తకాలు ఇచ్చి, మాట్లాడమంటే ఏ విధంగా సమంజసంగా ఉంటుందో నాకు అర్థం కావడం లేదు. బడ్జెటు గురించి, శాసనసభ వ్యవహారాల గురించి, రాష్ట్రాభివృద్ధి పట్ల ఉన్న దృక్పదం, వివిధ శాల పనితీరు గురించి శాసనసభ్యులకు ట్రెయినింగ్ ఇప్పించి, అవగాహన కల్పిస్తే బాగుంటుంది. తరువాత అధికారులకు ట్రైనింగ్ ఇప్పించాలి. ఈ సూచనను మంత్రి గారు దృష్టిలో పెట్టుకోవాలి.

విద్యుచ్ఛక్తి రంగంలో సంస్కరణలు తెచ్చి వినియోగదార్లకు సేవ అందించి, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని నేను కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విషయంలో గతంలో మనం మాట్లాడినవాటితో పోలిస్తే, నేటికి కొన్ని ఇబ్బందులున్నాయి. ఈ ఇబ్బందుల వల్ల ధరలను పెంచుకొంటూ పోతే, కొంత వరకు బయట పడడానికి ఆస్కారం ఉంటుందన్న ఆలోచనతో ఛార్జీలు పెంచుతున్నారు. విద్యుత్ చార్జీలు పెంచుతున్నప్పుడు, వంద యూనిట్స్ సరఫరా చేస్తే అందు 41 యూనిట్స్ మాత్రమే మీటర్ అవుతున్నాయని, మిగిలినవి కావడం లేదని చెపుతున్నారు. అంటే 59శాతం యూనిట్స్‌కి డబ్బులు వసూలు చేయలేకపోతున్నాము. దీనికి గాను అనేక విషయాలున్నాయని చెపుతున్నారు. వ్యవసాయ కన్జంప్షన్ వల్ల, విద్యుత్ సరఫరా చేసే విధానంలో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌లో లాసెస్ వల్ల, సరఫరా కాబడిన విద్యుత్ మీటర్ కావడం లేదని అంటున్నారు. నాన్ టెక్నికల్ లాసెస్ ఉన్నాయి. డిఫెక్టివ్ మీటర్స్ ఉన్నాయి. తెఫ్ట్, పిల్‌ఫరేజ్ ఆఫ్ పవర్ ఉంది. కాబట్టి 61 శాతం మీటరింగ్ చేయలేకపోతున్నామని అంటున్నారు. వీటిని మెరుగు పరచబోతున్నామని, తెఫ్ట్‌ని, ట్రాన్స్‌మిషన్ లాసెస్‌ని అరికట్టబోతున్నామని, చెప్పారు. అందుకు నేను హర్షించాను. అలా చేస్తే మంచి జరుగుతుందని అనుకొన్నాను. ఈ చర్యలు చేపట్టినందువల్ల విద్యుత్ చార్జీలు తగ్గినట్లుగా మంత్రిగారు చెపుతారని ఆశించాను. కానీ అలా జరగలేదు. గత శాసనసభలో ఏ ఏ జిల్లాల్లో ఎంతెంత ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్, తెఫ్ట్, అన్‌మీటర్డ్ యూనిట్స్ ఉన్నాయో చెప్పారు. మీరు శాసనసభ నియోజకవర్గ స్థాయిలో ఎమ్.ఎల్.ఏ.ని ఛైర్మన్‌గా పెట్టి ఎప్పటికప్పుడు రెవ్యూ చేయమని చెప్పారు. నేను చేశాను. నా నియోజకవర్గంలో మిటర్డ్ యూనిట్స్ 94.5 శాతం ఇప్పుడున్నాయి. కాని, కొన్ని చోట్ల 45శాతం కూడా కావడం లేదు. మీరు చెప్పే దుర్గుణాలను, అన్ని అవలక్షణాలను తీసి వేసి, 94.5 శాతం కి తీసుకు వస్తే మీరు మా వారికి కల్గించిన లాభం ఏమిటి? మీరు నిక్కచ్చిగా వ్యవహరించడం లేదు. మీ శాఖలో ఉన్న అసమర్ధతను తీసివేయలేకపోతున్నారు. మీ అసమర్ధత, అవినీతికి నేను నా నియోజకవర్గ ప్రజల నుండి ఎందుకు డబ్బు కట్టించాలని అడుగుతున్నాను. మీరు 'డిస్‌కం'లను, జన్‌కోని, ట్రాన్స్‌కోని ఏర్పాటు చేశారు. వీటికి స్వయం ప్రతిపత్తి ఇవ్వండి. సమర్ధవంతముగా వీటిని నిర్వహించి, ఎక్కడైతే ప్రజలు సక్రమంగా చెల్లింపులు చేసి విద్యుత్‌ని సద్వినియోగం చేసుకొంటారో అక్కడ ఇన్‌సెంటీవ్‌లు ఇవ్వండి. అప్పుడే పరిస్థితులు మెరుగుపడతాయి. కరెంటు దొంగతనాన్ని అరికట్టవచ్చని తెలియజేస్తున్నాను. మనం విద్యుత్‌ని నాలుగు మార్గాల ద్వారా తెస్తున్నాము. జన్‌కో ఆధీనములో ఉన్న పవర్ జనరేటింగ్ స్టేషన్లు విద్యుత్‌ని సప్లయి చేస్తున్నాయి. ఇండిపెండెంట్ పవర్ ప్రాజక్టులతో ఒప్పందం చేసుకొని, విద్యుత్‌ని

సప్లయి చేస్తున్నాము. అలాగే ఎన్.టి.పి.సి. వారు సప్లయి చేస్తున్నారు. ఈ మూడు విధాలుగా విద్యుత్ సరఫరా చేస్తూ, ఇంకా పవర్ కావాలంటే, ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేస్తున్నాము. చత్తీస్‌ఘడ్ నుండి కొనుగోలు చేస్తున్నాము.

మ. 1.40

గౌరవ మంత్రి గారు పొద్దున యిచ్చిన సమాధానంలో ఇండిపెండెంట్ పవర్ ప్రాజెక్ట్‌లు మేము చేస్తున్నాము, అందులో రూ. 2.13 పైసలకు, పబ్లిక్ సెక్టార్‌లో అండర్‌స్టాండింగ్‌తో కొంటున్నది . రూ. 94 పైసలు, ఇతర రాష్ట్రాల నుంచి కొంటున్నది . ఛత్తీస్‌ఘడ్ లేక ఇతర ప్రాంతాల నుంచి రూ. 2.80 పైసలకు జనరేట్ చేసినది , హైడల్ పవర్ 50 పైసలకు లోపు జెన్కో అధీనంలో థర్మల్ పవర్‌కు మనకు ఖర్చు అవుతున్నది రూ.1.85 పైసలు. ఏ విధంగా చూసినా విద్యుచ్ఛక్తి రూ.1.80 పైసలకు థర్మల్ విద్యుత్ వస్తున్నది . పబ్లిక్ సెక్టార్ 94 పైసలు, ఐపిపిలు రూ.2.13 పైసలకు, ఇతర రాష్ట్రాల నుంచి రూ. 2.80 పైసలకు కొన్నది. అయ్యా మీకు ధర్మమా? మీరు అంతకు కొని మా వద్ద రూ.7.50 పైసలు వసూలు చేస్తున్నారు? అందుకు మీరు ఏ విధమయిన వాదన వినిపిస్తారు? ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని విద్యుత్ చార్జీల విషయంలో రాబోయే రోజులలో పెంపుదలను గురించి ఆలోచిస్తే, ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి వుంది. కనుక మీరు దీని మీద సమగ్రమైన అధ్యయనం చేయండి. విద్యుత్ శాఖ అధికారులను పిలిచి, వారితో మమ్ములను కూడా కూర్చోబెట్టి , మాకు అర్థం అయ్యేలాగా అవగాహన కలిగించండి. మమ్ములను కన్విన్స్ చేసే విధంగా చూసినట్లయితే మేము ప్రజలను కన్విన్స్ చేయడానికి అవకాశం వుంటుంది. మీరు పరిస్థితులను అర్థం చేసుకుని, మేము కన్విన్స్ అయ్యే విధంగా చేయవలసిందిగా మరొకసారి సవినయంగా కోరుకుంటూ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 8.30 Am.

(The House then adourned at 1.42 PM to meet again at 08.30 AM on Friday, the 1st March, 2002.)